
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



50 పైసలు

11-2-72



కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో నోటి దుర్వాసనను ఆపండి... రోజంతా దంతక్షయాన్ని నివారించండి!

కాల్గేట్ 10 మందిలో 7 గురికి వెంటనే నోటి దుర్వాసనను నివారించినదని, భోజనము అయిన వెంటనే కాల్గేట్ పద్ధతిలో పళ్లు తోముకొంటే ఎక్కువ దంత క్షయమును, ఎక్కువ మందికి అరికట్టినదని దంతశాస్త్ర చరిత్రలో పూర్వము ఎప్పుడూ ప్రకటింపబడనట్లు శాస్త్ర పరీక్షలు నిరూపించేయి ఎందుకంటే: కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో ఒకసారి పళ్లు తోముకొంటేనే 85% వరకు నోటి దుర్వాసన మరియు దంతక్షయమును కలిగించే సూక్ష్మ క్రిములు పోతాయి.

ఎంత చక్కని పెప్పర్‌మెంట్ రుచి కూడ ఉంది—కాల్గేట్ డెంటల్ క్రీమ్‌తో రోజూ పళ్లు తోముకొనుటకు పిల్లలు యిష్టపడతారు!

శుభ్రమైన, తాజా శ్వాసకు మరియు తెల్లగా మెరిసే పళ్లకు...ఎక్కువ మంది జనులు ప్రపంచములో ఏ యితర టూత్‌పేస్టుకంటే కాల్గేట్‌నే కొంటారు!



DC 6 49 TL

ఉత్తరాలు

కథలు

శివానిగారి 'త్యాగం' చాలా బాగుంది.

ఎం. హేమంతరెడ్డి, (హొసూరు)

చిత్రసమీక్షలు

మీ పత్రికలో ప్రచురించే చిత్ర సమీక్షలు చిత్రంగా ఉన్నాయి. టూకీగా కథ, నటీనటులు, సాంకేతిక వర్గాల వివరణ ఇస్తే సమీక్ష కాదు. కనీసం అభిప్రాయం కూడాకాదు. నిజంగా పాఠకునికి మీ సమీక్షలు ఉపయోగకరంగా ఉండాలంటే ఈ వివరాలతోపాటు, చిత్రంమీద, నటనమీద, ఇతర సాంకేతిక ప్రతిభలపైన కనీసం అభిప్రాయం అవసరం.

టి. వి. రమణమూర్తి (బొంబాయి)

బంగ్లాదేశ్

ఈ మధ్య మన పత్రికలో బాంగ్లాదేశ్ గురించి మన పాఠకులు వ్రాస్తున్న ఉత్తరాలు నేను చదువుచున్నాను. మన ప్రభుత్వం వారు వారికి చేస్తున్న సహాయం చాలా పెద్దదే. దాదాపు కోటిమంది శరణార్థులకు వసతులు, తిండి, ఆరోగ్య సౌకర్యాలు కూడా ఘనంగానే చేసియున్నారు. మనం వాటిని గురించి కాదనలేము. కాని మన దేశంలో వున్న ఆగర్భ దరిద్రుల అతిగతి మన దొరతనం వారి దృష్టికి రావడంలేదు. మన జనాభాతో మనమే సతమతమవుచున్నాము. పూటకు తిండికి గతిలేనివారు ఎందరున్నారో మనకి తెలును. నిరుద్యోగంతో దరిద్రంతో బాధపడి మరణిస్తున్న, మన ప్రజల సంగతి మన పత్రికలే వెల్లడి చేస్తున్నది. ప్రభుత్వం వారు వేసిన అదనపు పన్నుల సంగతి చూద్దాం. రైలు, బస్సు చార్జీలు వేగంతో పాటీపడుచున్నాయి. నిత్యావసర వస్తువుల మాయమవుచున్నవి. పోస్టు కవర్లు వగైరాలపై బాంగ్లారిలీఫ్‌ఫండు అని అయిదు పైసలు అదనంగా వేసిరి. రెవెన్యూ స్టాంపులు ఉపయోగించేటపుడు మరో పదిపైసలు (బంగ్లారిలీఫ్) అతికించవలసి వస్తున్నది.'. వినోదం కోసం సినిమా చూస్తున్న వారిపై 10 పైసలు అదనంగా టాక్సు వేసిరి. దిన, వార, పక్ష మాస పత్రికలపై టాక్సులు పెంపొందింపచేసారు. ధనికులు యింకా ధనికులౌతున్నారు. మధ్యతరగతి వారు దరిద్రులవుతున్నారు. దరిద్రులు యింకా కటిక దరిద్రులవుతున్నారు. యివి మనం స్వాతంత్ర్యము వచ్చిన తరువాత సాధించిన విషయాలు. యీ బాధలు మనకు తప్పేదెపుడు. మనం బాగుపడేదెప్పుడు. ఆ పరమాత్మకే తెలవాలి. యీ విషయంలో ఎవరికైనా బాధ కలుగుతే క్షమించగలరు.

టి. విజయలక్ష్మిటాగూర్ (విజయవాడ)

*

28—1—1972 సంచికలో శ్రీ కె.వి. లక్ష్మి గారి ఉత్తరం చదివాను. ఆయన వ్రాసింది ఎంతో సమంజసంగా ఉంది. ఆయన అన్నట్లు ఎన్నికలు దగ్గర పడటంతో తెలంగాణా నాయకులు తమ



'ది దావణగెరె కాటన్ మిల్స్ లిమిటెడ్ - సాంప్రదాయముగా సమకాలిక సౌందర్యమును సమకూర్చును

ప్రాంతానికి ప్రత్యేకమయిన నదుపాయాలుపిలానూ కోరతారు. దీనివల్ల నష్టపోయేది అమాయక ఆంధ్ర ప్రజలే. తెలంగాణా అభివృద్ధికి ఎంతోపాటు పడ్డాడు ఆంధ్రుడు. వారి ప్రత్యేక రాష్ట్రం కోసం తనని సజీవదహనం చేసినా సహించాడు. తెలంగాణాకు అన్యాయం జరుగుతోందన్నారని వేరు వేరు బడ్జెట్లు లను పెట్టాడు. అయినా తమ వాదనను విడవకపోతే ముఖ్యమంత్రి ఎదవినే దావం చేశాడు. అయినా తమకు న్యాయం చేకూరలేదంటున్నారు. వాళ్ళని తృప్తి పరచడానికి యింక యింతకన్న ఏం కావాలి? సీతి

ఉత్తరాలు

నిజాయితీకోసం ఇన్నాళ్ళు సమైక్య ఆంధ్రకోసం కృషి చేశాము. ఇక మనం కృషి చేయనవసరంలేదు. ఇప్పటి కైనా ఆంధ్రనాయకులు మేలుకొని తమపార్టీ సభ్యత్వం పోయినాసరే ఆంధ్రకు న్యాయం చేకూర్చడానికి యీ ఎన్నికలలో తగినంత కృషి చేయవలసిందిగా ప్రార్థించుచున్నాను.

గుండారపు ప్రభాకరరావు (పిఠాపురం)

ఆంధ్రసచిత్ర వారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

శుక్రవారం : 11-2-72

శ్రీ విరోధికృన్నామ సం॥ మాఘమాసం॥ బ॥ ఏకాదశి

సంపుటము : 65 సంచిక : 25

స్థాపితము :
1908

ముఖ్య సంపాదకుడు :
శివలెంక శంభుప్రసాద్

ఆంధ్రపత్రిక కార్యాలయము
7, తంబుచెట్టి వీధి, మద్రాసు - 1


విడి ప్రతి వెల 50 పైసలు

పోస్టుద్వారా

సంవత్సర చందా	31.20
6 మాసముల చందా	15.60
3 మాసముల చందా	7.80

విషయానుక్రమణిక

ముఖచిత్రం : భారతరత్న ఇందిరాగాంధి
(చిత్రకారుడు : శ్రీ జి. వెంకట్రావు)


దారిద్ర్యాన్ని నిర్మూలించండి
మూర్ఖుడు! ఈ ఎన్నికల సమయంలో నడిరోడ్డు మీద అడుక్కుంటూ మనపేరు చెడగొడుతున్నాడు
బీదవాడిని కనికరించండి!
తిరిగి మామూలు స్థితికి
బంగ్లాదేశ్
నువ్వొకడివే కాదు ప్రేమించగల మొనగాడివి
ప్రియమైన మావోకి
ప్రియాతి ప్రియమైన జపాన్‌కి
అయితే 65 ఏళ్ళ పైబడ్డ వారికి టిక్కెట్ ఇవ్వరన్న మాట!
క్రాఫ్ చెయ్యడం కాదు నేను యువకుడిలా కన్పించేలా జుట్టుకి రంగు వెయ్యి
జోహ్! నాకు టిక్కెట్ దొరికింది!

భారతరత్న ఇందిరా ప్రియదర్శిని

శ్రీమతి ఇందిరాగాంధీగారి కుటుంబం మూడు తరాలుగా దేశసేవలో నిమగ్నం అయి ఉందనవచ్చు. జవహర్‌లాల్ నెహ్రూ వారి తండ్రి మోతీలాల్ నెహ్రూని మించితే ఆయన కుమార్తె ఇందిరాగాంధీ కూడా ఎన్నోవిధాల తండ్రినిమించిన బిడ్డ అయిన దనే నమ్మకం కలవారు కూడా ఎందరో ఉన్నారు.


1947 లో ఒకనాటి భారతదేశం రెండుదేశాలుగా విడిపోయింది. మిగిలిన భాగానికి నాయకులయినవారు అవర్ణనీయమయిన కీర్తి ప్రఖ్యాతులు కలవారు దేశ విభజన వారికి అత్యంత బాధాకరమయినప్పటికీ చేయగలిగినది లేక శేషభారతదేశ పురోభివృద్ధికి తమ జీవితాంతం ద్విగుణీకృతంగా కృషిచేశారు. మహాత్మాగాంధీగారు చూపించిన దారిని అనుసరిస్తూనే సర్దార్ వల్లభాయి పటేలు సంస్థానాధీశ్వరులకింద ఉండే భూభాగాలని దేశంలో కలిపారు; ఆయన సహాధ్యాయి పండిత జవహర్‌లాల్ నెహ్రూ దేశంలో కొన్ని తరాలుగా పెరుగుతూ వచ్చిన దేశభక్తిని ఆర్థిక పురోగమనానికీ, సామాజిక సంస్కరణకీ వినియోగించటానికి కావలసిన ప్రయత్నాలు చేయించారు. పరిపాలనాదక్షత భారతదేశంలో ఇటీవల పుట్టినది కాదు. దీనికి కొన్నివేల ఏండ్ల భారతచరిత్రే నిదర్శనం. అయితే, ఆ పరిపాలనాదక్షతని ఒక మహాప్రయత్నానికి ముడిపెట్టి కొన్ని కోట్లమంది జనాన్ని ఆధునిక యుగంలోకి తీసుకురావటానికి కావలసిన నాయకత్వాన్ని పండిత జవహర్‌లాల్ నెహ్రూ ఇవ్వగలిగారని చాలామంది అభిప్రాయం. వీరు ప్రధాన మంత్రిగా పదిహేడు సంవత్సరాలు పాలించారు ఈ కాలవ్యవధిలో భౌతికంగా, ఆధ్యాత్మికంగా ఈ దేశంలో వచ్చిన పరిణామాలు ఏమిటో అందరికీ తెలుసు.

చివరిరోజులలో జవహర్‌లాల్ నెహ్రూ రాజకీయాల ఫలితంగా ఒకరకం నాయక వర్గం ఉదయించింది. దీనికి ఎన్నో పేర్లు ఉన్నాయి. అవి ఏమయినా, ఆ నాయకుల రాజకీయ ప్రవర్తనవల్ల నెహ్రూ మరణానంతరం కొత్త ప్రధానమంత్రి ఎన్నిక నిర్ణయించబడిన పద్ధతి ప్రకారం జరుగక కొత్త విధంగా జరిగింది. తత్ఫలితంగా ముందు లాల్‌బహదూర్ శాస్త్రిగారు, తర్వాత ఇందిరాగాంధీగారు ప్రధానమంత్రులయ్యారు.

మొదటి మూడు సంవత్సరాల చిల్లరలోనూ శ్రీమతి గాంధీగారి నాయకత్వంలో ప్రత్యేకత ఏమిటో ఎవరికీ అంతగా బోధపడినట్లు కనిపించదు. ఎందరో రాష్ట్ర నాయకుల పెత్తనం మాత్రం బాగా కనిపించేది. 1969 మధ్యభాగంలో భారత దేశ చరిత్రలో కొత్త అధ్యాయం ఒకటి మొదలయింది. ప్రధానమంత్రికీ, రాష్ట్ర నాయకులు కొందరికీ మధ్య ఘర్షణ వచ్చింది. కాంగ్రెసు రెండుగా చీలిపోయింది. శ్రీమతి గాంధీగారి నాయకత్వాన్ని స్వీకరించిన భాగం రెండిటిలోనూ బలహీనమయినదని ఎందరో అనుకున్నారు. ఇది ఎంత సత్యదూరమో 1971 ప్రారంభంలో జరిగిన ఎన్నికలు తెలిపాయి!

అప్పటినుంచి ఇప్పటిదాకా శ్రీమతి ఇందిరాగాంధీగారు రాజకీయంగా దిగ్విజయ యాత్ర చేస్తూ వచ్చారన్నా అతిశయోక్తి లేదు.

1947లో పాకిస్తాన్ నిర్మాణం వింద-




ఎన్నికల వేదిక


రికో వహించరానిదయింది. 1971లో శ్రీమతి గాంధీగారు అనుసరించిన విధానాల వల్ల పాకిస్తాన్ విరిగి కొత్తదేశం మరొకటి—బంగ్లాదేశ్—ఉదయించింది. సుమారు వెయ్యి సంవత్సరాలు అనుభవించిన పరాజయాలన్నిటినీ తుడిచిపెట్టివేసే విజయం భారతదేశం సాధించింది, అన్న భావం దేశంలో ఎందరికో కలిగిందని గట్టిగా చెప్పవచ్చు.

లండన్ నుంచి వెలువడే 'ఎకనామిస్ట్' పత్రిక అన్నట్లు శ్రీమతి ఇందిరా నెహ్రూ గాంధీ నేడు భారతదేశానికి 'సామ్రాజ్ఞి.'


గతం గురించి కలలు కనే వారికందరికీ ఇటీవల మన ప్రధాన మంత్రి నాయకత్వం కింద జరిగినవన్నీ భారత పునరుజ్జీవనానికి నాంది అనిపిస్తే ఆశ్చర్యం లేదు. సామ్రాజ్యాలకి సామ్రాట్టులు, సామ్రాజ్ఞిలు అవసరం. ఇద్దరు మహాపురుషుల పేరు కల ఈ వీరవనితని కాదనగలిగిన దెవరు?

— ఓ. వి.





సీరియల్



పిల్లలతో ప్రేమయాత్ర

పరిమళా సోమేశ్వర్

జరిగిన కథ

కాంతారావు పెళ్ళయిన దగ్గర్నుంచీ హనీమూన్‌కి వెళ్ళాలనుకుంటున్నాడు. ఇద్దరు పిల్లలు కలిగినా అతని ఆశ తీరలేదు. అనుకోకుండా వచ్చిన డబ్బుతో పిల్లలతోసహా ప్రేమయాత్రకి బయల్దేరి తీరాలి అనుకున్నాడు. అతని కోరిక కళ్యాణిని మొదట్లో ఆశ్చర్యపరిచినా — ఆ ప్రయాణం ఆమెకీ ఆనందమే. బయల్దేరదామంటే బయల్దేరదామనుకున్నారు. వారి మొదటి మజిలీ తిరుపతి. దైవదర్శనం అయ్యాక కాళహస్తి వెళ్ళారు. ఆ తర్వాతి ప్రయాణం కంచికి. మొత్తం మీద, కంచి చేరుకునే వరకు వారి యాత్ర ఆనంద భరితంగానే వుంది, కంచిలోవున్న దేవాలయాలన్నింటినీ సందర్శించారు. బెంగుళూరు పరిసరాల్లో సరికొత్త వాతావరణంలో కళ్యాణీ కాంతారావు మధురానుభూతుల్ని చవి చూశారు. అప్పుడప్పుడు వచ్చే ప్రణయకలహాలు వారిని మరింత దగ్గరకు చేర్చుతున్నాయి

13

మర్నాడు మధ్యాహ్నం భోజనాలైనాక మైసూరుకు వెళ్ళే బస్సులో కూర్చున్నారు కళ్యాణీ కాంతారావు.

'మరో మూడురోజుల్లో మన ప్రేమయాత్ర ముగిసిపోతుంది' అన్నాడు కాంతారావు చిన్నగా నవ్వుతూ.

అతనాసంగతి గుర్తుచెయ్యగానే కళ్యాణి మనసు అదోలా అయిపోయింది. ఈ తీయని కల అప్పుడే చెదిరిపోతుందా? అనిపించింది. అలా అనుకోగానే ఆమె భర్తకు మరింత దగ్గరగా జరిగి కూర్చుంది, అతనికి ఏ మాత్రం దూరంలోకూడా ఉండలేనట్లు.

కాంతారావుకూడా, ఎవరూ చూడకుండా ఆమె పమిటచెంగు క్రిందుగా ఆమె నడుము చుట్టూ చెయ్యివేసి కూర్చున్నాడు.

మైసూరు వెళ్ళేసరికి సాయంత్రం ఆరుగంటలయింది. బెంగుళూరులో లాగానే అక్కడకూడా మర్నాటి ప్రయాణంకోసం టూరిస్టు బస్సులో టికెట్లు రిజర్వుచేసుకుని వచ్చేడు కాంతారావు.

ఆరాత్రి స్నానాలు, భోజనాలు అయినాక సర్దాగా పెద్ద బజారులు షాపులు అవీ చూసి వచ్చేరు.

పక్కమీద పడుకోగానే కళ్యాణి అతని గుండెమీద తలానించి పడుకుని 'మన యాత్ర ముగిసిపోతోందంటే నాకేమిటో దిగులుగా ఉందండీ. ఇలా స్వేచ్ఛగా మనిద్దరం యింత దగ్గరగా ఉండగలుగుతామా యింటికిపోయేక?' అన్నది

కళ్యాణి జడలోని మల్లెపూలను సుతారంగా నలుపుతూ.

'నువ్వు దిగులుపడకు కళ్యాణీ! తీపిని అతిగా తింటే వెగటుపుడుతుందని నీకు తెలుసుగా అందుకే యీ మధురానుభవాలు మొహంమొత్తకమునుపే మనం యింటికి పోవటం మంచిది. ఐతే యీ యాత్రలో నేను గ్రహించిన సత్యమేమంటే మన అసలైన వ్యక్తిత్వం మనం బయటకు వచ్చినపుడే మనకి అర్థమవుతుంది. నిర్మలంగా వున్న ఎదుటిమనిషి వ్యక్తిత్వంలో మన ప్రతిబింబాన్ని చూసుకోవటానికి యిద్దరం ప్రయత్నిస్తున్నాం. అందుకే ప్రతిసంవత్సరం యిలా వేసవిలో పది, పదిహేను రోజులపాటు మనం కులాసాగా యాత్రలు చేసుకుంటూ కాలం గడుపుదాం' అన్నాడు

కళ్యాణి మాట్లాడకుండా అలాగే తన ముఖాన్ని అతని గుండెకానించి పడుకుంది. 'ఊఁ ఏదీ! యింకలే! ఒక్కసారి నన్ను నీ ముఖం, చూడనీ!' అంటూ రెండుచేతులతోను ఆమె ముఖాన్ని పట్టుకుని తన ముఖానికి దగ్గరగా లాక్కున్నాడు కాంతారావు మరుక్షణంలోనే ఆమె పెదవి నుండి రక్తం చిమ్మటంతో 'అమ్మో!' అంటూ అరచింది కళ్యాణి.

'హుష్ అరవకలా!' అంటూ తన పెదవులతో ఆమె నోటిని మూసివేసేడు కాంతారావు.

ఐతే ఆ అరుపుకు పిల్లలులేవనే లేచారు. పాప పక్కలోనే పడుకుని నిద్ర చెదిరిపోయినందుకు బిగ్గరగా ఏడుస్తుంటే బాబిగాడు అమాంతం లేచి కూర్చుని తల్లిని బంధిస్తున్న తండ్రివంక కోపంగా చూసి 'అమ్మని కొట్టావెందుకు?' అన్నాడు.

'పడుకోవోయ్ వెధవా! మీ అమ్మకు నేను కొడితే చాలా యిష్టంలే! పడుకో మాట్లాడక' అంటూ వాణ్ణి పడుకోబెట్టి జోకొట్టేడు పిల్లలిద్దరినీ.

మరో ఐదునిమిషాలు గడచిన తరువాత తన దగ్గరకు వచ్చిన భర్త మెడచుట్టూ చేతులువేసి 'కొంటె కాంతారావు' అంటూ నవ్వింది కళ్యాణి.

మర్నాడు ఉదయం ఏడు గంటలకే టూరిస్టు బస్సులో కూర్చుని మైసూరు నగరాన్నంతటినీ చూసేరు.

మొదట చాముండి కొండదగ్గరకు

తీసుకుపోయింది టూరిస్టు బస్సు.

చాముండేశ్వరి దేవాలయానికి బస్సుదిగిన చోటునుండి నాలుగుఫర్లాంగుల దూరం ఉంది. కళ్యాణీ కాంతారావు చెరో పిల్లను ఎత్తుకుని మాట్లాడుకుంటూ నడుస్తున్నారు. త్రోవలో ఒక చేతిలో దండాన్ని—మరొకచేత్తో సర్పాన్ని పట్టుకుని, బుంగ మీసాలతో, బానబొజ్జతో, మిడిగుడ్లతో భయంకరంగా కనిపిస్తున్న మహిషాసురుని విగ్రహాన్ని చూస్తూనే కాంతారావు బాబి గాడికా విగ్రహాన్ని చూపించి 'ఒరేయ్. బాబిగా చూసేవా! వాడు మీ మామ' అన్నాడు, అన్నాడు ఊరుకోక కళ్యాణి వంక కొంటెగా చూసి నవ్వేడు.

బాబిగాడు 'మామ, మామా' అని చప్పట్లు చరుస్తుంటే అమాంతం వాడిని ఆపి కళ్యాణి 'ఔనురా బాబిగా వాడు మీ మామే! వ్వయానా, మీ మేనత్త మొగుడు' అంది మొగుడువంక గర్వంగా చూస్తూ.

కాంతారావుకి తన ఓటమిని అంగీకరించక తప్పలేదు.

'శెభాష్! కళ్యాణీ! మొత్తానికి అన్నిటిలోనూ నీదే పై చెయ్యి అనిపించుకుంటున్నావు. ఏం చేస్తాం? ఆడవాళ్ళ రాజ్యం వచ్చేసింది' అన్నాడు.

'అలా దారిలోకి రండి' అంది కళ్యాణి.

చాముండేశ్వరి దేవాలయంలోకి వెళ్ళి, వచ్చేటప్పుడు కొబ్బరి బొండాలలో నీళ్ళు తాగి, దోసకాయ ముక్కలు కొరుక్కు తింటూ బయటకు వచ్చేరు అందరూ.

తరువాత సైంట్‌ఫిలోమినా చర్చికి తీసుకువెళ్ళేడు గైడు కళ్యాణి చర్చిని చూడటం అదే మొదటిసారి. ఎంతో ఎత్తుగా నున్నగా, తళతళ మెరుస్తున్న గోడలతో ఉన్న ఆ చర్చిని చూస్తూనే సంభ్రమాశ్చర్యాలలో మునిగిపోయింది కళ్యాణి.

టిప్పుసుల్తాను కోట, అతని మృత కళేబరం కనపడిన చోటు, గోరీలు అన్నీ చూసుకుంటూ వెళ్ళి తరువాత శ్రీరంగ పట్టణంలోని రంగనాథస్వామి దేవాలయాన్ని కూడా చూసేరు.



శేషతల్పశాయి అయిన శ్రీరంగనాథుని విగ్రహం మనిషికంటే పెద్ద సైజులో ఉండి నేత్రానందకరంగా ఉంది.

మధ్యాహ్నం భోజనాలు ముగించిన తరువాత 'జూ' చూసి, ఆ తరువాత టిప్పుసుల్తానుకు చెందిన వస్తువులు, ఫోటోలు ఉన్న 'జగన్మోహన్ మహల్' అనే భవనాన్ని చూసేరు. టిప్పుసుల్తాను పెండ్లికి హైద్రాబాద్ నవాబు పంపిన కానుకలు, చైనా, జపాను దేశాలనుండి పంపబడిన కానుకలు, టిప్పుసుల్తాను పడుకున్న మంచం, అతను, అతని వంశీకులు వాడిన కత్తులు, తదితర ఆయుధాలు, బ్రిటిష్ వారితో టిప్పుసుల్తాను తన దర్బారులో కూర్చుని సంప్రదింపులు జరుపుతున్నపుడు తీసిన ఫోటోలు మొదలైనవి చాలా ఉన్నయ్.

ఆ భవనంలోనే ఒక గదిలో ప్రత్యేకించి హిందూదేవతలకు రూపాలనిచ్చిన ప్రఖ్యాత చిత్రకారుడు రవివర్మ పెయింటింగ్సుకూడా ఉన్నయ్. 'రవివర్మ చిత్రాలు మొదటిసారిగా చూడగానే కళ్లను ఆకర్షిస్తయ్. కాని ఓ పది, పదిహేను చిత్రాలు చూసేక విసుగనిపిస్తుంది. అతని చిత్రాలలో వైవిధ్యం లేదు. కళ ఉన్నా సహజత్వం ఉండదు అతని చిత్రాలలో' అంది కళ్యాణి. ఆ భవనంలోని మరో విశేషం బియ్యపు గింజలో చెక్కబడిన దేవుళ్ల విగ్రహాలు, రాజదర్బారు మొదలైన ప్రతిమలు. వాటిని అద్దంలోనుండి చూస్తే పెద్దగా కనిపిస్తయ్. 'మన సాలార్‌జంగ్ మ్యూజియంలో కూడా వడ్ల గింజలో చెక్కబడిన కళాఖండాలున్నయ్ తెలుసా?' అనడిగాడు, కాంతారావు 'నాకు చూసిన గుర్తులేదే!' అంది కళ్యాణి.

'ఈ సారెప్పుడైనా చూద్దాం లే మ్యూజియంని తీరిగ్గా' అన్నాడు.

'ఎప్పుడో కాదు. ఈ సెలవుల్లోనే చూద్దాం. మ్యూజియాన్ని కొత్త బిల్డింగులోకి మార్చిన తరువాత నేను చూడనే లేదు. అక్కడ ఎరేంజిమెంటు చాలా బాగుందిట' అన్నది కళ్యాణి.

'చిత్తం!' వినయంగా అంగీకరించేడు కాంతారావు.

'అతి వినయం ధూర్తలక్షణం. తెలుసా?' అంటూ అతని చెవి మెలిపెట్టింది కళ్యాణి.

పిల్లలతో ప్రేమయాత్ర

మైసూరులో చూడదగ్గ మరొక భవనం 'లలితా మహల్' కృష్ణరాజ వడయారు అనే రాజా చిన్న వయసులోనే చనిపోయిన తన చెల్లెలు 'లలిత' స్మారక చిహ్నంగా కట్టించిన భవనం అట.

కొన్ని లక్షల ఖరీదుచేసే ఆ భవనం ఏ అలంకారాలు, విగ్రహాలు లేకుండా బోసిగా ఉంది. కనీసం ఎవరి స్మారక చిహ్నంగా ఆ మహలు కట్టబడిందో ఆ వ్యక్తి ఫోటో కాని, విగ్రహంకానికూడా లేదు. కృష్ణరాజ వడయారు చిత్రమాత్రం భవనంలోకి ప్రవేశించగానే కనిపిస్తుంది.

'పెద్ద పెద్ద రాజులు భార్యకోసం తల్లి కోసం స్మారక చిహ్నాలు కట్టించటం సాధారణంగా జరిగేవిషయాలే. కాని చెల్లెలి కోసం స్మారక చిహ్నం కట్టించిన మొదటి రాజా యీయనే!' అన్నాడు గైడ్.

అది విని కళ్యాణి 'ఐతే ఆ రాజుకు చెల్లెలిమీదగల ప్రేమ నిజంగానే చాలా గొప్పది. ఎందుకంటె 'బంగారు గాజులు', 'ఛోటీ బహెన్', 'నా చెల్లెలు', 'చిట్టి చెల్లెలు' 'చెల్లెలుకోసం', 'భాయీబహెన్' మొదలైన సినిమాలేవీ చూడక మునుపే సిన్సియర్‌గా చెల్లెలిని ప్రేమించి, ఆయన యీ స్మారక చిహ్నాన్ని కట్టించేడు' అంది కళ్యాణి.

'మొత్తానికి ఏదో ఒకటి విమర్శించకుండా ఉండవుకదా నువ్వు' అన్నాడు భార్యతో కాంతారావు.

చివరకు సాయంత్రం ఆరుగంటలకు బృందావన్ గార్డెన్సు దగ్గర బస్సు నాపి 'ఎనిమిదింటివరకు మీ యిష్టం వచ్చినట్లు తిరిగి రండి' అన్నాడు గైడ్.

'బృందావన్' అన్నపేరు వింటూనే యువతీయువకుల హృదయాలు పరవశం చెందుతయ్. యౌవనం, ఆనందం, శృంగారం...యీ మూడే మనిషి జీవితంలోని సత్యాలు అనిపించక మానదు ఆ బృందావన్ గార్డెన్సును చూస్తుంటే.

చిరుగాలికి రెపరెపలాడే సుకుమారమైన పూలు, నిగనిగలాడే పచ్చని ఆకులు యౌవనానికి ప్రతిరూపాల్లా ఉన్నాయ్. ఎత్తుగా, అందంగా, నిటారుగా ఎగజిమ్ముతున్న ఫౌంటెన్లలోని నీటి తుంపరలు ప్రణయోద్వేగంతో ఎగసిపడే ప్రేమికుల హృదయాలను జ్ఞప్తికి తెస్తయ్. ఆ నీటి తుంపరల మీద ఏటవాలుగా వాలిన అస్తమయ భాస్కరుని కిరణాలు ఏడు భాగాలుగా చీలి ఇంద్ర ధనుస్సును సృష్టిస్తూ యువ ప్రేమికుల కళ్లల్లోని కోర్కెలను మరింత ప్రజ్వరిల్లజేస్తున్నయ్. ఉద్వేగాన్ని వేగాన్ని సూచించే యీ వాతావరణంలోనే ఒక వైపున నిశ్చలంగా ఉన్న కావేరినది ప్రియుడి మోహపాశాలమధ్యపడి నలిగి, అలసిపోయి, వాలిపోయిన ముగ్ధలా మనోహరంగా ఉంది.

బుధ, శుక్రవారాలలో బృందావన్ గార్డెన్సుకు 'స్పెషల్ ఇల్యూమినేషన్' ఉంది అదృష్టం కొద్దీ ఆరోజు బుధవారం అవటం టూరిస్టులకందరికీ ఎంతో

ఓం నమః శివాయ

కం. షడాక్షర సాంబుని నే
షః హర్షశరుని సులభముగ గ్రహింతున్
షితహితుడు, షణ్ముఖుడు
షిరుని, రుద్రుని, నిష్ఠుని, నిరుపమానసిలన్.

కం. షష్టిగా పూజింతు శిక్షని
షా,సూతును, శూలిని గ్రహింతు నేనిన్
షికార్హుద్దు శివుడుంటే
షళ్వా, శూతుడు. సమస్త చరాచర సమర్థుడున్.

కం. షె, శౌలవిచ్చి సేదదీర్చి
షే, సేకరింతు పమకూర్తు నిన్నెట్లయినన్
షై, పైచేయి నాదయ్యె
షౌక్యతి, చిక్యతి, జెక్యతి, బెదరితి, వేలనైతిన్.


కం. షోకులు, పలుకాకులకె
షౌష్టమున్న, సౌందర్య, సాధారణ వతిన్
షండను కానేరను
షః హర్షను సదా సద్భావ సముచిత నేనే.

—కవయిత్రి : శ్రీమతి సరస్వతీగిరి

మిక్కిలి సరసమైన
ధర కలిగిన డిటర్జెంటు బిళ్ల



శ్రీమతిగార్లూ, ఇదిగో మీకోసం బోనస్



టాటా
ఉత్పత్తి

బోనస నిజమైన బోనసు. బోనసలో ఉతుకుడు శక్తి బాగా నిండి ఉన్నది. అందు చేత తక్కువ బోనస్, తక్కువ శ్రమతో. ఎక్కువ బట్టలను అత్యంత తెల్లగా, కాంతివంతముగా ఉండేటట్లు ఉతకవచ్చును. బోనస్ ఎటువంటి నీటిలోనైనా సరే అమితమైన నురుగు నిస్తుంది. ఎందువల్లనంటే బోనస్ ఉత్తమంగా ఉతికే డిటర్జెంటు—సబ్బు కాదు.

ఉత్తమ ఫలితాలకు, బట్టలను బాగా నాన బెట్టండి, ఉపయోగించిన తరువాత బోనసును పొడి ప్రదేశంలో ఉంచండి.

బట్టలను అత్యుత్తమంగా ఉతకటానికి నేడే వాడండి

బోనస్

—ప్రశస్తమైన డిటర్జెంటు

CMTB-S-244 TEL.

పిల్లలతో ప్రేమయాత్ర

ఆనందాన్ని కలిగించింది. ఎప్పుడు ఆరున్నర అవుతుందా; ఎప్పుడు లైట్లు వెలుగుతాయా అని ఆత్రంగా ఎదురు చూస్తూ నడచేరు వాళ్ళంతాను.

వాళ్ళలా అనుకుంటూండగానే లైట్లు వెలిగినయ్. ఎరుపు, పసుపు, నీలం మొదలైన అనేకరకాల బల్బులు ఒక్కసారిగా వెలిగి బృందావనంలోని సౌందర్యాన్ని ద్విగుణీకృతం చేసాయి. కొన్ని ఫౌంటెన్ల నీళ్ళు ఎఱుపురంగులో కొన్ని నీలంరంగులో, కొన్ని ఆకుపచ్చని కాంతిలో అలా రకరకాలుగా మారిపోయినయ్. చీకటి ప్రవేశిస్తున్న కొలదీ బృందావన్ మరింత అందాన్ని, శృంగారాన్ని ఒలకబోస్తూ యాత్రికులందరి మన శ్శరీరాలనూ యిట్టే వశపరచుకుంది.

కళ్యాణి! కాంతారావు ఏదో కలలోలా నడుస్తూ మెల్లగా నడుస్తున్నారు. పిల్లలుకూడా ఎన్నడూ చూడని ఆ దివ్య సౌందర్యానికి ముగ్ధులై చేష్టలుడిగి చూస్తూ ఉండిపోయేరు.

ఓపక్క అన్నిలైట్లు వెలగుతున్నా అవన్నీ రంగుబల్బులవటంవల్ల గార్డెన్సులో 'కాంతి' ఎక్కువగా లేదు పదిగజాలదూరం అవతల ఉన్న వ్యక్తులు ముఖాలుకూడా స్పష్టంగా కనపడనంత 'డిమ్‌గా' ఉన్నది కాంతి. ఆ గార్డెన్సులో ఎక్కడ చూసినా వయసులో ఉన్న జంటలే ఎక్కువమంది కనిపించేరు. విదేశీయులు, దేశీయులు, ప్రేమికులు, దంపతులు ఎందరెందరో ఒకరినొకరు అంటిపెట్టుకుని, ఇంకా కొంతమందయితే చేతులతో ఒకరి నడుము నొకరు బంధించివేసి, చుట్టూ ఉన్న మిగతా ప్రయాణీకుల ధ్యాసేలేనట్లు తామసలు యీ ప్రపంచానికి చెందిన వ్యక్తులేకానట్లు మత్తుగా నడుస్తూ తమ కాళ్ళు ఎటు తీసుకుపోతే అటుపోతున్నారు.

కాని ఆ సమయంలో ఆ ప్రదేశంలో అలాటి ప్రవర్తన ఎవరికీ విడ్డూరంగా కనపడటంలేదు. పైగా ఎంతో సహజంగా ఉన్నట్లుకూడా ఉంది ఆ బృందావన్ వారికోసమే సృష్టింపబడినట్లు ప్రతి జంటా ఆ సమయంలో భావించసాగేరు.

ఆ గార్డెన్‌లో అన్నివందల బల్బులు వెలుగుతున్నా, ఆ జంటల కళ్ళల్లో వెలుగుతున్న శృంగారరేఖల కాంతి ముందు ఆ బల్బుల కాంతి, వాటిపైన ఉన్న చంద్రుని కాంతికూడా వెలాతెలాబోతోంది.

కాంతారావు, కళ్యాణి వెళ్లి ఒక గుబురు దగ్గర, గార్డెన్సులో ఒకమూల చతికిలబడ్డారు. ఆ అలికిడికి గాఢాలింగనంలో ఉన్న హనీమూన్ జంట అదిరిపడి ఒక్కసారిగా విడిపోయేరు. అది చూసి కళ్యాణి, కాంతారావు ఒకరిముఖంలోకి ఒకరు చూసుకున్నారు. అప్పటివరకు వాళ్ళిద్దరూ ఒక్కమాటైనా మాట్లాడుకోలేదు.

ఏదో విపరీతమైన భావోద్రేకంతో వారిరువురి కంఠాలు పూడుకు పోయినయ్.

కళ్యాణి, కాంతారావు పిల్లలను పక్కనే నేలమీద కూర్చోపెట్టేసరికి వాళ్లు రంగు రంగుల ఫౌంటెన్లవంక కళ్ళప్పగించి చూస్తూ నిశ్శబ్దంగా కూర్చున్నారు.

చివరకు కాంతారావు 'పాపం, వాళ్ళను మనం డిస్టర్బ్ చేసినట్లున్నాం' అన్నాడు నవ్వుతూ.

కళ్యాణికి ఆ మాటలకు ఎందుకో సిగ్గనిపించింది. మరొకప్పుడైతే అలాటప్పుడు కళ్యాణి కూడా నవ్వుతూ ఏదో జోక్ వేసేదేకాని, అప్పుడు మాత్రం కళ్యాణి మనసు చాలా చిత్రంగా ఉంది. శోభనం గదిలోకి అడుగుపెట్టిన కొత్త పెళ్ళికూతురులా భర్త మాటలకు సిగ్గుల మల్లెమొగ్గయి తల వంచుకుంది.

ఆ భంగిమలో కళ్యాణిని చూస్తూనే పిచ్చెక్కినట్లయింది కాంతారావుకు. కళ్యాణి ఒళ్లో తలపెట్టి నేల మీద కాళ్ళు జాపి పడుకున్నాడు కాంతారావు. ఆమె ముఖాన్ని తన రెండు చేతులతోనూ పట్టుకుని, వంగి ఉన్న ఆమె ముఖాన్ని ముద్దు పెట్టుకున్నాడు. ఆ చప్పుడుకు ఉలికిపడి చూసేరు పిల్లలిద్దరూ.

తన స్థానంలో తండ్రి కూర్చోవటం ఏమాత్రం సహించలేక పోయింది పాప. నాన్న అలా అమ్మ మీదకు ఎందుకు ఎగబ్రాకుతున్నాడో ఎంతకీ అర్థం కాలేదు బాబిగాడికి. ఐనా ఏదో మహావిపత్తు మాత్రం సంభవించబోతోందని అతీంద్రియ శక్తివల్ల గ్రహించేడు వాడు.

దాంతో పిల్లలిద్దరూ తండ్రి మీద కలియబడ్డారు అక్కడనుండి లెమ్మని. పాప తండ్రి జుట్టు పీకింది. బాబిగాడు తన చిన్న చేతులతో పిడికిలి బిగించి తండ్రి వీపు మీద గుద్దేడు 'నాన్నా లే, లే!' అంటూ.

కాని వాళ్ళ గోడును వినే స్థితిలో లేడు కాంతారావు. ఎన్ని అవాంతరాలు వచ్చినా వెరవని పర్వతారోహకునిలా శిఖరాల నధిరోహించి, లోయలను స్పృశించి చివరకు తన గమ్యస్థానాన్ని చేరుకుని విజయ గర్వంతో ఊపిరి బిగపట్టేడు.

ఆ క్షణంలో పూబాలలు కిలకిల నవ్వినయ్. ఫౌంటెన్లు ఎగసిపడినయ్. ఇంద్రధనుస్సులు మెరిసినయ్. నక్షత్రాలు జలజలమని రాలినయ్. సమస్త బృందావనమూ మధురోన్మాదంతో ఊగిసలాడింది.

నాలుగు పెదవులమధ్య అమృతం కురిసింది. ఐతే అమృతం కూడా అప్పుడప్పుడు కారంగా ఉంటుంది కనుక కళ్యాణి పెదవి చురుక్కుమంది. 'అబ్బా!' అంటూ భర్త ముఖాన్ని అవతలకు నెట్టివేసింది కళ్యాణి.

ఇదే అదనుగా పాప వచ్చి తండ్రికీ తల్లికీ మధ్య ఏర్పడిన జాగాలో తన స్థానం ఏర్పరచుకుని కూర్చుంది.

బాబిగాడు తండ్రిని కొట్టి కొట్టి అలసిపోయి, తండ్రి అమ్మను వదిలి యివతలకు రాగానే రొప్పుతూ నిలబడ్డాడు.

వాడి ముఖాన్ని చూస్తూనే కాంతారావుకి నవ్వొచ్చింది. వాణ్ణి దగ్గరకు తీసుకుని ముద్దు పెట్టుకున్నాడు. 'ఎందుకురా నన్నట్లా కొట్టేవు?' అనడిగేడు లాలనగా.

'మరి — నువ్వు అమ్మని ఎందుకు కొట్టేవు?' అనడిగేడు బాబిగాడు.

'నేను అమ్మని కొట్టలేదురా నాన్నా! ఇప్పుడు నిన్ను ముద్దు పెట్టుకోలేదూ, అలాగే అమ్మని కూడా ముద్దు పెట్టుకున్నాను.'

'ఛా!' అంటూ నవ్వేడు బాబిగాడు సిగ్గుగా.

'చూసేరా వాడికున్న బుద్ధి మీకు లేకపోయింది. పిల్లల ముందు అలాటి మాటలు, చేష్టలు చెయ్యకండి. వాళ్ళు ఎంత పసివాళ్ళయినా కాస్తో కూస్తో వాళ్ళకి కూడా అర్థమవుతుంది' అన్నది కళ్యాణి

ఇంతలో ఏదో కలకలం వినిపించి అటు దిక్కుగా చూసేరు వాళ్ళు దగ్గరగా పోతున్న ఒకతనిని పిలిచి 'ఏమిటి విశేషం?'

విందుకటుగా పోతున్నారు జనం ?' అనడి గేడు కాంతారావు.

'ఏదో హిందీ సినిమా షూటింగ్ జరుగుతోందిట, యాక్టర్సును చూట్టానికి వెళ్తున్నాం' అంటూ అతను పరుగు పెడ్తూ వెళ్ళేడు.

హిందీ సినిమా తారలనగానే వాళ్ళకు కూడా చూడాలని కుతూహలం కలిగి వెళ్ళేరు.

ప్రఖ్యాత సినీతార లెవరో వచ్చేరట కాని షూటింగు జరిగే ప్రదేశంలో మాత్రంలేరు. వాళ్ళు అక్కడేఉన్న దాస్ ప్రకాశ్ హోటల్‌లో మకాంవేసేరట. ప్రస్తుతం జరుగుతున్న షూటింగులో ఒక కొత్తనటి డాన్సుచేస్తూ పాటపాడుతోంది. నారింజరంగులో ఉన్న పరికిణీ కట్టుకుని, దానిమీద నీలంరంగు గౌను తొడుక్కుని, దానిపైన ఎర్రటి వల్లెవాటువేసుకుని, చేతులకు గాజులు, కాళ్ళకు గజ్జెలుపెట్టుకుని ఆమె డాన్సు చేస్తుంటే ఆవిడ నటించే చిత్రము సాంఘికమో, పౌరాణికమో ఏదో తెల్సుకోలేక పోయేరు ఆమె దుస్తులనుబట్టి.

విందు పేకప్‌లోఉన్న ఆ సినిమాతార అందంగా లేకపోగా ఆవిడ అలంకరణ వెగటుగా, ఆమె నటన అతి సామాన్యంగా ఉంది. 'సినిమాల పిచ్చి బాగా ఉండి అవన్నీ నిజంగా జరిగే యన్నంత కుతూహలంతో చూసే మనుష్యులను తీసుకొచ్చి ఒకసారి సినిమా షూటింగు చూపించినట్లయితే జన్మలో వాళ్ళు సినిమాలు చూడరు. సినీతారల ఫోటోలు పడక గదిలో పెట్టుకుని పూజించరు' అంది కళ్యాణి.

అప్పటికి ఏడున్నరయింది. కొంచెం చలిగా ఉండటంవల్ల వేడివేడి టీ తాగుదామని, రెండు విజిటబుల్ కట్‌లెట్సుకు, రెండు టీకి, ఆర్డరిస్తే వాటన్నిటినీ తెచ్చి దాంతోపాటు ముప్పై రూపాయల బిల్లుకూడా సర్వర్ చేతికిచ్చేసరికి కాంతారావు కళ్ళకు చీకట్లు క్రమ్మినయ్.

మళ్ళీ బస్సులోకి వెళ్లి కూర్చునేవరకు అతనా షాక్‌నుండి తేరుకోలేదు.

'మన హైదాబాద్‌లో క్వాలిటీ, రిడ్జ్ .. ఎన్ని ఫస్ట్‌క్లాస్ హోటళ్ళులేవు? ఐనా యింత దారుణంగా ఎవరూ ఛార్జిచెయ్యరే!' అన్నాడు రుమాలుతో మొహం తుడుచుకుంటూ.

'ఇది పిక్నిక్‌స్పాట్. అందునా బృందావనం

'సినిమాతారలుకూడా యిక్కడ బసచేస్తారంటే అది యెంత గొప్ప హోటలో ఊహించుకొండి. అందుకే ఆ పదిరూపాయలు 'టిప్' ఎక్కువగా తీసుకుని ఉంటాడు. బాధపడకండి' అంటూ అతనిని ఓదార్చింది కళ్యాణి.


ఆరాత్రి పడుకోబోయే ముందు కళ్యాణిని దగ్గరకు తీసుకోగానే అంతకుముందే తాము చూసివచ్చిన రంగురంగుల బృందావన సౌందర్యం గుర్తుకొచ్చింది కాంతారావుకి. పిల్లలు పక్కన ఉండబట్టి ఊరుకున్నాడు కాని లేకపోతే కళ్యాణిని ఆ సమయంలో ఊరికే అలా కూర్చోనిచ్చేవాడా తను? ఇప్పుడు కళ్యాణి తనదగ్గర ఉన్నా బృందావన్ లేదు. ఎలా? ఐనా ఊహాశక్తితోనే బృందావన్‌ని ఆ హోటలు గదిన లుగుగోడలమధ్య ఊహించుకుని, అందులో కళ్యాణి పచ్చని గరికమీద పడుకుని ఉన్నట్లుగా భావించి, తృప్తిపొందేడు కాంతారావు.

* * *

మర్నాడు ఉదయం లేచి, టిఫిను తీసుకుని, బస్సులో ఊటీకి ప్రయాణమయ్యారు కాంతారావువాళ్ళు. దక్షిణ భారతదేశంలోని ఆ అందాలసీమను చూడాలని ఎన్నో సంవత్సరాలుగా కలలు కంటోంది కళ్యాణి. ముఖ్యంగా తమ పెళ్లయిన రోజునుండి హనీమూన్ యాత్రలో ఒక భాగంగా ఊటీని చూడాలని ఎంతగానో ఉవ్విళ్ళూరింది. అలాటి అందమైన ప్రదేశాన్ని కొన్ని గంటలలో చూడబోతున్నానన్న ఆలోచన ఆమెకు ఎంతో థ్రిల్‌ని కలిగించింది.

మైసూరు స్టేటునుండి, తమిళనాడు స్టేటులోని ఊటీకి వెళ్ళపోయే ఆ బస్సు మధ్యలో సరిహద్దు ప్రాంతంలోని చెక్‌పోస్టుల దగ్గర ఆగటం, అక్కడి అధికారుల అనుమతి తీసుకుని బస్సు కదలగానే మళ్ళీ రెండు బొంగులు క్రిందికివాలి సరిహద్దును చూపటం అంతా చిత్రంగా ఉంది చూడటానికి.

మైసూరునుండి ఊటీకి పోయే మార్గం చాలావరకు నిర్మానుష్యమైన అడవిప్రదేశంలోనే ఉంది. బాట కిరువైపులా దట్టంగా, పెరిగిన పచ్చని చెట్లు, వెదురు పొదలు, ఆ వెనుక కొండలు, అవన్నీ తాము చూడ



ఈ రోయి ఊటిలోని అందాలను గురించి ఊహించ ప్రాయంగా ముందే చూపుతున్నట్లు తోస్తోంది. అడవిలో అక్కడక్కడ ఫారెస్టు ఆఫీసర్ల బంగళాలు, చెదురు మదురుగా ఉన్నా చిన్న చిన్న గ్రామాలలోని నిరాడంబర ప్రజలు కనపడినప్పుడు తప్ప మిగతా ప్రయాణమంతటా పచ్చని ప్రకృతిమధ్యగా సాగిపోతుంటే ఏదో నూతన ప్రపంచంలో ఉన్నట్టుగానే అనిపిస్తోంది

వాళ్ళు ఎక్కిన బస్సులోనే రాజస్థాన్ యూనివర్శిటీకి చెందిన పదిహేనుమంది విద్యార్థులు, వాళ్ళను బొటానికల్ ఎక్స్‌కర్షనుకు తీసుకువస్తున్న ఒక బోటనీ ప్రొఫెసరు కూడా ఉన్నారు.

ఆ ప్రొఫెసరును చూడగానే కాంతారావుకి ప్రాణం లేచి వచ్చినట్లయింది. ఎన్నాళ్ళ తరువాతనో ఒక బాల్యమిత్రుని కలుసుకున్నట్లు సంబరపడిపోయేడు.

తనని తాను పరిచయం చేసుకుని, వెళ్ళి ప్రొఫెసరు పక్కనే కూర్చున్నాడు. అంతవరకు దిగులుగా, ఒంటరిగా ఫీలవుతూ కూర్చున్న ఆ ఏభైయేళ్ళ ప్రొఫెసరు తన డిపార్టుమెంటుకు చెందినవాడే అయిన ఒక యువకుడిని చూడగానే ముఖం చేటంత చేసుకున్నాడు.

అతను భార్యతోను, పిల్లలతోను కలసి ప్రయాణం చేస్తున్నాడని తెలిసిన తరువాత కొంచెం చిన్నబుచ్చుకున్నాడు. ఈ 'కోతి మూక' (అంటే ఆయన భాషలో విద్యార్థులు)ను వెంటబెట్టుకుని రావటంవల్ల


పిల్లలతో ప్రేమయాత్ర

భార్యని, పిల్లలను తీసుకురావటానికి ఆయనకి వీలుపడలేదు. తన కూతురు సునీత, కొడుకు అనిల్ తనవెంట వస్తానని మారాం చేసేరు కాని తమ కుటుంబాన్ని కనుక తీసుకువస్తే వాళ్ళ ముందు పొరపాటున యీ అల్లరి విద్యార్థులు తన నెప్పుడైనా ఆటలుపట్టించేరంటే యింక తన పరువు కాస్తా పోతుంది. ఆ భయంతోనే ఫామిలీని తన వెంట తీసుకురాలేదు ప్రొఫెసర్. కాని ఆ సంగతిని కాంతారావుతో మాత్రం చెప్పలేదు.

కాంతారావు విద్యార్థులందరినీ ఓసారి పరికించి 'మీ శిష్యులు చాలా బుద్ధిమంతుల్లా ఉన్నారే! ఏమీ చప్పుడు చెయ్యకుండా కూర్చున్నారు' అన్నాడు.

'ఆఁ మరే!' అని పళ్ళు బయట పెట్టి నవ్వేడు ప్రొఫెసరు. మనసులో మాత్రం 'వీళ్ళా! బుద్ధిమంతులా! ఇంకా నయం' అని అనుకున్నాడు

'మేము చదువునే రోజుల్లో మా ప్రొఫెసర్ ఒకసారి కాశ్మీర్‌కి ఎక్స్‌కర్షనుకు తీసుకుపోయేడు అప్పుడు మేమంతా ఆయనను ఎంతగా ఆటలు పట్టించేము! పాపం ఇప్పుడు ఆయనను తలచుకుంటే జాలి వేస్తుంది ఇప్పుడు మనం కూడా ఆ స్థితిలో ఉన్నాం కనుక ఆయన అప్పుడు ఎంత అవస్థ పడ్డాడో అర్థమవుతోంది. అప్పుడు మాత్రం అలాటి ఆలోచనలే వచ్చేవికావు' అన్నాడు



కాంతారావు బిగ్గరగా నవ్వుతూ.

కాని ప్రొఫెసరుగారు మాత్రం మనస్ఫూర్తిగా నవ్వలేకపోయేరు. 'వీళ్ళసంగతి అప్పుడే యేమయింది? ముందు ముందు వీళ్ళు ఎంత బుద్ధిమంతులో మీరూ చూద్దురుగాని' అని మనసులోనే కసిగా అనుకున్నాడు.

'ఆరోజులు నిజంగా బంగారురోజులండీ! ఏ బాధ్యతలూ, చింతలూలేని నిర్మలమైన ఆ విద్యార్థి జీవితం తలచుకుంటే మళ్ళీ కొన్ని సంవత్సరాలు వెనక్కి వెళ్ళి ఆజీవితాన్ని అనుభవించాలనిపిస్తోంది నాకు' అన్నాడు కాంతారావు.

ప్రొఫెసర్ అతని వంక ఓ పిచ్చివాణ్ణి చూసినట్లు చూసేడు. 'ఏమిటి? మీరు—విద్యార్థి అవాలని కోరుకుంటున్నారా? ఈ రోజుల్లో 'విద్యార్థి' అనే పదానికి అర్థం యేమిటో తెలుసా? సీమటపాకాయ లేదా పచ్చిగూండా!' అన్న మాటలను పైకి అనలేక మనసులోనే దాచేసుకున్నాడు. ఆయన యిరవైయేళ్ళ ఉపాధ్యాయ వృత్తిలోనూ ఆయన ఎదుర్కొన్న సంఘటనలూ, విద్యార్థులు, ఆయనను విద్యార్థిలోకం యెడల ఒక సినికల్ యాటిట్యూడ్‌ని యేర్పరచుకునేట్లు చేసినయ్

ఒక దీర్ఘనిశ్వాసం విడిచి ప్రొఫెసర్ అన్నాడు. 'మీతరం వారికి విద్యార్థి జీవితం బంగారు జీవితమే. ఇప్పటి విద్యార్థులకైతే మరీ జీవితం వడ్డించిన విస్తరిలా ఉంది. వీళ్ళకు చదువుకోవటానికి ఎన్నో అవకాశాల నేర్పరుస్తున్నారు ప్రభుత్వంవారు. ఫీజులేకుండా, పుస్తకాలు కొనుక్కోకుండా అద్దెకు తెచ్చుకున్న పుస్తకాలనైనా ఒక్కసారైనా చదవకుండా, కనీసం క్లాసులకు అటెండయి పాఠాలన్నా వినకుండా. యీ రోజుల్లో విద్యార్థులు పరీక్షల్లో అనాయాసంగా ప్యాసవుతున్నారు. వీళ్ళనుచూస్తుంటే నాకు నిజంగానే అసూయగా ఉంటోందండీ! మారోజుల్లో టీచర్లంటే యెంత భయపడేవాళ్ళం! ఈ రోజుల్లో టీచర్లే విద్యార్థులను చూసి భయపడవలసి వస్తోంది. ఏంచేస్తాం ఖర్మ!' అన్నాడు విరక్తిగా ప్రొఫెసర్.

కాంతారావుకి ఆయనని చూస్తే జాలి వేసింది. ఆయన విద్యార్థులతో ఎంత అవస్థపడుతున్నాడో ఆయన ముఖమె

చెప్తోంది. చివరకు ఆయనను ఓదార్చాలనే ఉద్దేశ్యంతో. 'మీరు మరీ విద్యార్థులనంతగా తీసిపారవేయకండి. కాలేజీల్లో ఉండగా కాస్త ఆకతాయిగా ఉంటారు కాని, యూనివర్సిటీలోకివచ్చిన తరువాత ప్రొఫెసర్లంటే భయంభక్తి చూపిస్తారండీ, పైగా ఆయనకు కూరగాయలు కొనుక్కురావటం, క్యూలో నిలబడి ఆయనకు రేషన్ తెచ్చిపెట్టటం, పిల్లలను సాయంత్రం పూట షికారుకు తీసుకుపోవటం మొదలైన పన్నన్నీ ఎంతో శ్రద్ధగా చేస్తారండీ! లేకపోతే మార్కులు రావని వాళ్ళకీ బాగా తెలుసు' అని కొంచెం అతనిమీదకు వంగి 'మనలో మనమాట నాకు ఎమ్మేలో ఫస్టుక్లాసు ఎలా వచ్చిందనుకున్నారు? నేను ఎమ్మే చదువుతున్న రెండు సంవత్సరాలు మా ప్రొఫెసర్‌గారికి పనిమనిషి లేకుండానే గడచిపోయింది. చెప్పకుంటే సిగ్గుచేటు. ఒకసారి మా ప్రొఫెసరు సతీసమేతంగా సినిమాకి వెళ్ళి తమ రెండేళ్ళ పాపకు నన్ను కాపలాగా ఉంచితే ఆ పిల్ల దొడ్డికికూడా కడగవలసి వచ్చిందండీ. అందుకే వట్టి ఫస్టుక్లాసేకాక యూనివర్శిటీ ఫస్టుకూడా వచ్చేను నేను' అన్నాడు.

ఆ మాటలు వింటూనే ప్రొఫెసర్‌కి మతిపోయినంత పనయింది. ఈయనకిగాని నిజంగా పిచ్చి లేదు గదా? లేకపోతే నిజంగా జరిగినదాన్ని గురించి యింత నిస్సంకోచంగా చెప్పకుంటారా ఎవరైనా? లేక పరోక్షంగా తనని వెక్కిరించటం లేదు కదా యీయన? తను విద్యార్థులకు ఫస్టుక్లాసు లెలా యిస్తాడో తన స్టూడెంట్ల దగ్గర కూపీ తీసి తెలుసుకుని తనని బెదరగొట్టటానికి ప్రయత్నించటం లేదు కదా?' అలా పరి పరి విధాల ఆలోచించుకుంటూ కూర్చున్నాడు ప్రొఫెసర్ గారు.

ఆ ప్రొఫెసర్‌గార్ని చూస్తే పొట్ట చెక్కలయ్యేంత నవ్వు వచ్చింది కాంతారావుకి. ఆయన ముఖంలో తానాశించిన మార్పు కలిగినందుకు సంతోషించినా, పైకి మాత్రం గంభీరంగా ముఖంపెట్టి కూర్చున్నాడు.

నిజానికి కాంతారావు చెప్పినదాంట్లో సత్యం కొంతవరకు మాత్రమే ఉంది. ప్రొఫెసర్‌గారి పనిమనిషిలా రెండు సంవత్సరాలు వ్యవహరించటంవల్ల తన బాచ్‌లో ఒక విద్యార్థికి యూనివర్శిటీ ఫస్టు వచ్చిన మాట నిజమే! కాని ఆ విద్యార్థి మాత్రం తాను కాదు తను అలాటి పనులేవి చెయ్యకపోవటంవల్ల ఎంత కష్టపడి చదివినా తనకు వచ్చింది సెకండ్‌క్లాసే!

తరువాత కాంతారావు 'మీ యూనివర్శిటీలో కాపీలుగట్రా కొడ్తారండీ విద్యార్థులు?' అనడిగేడు.


'అబ్బే! కాపీలా! అవి కొట్టేరంటే వాళ్ళ పీకలు పిసికి వెయ్యటమే! మేమంతా చాలా స్ట్రిక్టుగా ఉంటాం పరీక్షల టైములో' అన్నాడు గంభీరంగా ప్రొఫెసర్.

ఐతే ఒకసారి ఒక స్టూడెంటు కాపీ కొడ్తుంటే పట్టుకున్నందుకుగాను తాను తిన్న దెబ్బల తాలూకు మచ్చలింకా వీపు మీద అలాగే ఉన్నాయన్న సంగతిని అతను తన మనసులోనే రహస్యంగా ఉంచేసుకున్నాడు.

బస్సు కొండమీద ప్రయాణం చేస్తోంది. ఎత్తుకు పోయినకొలదీ హఠాత్తుగా వాతావరణం చల్లబడిపోవటం ప్రయాణీకులందరికీ ఆశ్చర్యాన్ని, ఆనందాన్ని కలిగించింది. రెండువైపులా, ఎదురుగా ఎగుడు దిగుడుగా ఉన్న పర్వతాలు. వాటిమీద వరుకుచెట్లు, కాఫీ తోటలు విరివిగా కనిపిస్తున్నాయ్. కాఫీ తోటల 'మడులు' చూస్తుంటే చిన్నప్పుడు సాంఘికశాస్త్రంలో 'కాఫీ, తేయాకు పండు ప్రదేశములేవి?' అన్న ప్రశ్న గుర్తుకొచ్చింది కళ్యాణికి.

ఆ తోటలను ఒకరోజు స్వయంగా కళ్ళతో చూస్తానని తాను పసితనంలో ఎన్నడూ అనుకోలేదు.

(ఇంకా ఉంది)



బి. హెచ్. వి, భారదీపవల్లె

...లేకపోతే కథలు ప్రచురించడానికి ఏమైనా ముడుపులు చెల్లించుకోవాలా? మీరు మీ స్వంత వ్యవహారాలకు తగిన ప్రశ్నలకు సమాధానం యిస్తారు కాని యిలాంటి కఠోర ప్రశ్నలకు సమాధానం యివ్వరని చాలా మంది అంటున్నారు.

బాగుందండీ మీ వరస! ఇదేం ఒంటి కాలుమీద జపం చెయ్యడమూ, నిరాహారదీక్ష పూనడమూనా? .. ముడుపులు ఎవరికి చెల్లించాలంటున్నారు— ఆ వాలామంది? మీకా కోపంలో— ఎదుటివాళ్ళవి అచ్చవుతున్నాయన్న యిదిలో ఏం రాస్తున్నారో తెలియడంలేదు. (1) కథ ఆఫీసుకు రాగానే విప్పి ఫైల్ చేస్తారు. (2) అలా ఫైల్ చేసిన కథలు, ఆఫీసులో తెరిపిగాఉన్నప్పుడు పల్ చదువుతారు.(3) బాగుంటే ప్రచురణార్థం ఫైలులో పడేస్తారు. (4) బాగు లేకపోతే రిజెక్టు ఫైల్లో పడేస్తారు. (5) రిజెక్టు ఫైలు క్లర్కుకిచ్చేస్తారు. అతగాడు పని తెరిపినిపట్టి, పంపిన స్టాంపులనుపట్టి, పేరునుపట్టి, మెల్లిమెల్లిగా తిప్పిపంపేస్తాడు. (6) ఇక ప్రచురణార్థం అనుకున్నవి —ఉన్న స్థలాన్నిపట్టి ఒకటి ఆరా వాడుకుంటూ వస్తారు. అలా అచ్చు వేయడానికి ముందే రచయిత కా సంగతి తెలియచేస్తారు కూడా. (7) అచ్చయితే కథకి పత్రికలవారే పారితోషికం యిస్తారు. మీరు డాప్లే కమిషను ఎవరికీ యివ్వక్కర్లేదు— యింకో తిది మీ పేరున వేసుకుంటే మీరూమీరూ తేల్చుకోవాలి!!

పి. వి. ఆర్, తుమ్మలూరు

మేం ఎన్ని ప్రశ్నలు పంపించినా జవాబు పత్రికలో పడలేదు. ప్రతిసారి నిరాశే ... మీరు ప్రేమించి పెళ్ళి చేసుకున్నారా? లేక పెళ్ళి చేసుకుని ప్రేమించు కొంటున్నారా?

ప్రేమించి పెళ్లిచేసుకున్నా—యింకా ప్రేమించు కుంటూనే ఉన్నాం! విచిత్రంగా లేదూ?!

కె. ఎమ్, తాడికొండ

నేను వచ్చేటప్పుడు దారిలో ఒక అమ్మాయి నన్ను చూసి ఎప్పుడూ నవ్వుతూ ఉంటుంది. నేనేమనుకోవాలి?

కోటు బొత్తాలు తప్పెట్టుకున్నారో? ముక్కుకి కాని మసి అంటుకుందో ఓసారి చూసుకు బయలు దేరండి.

ఎ. ఐ, చిట్టితల్లూరు గ్రామం.

అక్కయ్యగారూ, స్త్రీని యీ సమాజం గౌరవించలేదు.

ఎవరు చెప్పారు? సడలిపోతున్న మన గౌరవాభి మానాలవి తిరిగోసారి ఆకాశానికెత్తింది ఇందిరాగాంధీ. ఎవరేమంటేనేం? ఈ శతాబ్దిలో ఆడదై పుట్టినం దుకు గర్వంగా వుంది నాకు!

ప్రశ్నావళి

...కె. రామలక్ష్మి...

ఎమ్. ఎమ్. ఆర్, బూర్జుగడ్డ

మీరిచ్చే సమాధానాలలో ఎప్పుడూ మీ లోకాన్ని ఎంకరేజి చేస్తూ సమర్థిస్తూ రాస్తారు. ఒక రచయిత్రిగా మీ అభిమా నాన్ని బాహాటంగా తెల్పుట ఏం బాగో లేదండీ

ఒక రచయిత్రిగా అని ఎందుకనుకుంటున్నారు— సాటి ఆడదానిగా అనండి!

పత్రికలవాళ్ళు మీకు నెలకి ఎంత జీతం యిస్తున్నారు?

ఆడదాన్ని అయినా, మగవాణ్ణయినా 'తమ జీతం ఎంత' అని అడగడం—సభ్యతకాదు!!

జి. ఎస్. ఆర్, కాకినాడ

పెళ్ళికొడుకులు, ఉద్యోగాలు ఆకాశ న్నంటుతున్న ఈ రోజుల్లో సామాన్య యువతుల గతి ఏమిటి?

ఏది లభ్యం అయితే అదీ— పెళ్ళికొడుకో. ఉద్యో గమో.

పి. ఎస్. ఆర్, మహబూబ్‌నగరు

ఆరుద్రగారిని మీ రే ఎక్కువ ఇన్‌ఫ్లుఎన్స్ చేస్తున్నారని శ్రీ శ్రీ అంటాడు—నిజమేనా?

నిజమే!!

జె. ఎస్. జె. ఎస్, కలకత్తా

...దీనికి ముందు ప్రశ్నలు పంపాం. వాటికి జవాబులు కావు కదా మేము వ్రాసిన కార్డు కూడా పత్తా లేకుండా పోయింది. ఇది మాత్రం అలా చేయకండి. దయచేసి సిలోన్ ఎడ్రస్, సులోచనారాణి ఎడ్రస్ మీ ఫోటో కావాలి.

ఇదివరకూ ఇవే ప్రశ్నలు వేసి వుంటారు. చిట్టి తల్లులూ, అందుకే పత్తాలేకుండా పోయింది! ఏటి కేం చెప్పను?!

డి. బి, గుంటూరు

మీరిచ్చే సమాధానాలు చూస్తుంటే జీవితంలో మీరు కూడా అనేకానేక సంఘ టనల అనుభవంతోనే యిస్తున్నారనిపించు తూంది లేక ఒక్క విద్యమీదే ఆధారపడి ఆలోచించి సమాధానాలు యిస్తున్నారా?

కష్టసుఖాలు పడుగుపేకల్లా కలవని జీవితం ఎవ రికీ వుండదు. ఇక విద్య—కాలేజీలో చదువుకున్నదే కాదు. జీవితానుభవాలు దానికి కొత్త పరిధులు ఏర్పరుస్తాయి. అప్పుడే ఆ చదువూ, ఆ జీవితాను భవమూ కూడా వర్తమానానికి చేయూతగా మారు తాయి.

జె. ఎమ్. ఆర్, శివమొగ్గ

ఆడవారి హృదయం అద్దంతో పోలుస్తా రెందుకు?

ఎదుటి వారిముఖం ఎలావుంటే అలా ప్రతిబింబి స్తుంది! అందుచేత.

డి. ఎ. ఆర్, పిఠాపురం

మీ దృష్టిలో నేటి రచయిత్రులలో ఎవరు గొప్ప?

ఏ విషయంలో?!

వి. ఎమ్. ఎల్, అంగలూరు

అక్కా మీ మేనరిజం ఏమిటి?

నీ ఉద్దేశం నా కర్థం కావడంలేదు చిట్టితల్లీ, సినిమాల్లో నాగభూషణం లాగా, రాజబాబులాగా ఛాయాదేవిలాగా ఏదో తిట్టో దీవెనో వాడుతూ వుంటారా అనా? లేక తలూపడమో, వేళ్ళు విరవ డమో, కాళ్ళు వూపడమో. . అలాంటి అలవాట్లు వున్నాయా అనా?! .... వూతపదాలు పెద్దల నోట రాణిస్తాయి గాని మనలాంటి వాళ్ళందరం వాడితే చవుకబారుగా వుంటుంది.

జి. ఎమ్. ఎస్, పెనుమంట్ర

నవ్వు నాలుగు విధాల చేటు అంటా రెందుకు?

ఎందుకు నవ్వేమో తెలియాలి. లేకుంటేచుట్టూ వున్న నల్గురూ నాల్గు విధాలుగా ఆ నవ్వుని అర్థం చేసుకోవచ్చు. మనస్సు కష్టపెట్టుకోవచ్చు. కోపం పెంచుకోవచ్చు. స్నేహితులు శత్రువులుగా మార వచ్చు.

జి. ఎస్. ఆర్, బుర్రిలంక

ఓర్పు అంటే ఏమిటి?

పడివుండ కల్గడం!

డి. వి. ఆర్, రాజాం

మాంగల్యమే మహాబలం అంటారు స్త్రీకి మరి పురుషునికి?

ఈ కాలంలో మగపెళ్ళివారు పెడుతూన్న చిన్న మెత్తు పుస్తె ఏం బలం అండీ? మీ పిచ్చిగాని. నిజంగా ఆడదానికి మాంగల్యమే మహాబలం అయితే— మగవాడికి ఆ పెళ్ళాం చాలు—బలానికి! గయ్యాళిది అయితే అసలు బలమే అక్కరలేదు. తనే దెబ్బలాడి జయించుకు రాగల్గుతుంది.

✷ కారు ఆ ఇంటిముందు ఆగేసరికి మసగ చీకట్లు కమ్ముకుంటున్నయ్.

ప్రశాంతంగా వున్న వాతావరణంలో ఇల్లు కెల్లగా మసక మసగ్గా అవుపిస్తున్నది.

ఉక్కగావుంది. గాలి ఆడటంలేదు.

లోపలికి వెళ్ళిన డ్రయివరు తిరిగివచ్చి కారు డోరు తెరిచాడు.

''మోహన్'గారు ఇంట్లో లేరటండి. అమ్మగారున్నారు. రండి.' అన్నాడు డ్రయివరు.

మూర్తి కారుదిగి మెల్లగా నడిచి లోపలికి వెళ్ళాడు.

హాలులో లాంతరు వెలుగుతున్నది; గుడ్డిగా.

కుర్చీలో కూర్చుని ఇంటిని పరిశీలనగా చూశాడు మూర్తి.

గోడలని ఒకటి రెండు దేవుళ్ళ ఫోటోలు వేళ్ళాడుతున్నాయి. గుమ్మంపైన పెద్ద వెంకటేశ్వరస్వామి ఫోటో లాంతరు వెలుతురులో కొట్టొచ్చినట్లు అవుపిస్తున్నది.

తలుపు వెనకాల గాజులు చప్పుడయింది.

'అబ్బాయి పనిమీద వూళ్ళోకి వెళ్ళాడు.'

'అవునట. డ్రయివరు చెప్పాడు. నా పేరు మూర్తి అండి. వ్యాపారం వుంది రెండు మూడు మేడలున్నయి. యాభైఎకరాలదాకా మాగాణివుంది. అరుంధతి నాకు మేనకోడలు అవుతుంది. నా తర్వాత ఆ ఆస్తి అంతా అమ్మాయిదే'మూర్తి చెప్పాడు.

'అరుంధతా?'


'అవును. అరుంధతి మీకు తెలిసే వుంటుంది.'

ఆమెనించి మాటకోసం నిరీక్షించాడు మూర్తి. సమాధానం రాకపోయేసరికి తనే అన్నాడు తిరిగి.

'ఈ మధ్యన వ్యాపారంగురించి నేను అయిదారు నెలలుగా 'నార్త్ ఇండియా'లో వుండిపోయాను. మోహన్‌ని నేను ఇంత వరకూ చూడలేదు. అయినా మావాళ్ళు చెప్పిన మాటలనిబట్టి అబ్బాయి బుద్ధిమంతుడని తెలిసింది అందుకే మీతోనూ, మోహన్ నాన్నగారితోనూ మాట్లాడుదామని వచ్చాను.'

'వియ్యానికయినా, కయ్యానికయినా సమానత్వం వుండాలంటారు' అందామె.

'ఏ దృష్టితో చూసినా మేము మీతో తూగలేము. రాధమ్మగారన్నట్టు దేనికయినా



పొల్లడుగు వెంకటేశ్వరరావు

అర్హత వుండాలిగదా!' అందామే తిరిగి.

మూర్తి కలవరపడ్డాడు. ఆ మాటలు ఆందోళన కలిగించినయ్, మూర్తికి.

'అయితే మోహన్ మీకు అన్నీ వివరంగా చెప్పేడన్నమాట. నావని మరింత సులువయింది. మా రాధమ్మ కొంచెం నోటి దురుసు మనిషి. ఆమె మాటలు మీరు పట్టించుకోవద్దు. ఇటువంటి విష విషయాల్లో పిల్లల ఇష్టసుఖాలకి ప్రాముఖ్యం ఇవ్వాలిగాని మాట పట్టింపు

మీద కూర్చోటం మంచిదికాదు. మీరూ తెలిసినవారు. నేనంతగా చెప్పాల్సిన పని లేదనుకుంటాను.'

'అవుననుకోండి అద్దాన్ని విసిరేసే ముందు ఆలోచనవుండాలిగాని తీరా అంతా అయిపోయాక అతికిద్దామంటే కుదుర్తుందా అని.'

'మీరన్నమాట నిజమే. తొందరపాటు వలన జీవితాలు ఎండమావులుగా మారిపోవటం నాకూ బాగా తెలుసు. ఆ విషయంలో మా రాధమ్మది పొరపాటేనని నేను ఒప్పుకుంటాను. ఇప్పుడామె పశ్చాత్తాపంతో కృంగిపోతున్నది. అరుంధతి పరిస్థితి భయంకరంగా వుంది ఇది నిండు జీవితానికి సంబంధించిన సమస్య. అందుకే బ్రతిమాలుకుందామని వచ్చాను. మోహన్ నాన్నగారు వూళ్ళో వున్నారా?'

మూర్తి ప్రశ్నకి మౌనమే సమాధానమయింది.

కొన్ని నిముషాల తరవాత ఆమె ముక్కు చీదుకున్న శబ్దం వినిపించింది.

'క్షమించండి. నా ప్రశ్న మిమ్మల్ని ఇంత బాధ పెడ్తుందని నేనూహించలేదు. అనాలోచితంగా మీకు వ్యథకలిగించాను. అరుంధతి గురించి 'వారి'తోకూడా మాట్లాడుదామనుకున్నానంతే'

'ఫర్వాలేదులెండి. మోహన్ నా ఒక్కగానొక్క సంతానం. ప్రాణాలన్నీ వాడిమీదే పెట్టుకుని బతికాను. మోండిగా అయిన నా జీవితంలో మోహనే ఆశాకిరణం. వాణ్ణి పైకి తీసుకురావటానికే నా బ్రతుకంతా వెచ్చించి బాధని దిగమింగుకున్నాను.'

'అవును. ఏ తల్లిమాత్రం అంతకంటె ఇంకేమి కోరుకుంటుంది?'

'అయినా అప్పుడప్పుడు కొన్ని విషమ సమస్యలు ఎదురవకపోలేదు 'అమ్మా నాన్న ఏడి? నా చిన్నప్పుడే చచ్చిపోయారా?' అని మోహన్ అడిగితే అవుననలేక కాదనలేక కుమిలిపోయాను ఈ నాటికీ అది మోహన్‌కి సమాధానం దొరకని ప్రశ్నగానే మిగిలిపోయింది. జీవితంలో ఎంత చేదుని దిగమింగిన నాకు అరుంధతి పరిస్థితిని అర్థం చేసుకోటం అంత కష్టమనిపించలేదు'

'అవునండి ఆ ఆశతోనే ధైర్యంచేసి వచ్చాను. అరుంధతి నా ప్రాణం. చిట్టితల్లి కొంచెం బాధపడితే చూడలేకపోయే

పోలిక

వాడిని. ఈనాడు అరుంధతిని చూస్తే నాకడుపు తరుక్కుపోతూంది. నా బాధ మీరు అర్థంచేసుకోగల రనుకుంటాను.'

'పరిస్థితి ఇంత తీవ్రమయిందని నేనూహించలేదు, ఏ సంగతీ తెలుసుకుంటానికిగాని, చెప్పటానికిగాని ఈమధ్యన మోహన్ ఇంటిపట్టున వుండటంలేదు. ఎంతసేపూ పనిమీద తిరుగుతున్నానంటాడు. మోహన్ ఈ మధ్యన చిత్రంగా మారిపోయాడు.'

'ఈ సమస్యకి పరిష్కారం మీ చేతుల్లో పెడుతున్నానండి. అరుంధతి ఇప్పటికే సగం చచ్చిపోయింది. అరుంధతితోపాటే మా జీవితాలూ. మిమ్మల్ని బ్రతిమాలుకుంటాను. మోహన్ రాగానే ఒక్కసారి పంపించండి. అదే నే కోరుకునేది. మరి నే వెళ్ళివస్తానండి.'

'ఉండండి.'

ఆమె లోపలికివెళ్ళి రెండు నిముషాలలో గ్లాను పట్టుకొచ్చింది.

'ఈ మజ్జిగ తీసుకోండి. ఈ స్థితిలో మేము చేయగల సత్కారం ఇదే.'

'అంతమాట అనకమ్మా.' గ్లాసుతీసుకుని మజ్జిగ తాగుతూ ఆమెని ఓ క్షణంపాటు చూశాడు మూర్తి.

మరుక్షణం వులికిపడ్డాడు!

మసగ వెల్తురులో ఆమె ఆకృతి అస్పష్టంగా వుంది.

కాని...అదే పోలిక! వయస్సు మనిషిలో మార్పు తెచ్చినా, ఆమె నిలుచున్న తీరు ఎక్కడో చూసినట్లుంది. ఆమె కదలిక పరిచిత మయినదిగా అన్పించింది.

మూర్తి నోటివరకూ మాట వచ్చింది. బలవంతం మీద ఆపుకున్నాడు.

ఏమో! మనిషిని పోలిన మనుషుండవచ్చు. అయినా ముప్ఫయ్యేళ్ళ క్రితం సంగతి. మనసులో అణిగిన ఆస్మృతి! ఆ తలపులు రాగానే తనకి అట్లా అన్పించిందేమో! ఒకవేళ తను భ్రమపడ్తున్నాడేమో! వయస్సుతోపాటు సన్నగిల్లిన చూపు తనను మోసం చేస్తున్నదేమో!

మూర్తి చేతులు వణికాయ్. గ్లాసు కింద పెట్టాడు.

తడబడే అడుగులతో లేచి నిలబడ్డాడు,

మరి వస్తానండి. అబ్బాయిని ఒప్పించే భారం మీది. నేను మళ్ళీ ఒకసారి వస్తాను. ఈలోగా మోహన్‌వస్తే మా ఇంటికి పంపించండి.'

మూర్తి బయటికి వచ్చాడు.

కారులో కూర్చున్నా మూర్తి వణుకు తగ్గలేదు.

వెండిమీసాలమాటున పెదాలు అదుర్తున్నాయ్.

కారు కదిలి చల్లగా గాలి తగిలింది.

మూర్తి కనులముందు అదే దృశ్యం పొరాడింది. ఆ నిలబడిన తీరు! ఆ అడుగుల వరుస!! ఏనాటి జ్ఞాపకం అది!

అవును.

శోభనం నాటిరాత్రి... అవే కదలికలు శ్యామలలో గమనించి ముగ్ధుడయ్యాడు మూర్తి. సుమారు మూడుదశాబ్దాల క్రితం. ఆ వన్నెచిన్నెలు ఆకర్షించి ఆకట్టుకున్నయ్, మూర్తిని. శ్యామలని భార్యగా పొందినందుకు ఎంతో ఆనందించాడు.

కాని...ఆ కలలు వెంటనే కరిగిపోయాయి.

చిన్న విషయంమీద పెద్దలకి గొడవ వచ్చింది. అది చిలికి చిలికి గాలివాన అయింది. పట్టింపులు పంతాలయి పెద్దల చిన్నబుద్ధులు వక్రమార్గాన విజృంభించేయి.

ఆవేశం మనిషిని ఆలోచింపనియదు— విషయంయొక్క పూర్వాపరాలని గుర్తింపనీయదు.

మాటమీద మాటవచ్చింది అదుపు తప్పిన మాటలతో మనస్సులు విరిగేయి. బంధాలు విచ్ఛిన్నమయ్యాయి.

అంత తేలిగ్గా విడదీశారు, పెద్దలు నూరేళ్ళ అనుబంధాన్ని!


వాక్కు మహత్తరమయిన శక్తిగలది. అమృతం కురిపించినా, లేక విషం వెదజల్లినా మనిషి నాలికకే తగును. ఆ విషపు జల్లు మూర్తిమీదకూడా పడింది.

ముగ్రతనం. వేడిరక్తం.

ఆ పొంగులో, ఉద్రేకంలో...కట్టుకున్న భార్య కన్నీటిని గురించి అప్పుడు ఆలోచించలేదు మూర్తి. మాటమీద నిలబడ్డాడు.

'ఇంత లేని వాళ్ళనుకోలేదు. కాకిముక్కుకి దొండపండులా ఆ కొండముచ్చుకి కట్టబెట్టాని గొంతుకోశారు.' మంగళకరమయిన

జీవితం నిత్యనూతనం చేయగలరు



క్లిక్ చేసి కలకాలం ఉంచగలరు

నమ్మకంగా పనిచేసే క్లిక్ !!! ఎప్పుడూ దగ్గర ఉంచండి జీవితంలో అమూల్యమై, అంతరించి పోయే మధుర క్షణాలను కలకాలం, మీరు గుర్తుంచుకునేటట్లు సరిగా వాటిని నిలుపుకోండి.


అగ్ఫా క్లిక్ 'గురిపెట్టి నొక్కు' కెమెరా, ఆచరణ యోగ్యం. యదార్థత. వాడకం తేలిక మరియు సౌలభ్యంగా పనిచేయుటకు తగినది.

- 12 పెద్ద (6 x 6 సెం మీ) ఫొటోలు ప్రతి 120 ఫిల్మ్ రోల్ పైనా వస్తాయి.
- ఒక ప్రత్యేకమైన ఎవర్-రడీ లెదర్ పెట్టి, పోర్ట్రెయిట్ లెన్స్, మరియు ఫ్లాష్‌గన్ అదనపు దరలో లభిస్తాయి.

సుస్పష్టమైన ప్రింట్లు మరియు ఎన్‌లార్జిమెంటుల కోసం అగ్ఫా-గెవార్ట్ ఫొటో పేపరు నే కావాలని అడగండి.

అగ్ఫా-గెవార్ట్ అధీకృత విక్రయదారులు అందరివద్ద దొరుకుతాయి.
అగ్ఫా-గెవార్ట్, ఎ జి, లివెర్క్యుసెన్ వారి సహకారంతో,
ది న్యూ ఇండియా ఇండస్ట్రీస్ లి., చే తయారుచేయబడినది.

దర
రూ. 56.25
(ఎక్సైజు సుంకంతో సహా, మిగతా పన్నులు అదనం)



SIMOES-AGI TEL

సోల్ డిస్ట్రిబ్యూటర్లు
అగ్ఫా-గెవార్ట్ ఇండియా లిమిటెడ్
బొంబాయి • క్రొత్త ఢిల్లీ • కలకత్తా • మద్రాసు
® ఫొటోగ్రాఫిక్ వస్తువుల ఉత్పత్తిదారులైన అగ్ఫా-గెవార్ట్, అంట్‌వెర్ప్/లివెర్క్యుసెన్ యొక్క రిజిస్టర్డ్ ట్రేడ్ మార్క్.

అగ్ఫా క్లిక్—భారతదేశపు అత్యంత జనాదరణగల కెమెరా

సమయంలో అప్రయత్నంగానే 'ఒకనాటి' వెంటవచ్చిన ఆ మాటలు ప్రళయాన్నే సృష్టించేయి. ఎన్నో ఆశలతో ఎదురు చూసిన భవిష్యత్తు చీకటిలో మునిగిపోయింది

ఆ చీకటినే వరించాడు మూర్తి.

అందులోనే సాహసంతో ప్రయాణించి జీవితంలో రెండువంతులు నెట్టివేశాడు.

పట్టుదలతో ప్రయత్నించి ఈనాటికి ఒకస్థాయికి చేరుకున్నాడు. ఎప్పుడయినా, శ్యామల తలపులు మనసులో కలక వేసినా పట్టుదలగా అణగద్రొక్కి మొండితనం తెచ్చుకున్నాడు.

ఆ శ్యామల ఏమయింది? అందులో శ్యామల తప్పు ఏమయినా వున్నదా?—అన్న ఆలోచనే మనసులోకి రాకుండా తుడిచేసాడు.

విడిపోయిన దారులు కలుసుకోవు. ఆడదానికే అంత పట్టుదలయితే మగవాడు ఎందుకు తల ఒగ్గాలి?

'బాబుగారూ! ఇంటికెళదామా?'

డ్రయివరు మాటతో వులికిపడి ఈ ప్రపంచంలో పడ్డాడు మూర్తి.

'వద్దులే. 'క్లబ్బు'కి పోనీ.' కారు 'క్లబ్బు'వయిపు దూసుకుపోయింది.

మూర్తి మనస్సు ఇంటిని తల్చుకుని ముడుచుకు పోయింది.

ఆ స్థితిలో అరుంధతిని తను చూడ లేడు.

అరుంధతి ఎంత మారిపోయింది! లోతుకుపోయిన అరుంధతి కళ్లు పిచ్చిగా తననే చూస్తాయి. ఆ చూపు నిర్జీవంగా తన గుండెల్ని చీలుస్తుంది. ఆ బాధ తను భరించలేడు. అరుంధతి చూపు దీనంగా, ప్రార్థిస్తూ, మనసుని ముక్కలు చేస్తూ.

అరుంధతి ఎట్లా అయిపోయింది?

తను ఢిల్లీ వెళ్లేముందు ఎంత హుషారుగా వీడ్కోలు చెప్పిందరుంధతి!

ఆ చలాకీతనం ఏమయింది?

అరుంధతి చిన్నప్పుడే రాధమ్మ భర్త పోయాడు. తనకి వెనకా ముందూ ఎవరూ లేక పోవటంవలన వాళ్లని తీసుకొచ్చి ఇంట్లో పెట్టుకున్నాడు.

ఎడారివంటి తన బ్రతుకులో అరుంధతి అమృతపు జల్లు కురిపించింది.

ఆ పిల్లని గుండెమీద పెట్టుకొని ఆడకునేవాడు తను. చిన్న అరుంధతి వచ్చీ రాని మాటలు, చిట్టి చిట్టి అడుగులు తనకింకా జ్ఞాపకం.

అరుంధతిని తన చేతులో పెంచాడు. ఆ పిల్ల నవ్వితే తన గుండెలు పొంగేటట్లు నవ్వాడు. అరుంధతి ఏడిస్తే తన కనులు చమర్చేవి.

అరుంధతిని తన ప్రాణానికి ప్రాణంగా పెంచుకున్నాడు. ఆశలన్నీ అరుంధతిమీదే నిలుపుకున్నాడు.

అల్లారుముద్దుగా పెంచి పెద్దచేశాడు.

పువ్వులా పెరిగింది.

సువాసనలు వెదజల్లింది.


తన బ్రతుకులో వెన్నెలలు కురిపించింది అరుంధతి

'అరుంధతీ! అరుంధతి' అని పిలిచేవాడు ఆఫీసునుంచి రాగానే. చిలిపిగా దాక్కునేది. కాసేపు ఏడిపించి 'ఏమిటి మామయ్యా?' అంటూ ప్రత్యక్ష మయ్యేది. అంతలోనే ఏడ్పించి అంతలోనే నవ్వించి పిచ్చాడిని చేసేది.

తను ఢిల్లీ వెళ్లేప్పుడు పెద్ద గులాబీ దండ తెప్పించి తన మెడలో వేసింది. 'క్షేమంగా వెళ్ళి లాభంగా రావాలి. తొందరగా రావాలి' అంది. ఆ మాట అంటున్నప్పుడు అరుంధతి కళ్ళు తడిగా అవటం తను గమనించాడు.

'పిచ్చితల్లీ! ఆ మాట నువ్వు చెప్పాలా? నా ప్రాణాలన్నీ ఇక్కడే వుంటాయి' అన్నాడు తను బొంగురుగా.

'డబ్బు సంపాదన' అన్న ధ్యేయం మనిషి జీవితాన్ని తినేస్తుంది వ్యాపార వ్యవహారాలు సాలెగూడు లాంటివి. ఆ ఒడు దుడుకులన్నిట్నీ తట్టుకుని ఒకదార్ని పెట్టే



'సార్, ఈ సినిమాలో ఆఖరికి ఎవర్ని చచ్చిపోతారంటారా? ప్రేక్షకులేనని వేరే చెప్పక్కర్లేదు...'

ప్పటికి అదిగో ఇదుగో అంటే ఆర్నెల్లు పట్టింది.

అరుంధతి వుత్తరాలు రాసేది.

ఆ వుత్తరాలు వుషారుగా వుత్సాహంతో వుండేవి.

నువ్వు త్వరగా రా మామయ్యా. నీకో శుభవార్త చెబుతాను' అని వూరించేది.

ఉన్నట్టుండి అరుంధతి వుత్తరాలు ఆగిపోయేయి.

తను కంగారుపడి వ్యవహారాలు తొరగా తెముల్చుకుని వచ్చేశాడు. ఎంతగానో ఎదురు చూసిన తన కళ్ళకి ఎవరూ స్వాగతం చెప్ప టానికి కనపడలేదు అరుంధతికోసం ఢిల్లీ నుంచి ఎన్నో కొని తెచ్చేడు తను. వాటిని అందుకోటానికి అరుంధతి రాలేదు.

ఇంట్లో దిగులుపడిన మొహంతో రాధమ్మ ఎదురయింది.

'అన్నయ్యా!' అని మొహం కప్పుకుని బావురుమంది.

అరుంధతికి జ్వరం. పక్కమీంచి లేవటం లేదు. పెద్ద డాక్టర్లని పిలిపించాడు.

'ఇది మనోవ్యాధి. అమ్మాయి మనస్సు ఏ వవేదనకి గురయింది. అదేదో తెల్సుకోన టానికి ప్రయత్నించండి. తెలుసుకుని ఆ కోరికని తీర్చటం తప్ప మార్గాంతరం లేదు' అన్నారు డాక్టర్లు.

రాధమ్మ బయటపెట్టిందప్పుడు.

'ఎవరో మోహనుట. అమ్మాయి అత నితో తిరుగుతూందని నాకు తెల్సింది. ఇతః రాడుగురించి మన డ్రయివరు ద్వారా విచారించాను. బుద్ధిమంతుడేనట. ఏదో వుద్యోగం చేస్తున్నాడట. పెద్దగా ఆస్తి పాస్తులు లేవట. అతని తల్లిని తండ్రి విడిచిపెట్టేడట అందుకే నాకు నచ్చలేదు. అరుంధతికి చెప్పి చూశాను. కాని నామాట విన్పించుకోలేదు.

ఒకరోజు నేను ఎదురుచూసిన సమయం వచ్చింది అతను అరుంధతికోసం వచ్చాడు. అరుంధతి ఆ సమయంలో ఇంట్లోలేదు.

అతన్నికూర్చోపెట్టి, తీరికగా నాలుగూ కడిగేశాను. 'నీ అంతస్తెంత? అరుంధతి వెంట తిరగటానికి నీ అర్హత ఏమిటి? లక్షలకొద్దీ ఆస్తి వుందనేగా నీ ఆలోచన? అందుకోసమేగా నీ ప్రయత్నం? ఇదుగో చెప్తున్నాను. బుద్ధిగలవాడివయితే ఇప్పటి కయినా జ్ఞానం తెచ్చుకో. నీదార్ని నువ్వు నడిచి నీకు తగిన పిల్లనిచేసుకో. నువ్వు మా అరుంధతికి తగవు. అది చిన్న పిల్ల. ఒకవేళ దాన్ని వలలో వేసుకుందామని ప్రయత్నించినా నీ ఆటలు సాగవు' అంటూ దులిపేశాను.

అతనేదో చెప్పబోయాడు. నేను విన దల్చుకోలేదు. అతని మాటని విన్పించుకో లేదసలు. మొహం ఎర్రగాచేసుకుని వెళ్ళి పోయాడు. పీడా విరగడయిందని సంతో షించాను. ఆ తర్వాత అతను మరి కన పడలేదు.'

మూర్తి మౌనంగా వింటుండిపోయాడు.

'అది జరిగిన మూడోనాటినుంచీ అరుం ధతి ధోరణి మారిపోయింది. అన్నం తినదు. నీళ్ళు తాగదు. గదిలో తలుపేసుకుని వుండి పోయేది. నాకు కంగారేసి బెంబేలెత్తి పోయాను. ఆ తర్వాత మంచం పట్టింది. ఏట్లాంటి మనిషి ఎట్లా అయిపోయిందో! నువ్వు చెప్పన్నయ్యా. ఇందులో నా తప్పే మయినా వుందంటావా?' అని శోకాలు తీసింది రాధమ్మ.

మూర్తికి ఆమె ఓదార్చటానికి మాటలు రాలేదు.

తర్వాత లేడీ డాక్టరు చెప్పింది. అరుం ధతి గర్భవతట!

కారు ఆగింది.

క్లబ్బులో లయిట్లు వెలుగుతున్నాయి. వెనక 'లాంజి'లో హడావుడిగా వుంది.

'హలో! మూర్తిగారూ! సమయానికి వచ్చారు రండి.' కంట్రాక్టరు కాశీపతి ఆహ్వానించాడు.

'మా ఫ్రెండు ఒకాయనకి హైద్రాబాదు ట్రాన్స్ఫరయింది. ఆ సందర్భంగా 'పార్టీ' ఏర్పాటు చేశాము' అంటూ చెయ్యిపట్టు కుని తీసుకువెళ్ళాడు కాశీపతి.

పార్టీ అప్పుడే మొదలయింది. సందడిగా వుంది.

'హలో! మోహన్! వీరు మూర్తిగారు 'బిజినెస్ మన్' లక్షల వ్యాపారం ఈ వూరి ప్రముఖుల్లో ఒకరు. మన క్లబ్బుకి ఆనరరీ ప్రెసిడెంట్. ఇతనేనండి హైదాబాదు ట్రాన్స్ఫరయి వెళ్తున్నది.' పరిచయం చేశాడు కాశీపతి.

నమస్కారాలయేయి.

.అతన్ని పరీక్షగా చూశాడు మూర్తి. ఆ కళ్ళు, ముక్కు, మొహం పరిచితమయినట్లుగావుంది. అతన్ని ఎక్కడో తను ఎరుగును. ఆ నవ్వు తనకి బాగా గుర్తుంది.

పోలిక

జ్ఞాపకం తెచ్చుకోటానికి ప్రయత్నించాడు మూర్తి.

పార్టీ జరుగుతున్నంతసేపూ కుర్చీలో కూర్చుని ఎంతో ప్రయత్నించాడు; గుర్తు తెచ్చుకోటానికి. ఎంత ప్రయత్నించినా ఉపయోగం లేకపోయింది.

పార్టీ అయిపోయింది.

అందరూ వెళ్లిపోతున్నారు.

'నా కారులో డ్రాపుచేస్తాను రండి' కాశీపతి ఆహ్వానించాడు.

'అవసరంలేదు కారులోనే వచ్చాను.' మూర్తి ఆలోచనల్నుంచి బయటపడ్డాడు.

అరుంధతి కలవరించింది రాత్రంతా. కళ్ళలో వత్తులు వేసుకుని మంచం ప్రక్కనే కూర్చుండి పోయాడు మూర్తి. కళ్ళు ఎర్రగా అయి మంటలు పెడుతున్నాయి. స్నానంచేసి మోహన్ ఇంటికెళ్దామని బట్టలు వేసుకున్నాడు.

అద్దంముందు కూర్చుని తలదువ్వుకుంటూండగా చటుక్కున ఒక ఆలోచన మెరిసింది!

రాత్రి క్లబ్బులో గుర్తుకి తెచ్చుకోవటానికి తను చేసిన ప్రయత్నం తలపుకి వచ్చింది 'అతని' ముక్కు, కళ్ళు, మొహం, ఎవరి పోలికలో తెలిసినట్లయి మనసులో ఆనందం తళుక్కున మెరిసింది. అద్దంలో పదేపదే చూసుకుని పోల్చుకున్నాడు.

పార్టీ హడావుడిలో రాత్రి 'అతన్తో' మాట్లాడటం కుదరలేదు.

ఆ మొహంలో రేఖలు, మా పుల్లో పట్టుదల, కళ్ళలో వెలుగు...అంతా... అంతా తన పోలికే!

అయితే 'ఆమె'...శ్యామలేనా?

అదే నిజమయితే ఎంతదృష్టం! మూర్తి గుండెలు ఆనందంగా పురకలు వేశాయ్. ఉత్సాహంగా కిందికి దిగివచ్చాడు.

డ్రయివరు హాలులో అతనికోసం ఎదురు చూస్తూ నిలబడి వున్నాడు.

'అయ్యగారూ!'

'కారు రడీయేనా? తొందరగా వెళ్లాలి.'

'టై' కట్టుకుంటూ అన్నాడు మూర్తి.

'ఈ ఉత్తరం 'వారి'చ్చారయ్యా'

'ఎవరోయ్?'

'పెట్రోలు కొట్టించుకున్నాక, దారే గదా, మోహన్ బాబుగారున్నారేమో చూసి వద్దామని వారింటికి వెళ్ళాను బాబూ!'

'ఉన్నాడా?' ఆత్రుతగా అడిగాడు మూర్తి.

'ఉన్నారయ్యా. తల్లీ కొడుకులు ప్రయాణానికి సిద్ధంగా వున్నారు.

నన్ను చూసి అమ్మగారు పలకరించారు. మోహన్‌బాబుకి బదిలీ అయిందట. వెళ్ళిపోతున్నారట! అమ్మగారు మీ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ ఉత్తరం మీకు ఇమ్మని చెప్పి నాకు ఇచ్చి వెళ్లిపోయారు. స్టేషనుకి కార్లో తీసికెళ్తానని ఎంత చెప్పినా వినలేదు, బాబూ!'

మూర్తి కంగారుగా వుత్తరం చించాడు.

అతని కళ్ళు అక్షరాల వెంట పరుగులు తీశాయ్.

'రాత్రి మిమ్మల్ని.. నేను గుర్తుపట్టాను; మీరే నన్ను గుర్తించలేకపోయారు. నామీద దయలేదు మీకు. అంతా దురదృష్టమనుకుంటున్నాను. మళ్ళీ మిమ్మల్ని కళ్ళారా చూసుకున్నందుకు, ఆ భాగ్యం నాకు కలిగించినందుకు కరుణామయుడయిన భగవంతునికి కృతజ్ఞతతో మొక్కుకున్నాను. ఈ జీవితానికిది చాలు. 'ఆ విషయం'లో మోహన్‌కి ఎన్నోవిధాల చెప్పి చూశాను. బ్రతిమాలాను. కంట తడిపెట్టాను.

అయితే అతడు నా మాట వినిపించుకోలేదు. కావాలని బదిలీ చేయించుకున్నాడట!

ఆ పట్టుదల, మొండితనం చూసి మీరు జ్ఞాపకానికివచ్చారు. మోహన్ మీ కొడుకు. అందుకేనేమో నామాట వాడి వద్దా చెల్లుబాటుకాలేదు. ఒకొక్కప్పుడు ఏమీ చెయ్యలేని నిస్సహాయస్థితి. బహుశా భగవంతుడు ఆడదానికిచ్చిన శాపమేమో! కన్నీళ్ళతో సెలవు తీసుకోవటం తప్ప ఇంకేం చెయ్యగలను? — శ్యామల.'


వణికే గుండెల్ని అదుపులో పెట్టుకుంటూ, చావని ఆశ వెంటాడుతుండగా గబగబా కారెక్కాడు మూర్తి.

కారు స్టేషనువయిపు దూసుకుపోయింది.

ఒగురుస్తూ ప్లాటుఫారం చేరిన మూర్తి అప్పుడే స్టేషను వదిలిపోతున్న రైలుని చూసి నిస్సత్తువగా ఆగిపోయాడు.

మలుపు తిరిగి రైలు అదృశ్యమయింది.

మూర్తి కనులలో నీరు నిండి చెంపల మీదుగా కిందికి జారింది. ●



జరిగిన కథ

లక్ష్మాధికారి గారాల ముద్దుబిడ్డ శశిరేఖ. తండ్రి ఆదరంతో తనతోపాటే మెడిసిన్ చదువుతున్న ప్రసాదును ప్రేమిస్తుంది. యుద్ధరంగంలో సైనికుల చికిత్సకోసం ప్రసాదు వెళ్తాడు. విరహంతో తల్లడిల్లుతున్న శశిరేఖను స్నేహితురాలు వాణి అనునయిస్తుంది. వాణికి శశిరేఖ రహస్యమంతా తెలుసు. అందుకే ఆమెని ఎగతాళి పట్టించింది. రేఖ గురించి ఆలోచించుకుంటూంటే ఆమె పెళ్లిచూపుల తతంగం జ్ఞాపకం వచ్చింది. తలుచుకుని బాధపడ్డాడు ప్రసాద్. రేఖతో తన పెళ్లి నిశ్చయమై పోయిందని తలచుకుని మురిసిపోయాడు. సూర్యం ప్రసాద్ తమ్ముడే. అతన జబ్బుతో తీసుకుంటూ ఆ హాస్పిటల్ లో జాయినయాడు. సూర్యం అన్నగారు దగ్గర లేకపోవడంతో ఎలా చెడిపోయిందీ తలచుకుని బాధపడ్డాడు. తండ్రి ప్రసాద్‌ని పోగొట్టుకున్నాక చాలా బాధపడ్డాడు. తల్లికూడా బుద్ధి తెచ్చుకుంది.

9

కాలం దొర్లిసాగింది. ప్రకృతి నాలుగు వసంతాలను దాటింది. ఏ కొరత... ఎటువంటలోటూ లేకుండా మా జీవితాలు హాయిగా నడవనారంభించాయి. అప్పటికి మా వివాహం జరిగి ఏడెనిమిది సంవత్సరాలైంది...మాకు ఒక్కటే కొరత... సంతానం లేకపోవడం...లక్ష్మి తనకు సంతానం కలగలేదని ఎంతగానో దిగులు పడుతూ ఉండేది. 'క్రితం జన్మలో ఏతల్లీ బిడ్డలను విడబాపానో, ఈ జన్మలో నాకు బిడ్డలు కలగడంలేదని' వాపోతూ ఉండేది. ఎందరుదేవుళ్ళకో మొక్కుకుంది. ఎన్నో వ్రతాలు, నోములు నోచింది. ఫలితం లేక పోయింది.

అనుకోనివిధంగా మా గ్రామానికి ఒక గొప్ప యతీశ్వరులు వేంచేసి మాఊరి దేవాలయంలో బసచేశారు. కొద్దిరోజులలోనే వారి కీర్తి ప్రతిష్ఠలు ఆ చుట్టుప్రక్కలగల గ్రామాలన్నీ ప్రాకిపోయాయి. గొప్ప మహిమగలవారనీ, మహాసేయులనీ, అంతా చెప్పుకున్నారు. అటువంటి అవకాశాలను జారవిడచుకోని లక్ష్మి నన్ను బలవంతపెట్టి అక్కడకి తనవెంట తీసుకు వెళ్ళింది. మేమిద్దరమూ స్వామివారికి పాదపూజ సవ్యంగా చేశాము. మాటల సందర్భంగా లక్ష్మి సంతానభిక్ష వేడింది. అందుకు వారు 'మీరు అన్ని ప్రయత్నాలూ చేసినట్లు మీ మాటలవల్ల తెలిసింది. చివరి ప్రయత్నంగా మీ దంపతు లిద్దరూ తీర్థయాత్రలు సేవించండి. ఆ భగవంతుడు దయామయుడు. మీ కోరిక తప్పక నెరవేరుతుంది. నిరాశపడకు తల్లీ' అని ఆశీర్వదించారు.

సంతోషంతో వారివద్ద శలవు తీసుకొని యింటికి చేరాము—స్వామివారి అదేశానుసారం తీర్థయాత్రలకు చురుకుగా ప్రయత్నాలు చేశాము; కాశీ, గయ, ప్రయాగ, బదరీ, మరియు తిరుపతి, మధుర, రామేశ్వరం, ఇత్యాది ఉత్తర, దక్షిణ యాత్రలు సేవించడానికి నిర్ణయించుకొని మంచిరోజు, మంచి శకునంతో బయలుదేరాము.

దక్షిణయాత్రలన్నీ సేవించుకొని తిరుగుముఖంలో తిరుపతి చేరాము. ఏడుకొండలవాడిని దర్శించి, సేవించి ఒక వారం రోజులు అక్కడే గడపడానికి నిశ్చయించుకున్నాము. అక్కడి ప్రకృతి మమ్మలను ముగ్ధలను చేసింది. చంద్ర వంక లోయలో కూర్చొని చాలా సేపు గడిపేవాళ్ళం. ప్రతిరోజూ శ్రద్ధగా తలంటుస్నానం చేస్తూ, నాతో చేయిస్తూ ఉండేది... మడి బట్టలతో శుచిగా శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శిస్తూ మనసులోని కోరికను ఆ స్వామికి విన్నవిస్తూ ఉండేవాళ్ళం. ఆ విధంగా తీర్థయాత్రలన్నీ సేవించి నిర్మలమైన మనసుతో, యిల్లు చేరాం

ఎన్నోయాత్రలు సేవించాము. ఏయాత్రాస్థల ఫలితమో? ఏదేవుని కరుణో? లక్ష్మి గర్భం దాల్చింది. మా సంతోషం హద్దులు దాటింది. లక్ష్మి ఎందరికో అన్నదానం ... వస్త్రదానం చేసింది. ఆమె సంతోషంకోసం ఆమె కోరికలు తీర్చడంకోసం ఎంతో డబ్బు వెచ్చించాను... నవ మాసాలుమోసి ఆరోగ్యంగా మగబిడ్డను ప్రసవించింది ఆలస్యంగా సంతానం కలగడం...ఆ కలిగిన సంతానం మగబిడ్డ కావడం...మా జన్మ తరించినట్లుగా భావిం

దాము.

ఎంతో వైభవంగా బారసాలను జరిపించాను. ఊరు...ఊరంతా ఆ రోజు వంటలు చేయలేదు. బాబును దేవుడిచ్చిన ప్రసాదంగా భావించి ప్రసాదరావని నామకరణం చేశాము.

లక్ష్మిలో మార్పు వచ్చింది ... ఇప్పుడు ఒక బిడ్డకి తల్లి...క్రొత్త అందాలు పుణికి పుచ్చుకుంది ఆమె ..ఆవిధంగా హాయిగా, ఆనందంతో రెండు సంవత్సరాలు గడిపాము బాబు వేసే తప్పటడుగులు, మాట్లాడే ముద్దుమాటలు మమ్మలను ఆనందపరవశులనుగా చేసేవి. బాబును ఎంతో గారాబంగా సాకుతూ వచ్చాము. తుమ్మినా, దగ్గినా

గూడుచేరిన పక్షులు

భయంతో గాభరాపడిపోయే, వాళ్లం.

బాబుకు మూడు సంవత్సరాలు నిండాయి ...లక్ష్మికి మళ్ళి ఆరోమాసం గర్భం..., ఈసారి ఆడపిల్ల కలగాలని కలలుకన్నాము ...కాని లక్ష్మి రోజు రోజుకీ లోలోపల క్షీణిస్తూ ఉన్నట్లు నాకు అనుమానం కలిగింది. ఈ విషయమే లక్ష్మితో పైకన్నాను.

'మీదంతా అనుమానం ... నాకేమైంది దండీ ..? బాగానే ఉన్నాను. ఏ అనుమానాలూ పెట్టుకోవద్దు ... నిశ్చింతగా ఉండండి.' అని నా మాటలను లెక్కచేయలేదు.

లక్ష్మి అలా అన్నప్పటికీ నాకు మాత్రం అనుమానం బలపడిందే కాని విప్పలి కాలేదు. రాత్రిళ్లు దగ్గుతూ ఉండడం... దగ్గిన తర్వాత కళ్లె ఎక్కువ మోతాదులో పడుతూ ఉండడం జరిగింది. ఇక ఉపేక్షించి లాభం లేదనుకొని లక్ష్మికి చెప్పకుండానే డాక్టరును తీసుకు వచ్చాము. మొదట పరీక్ష చేయించుకోడానికి నిరాకరించింది - తర్వాత బలవంతం మీద ఒప్పుకొని పరీక్ష చేయించుకుంది. డాక్టరు గారు చాలా జాగ్రత్తగా పరీక్షచేశారు



ఆ తర్వాత నన్ను చాటుగాపిలిచి 'రమణయ్యగారూ! ఈమెకు టి. బి. ఎఫెక్టు అయింది. ప్రాథమికావస్థలోనే ఉంది కాబట్టి వెంటనే జాగ్రత్తపడితే తగ్గిపోతుంది. మందులు ... యింజక్షన్సు వ్రాసిస్తాను. నేను ప్రతిరోజూ వచ్చి యింజక్షన్లు యిచ్చి వెడుతుంటాను. కొంతకాలంవరకు ఈ విషయం ఆమెకు తెలియకుండా జాగ్రత్తపడండి. మీరుకూడా అధైర్యపడవద్దు. బాబును తల్లినుండి కొంచెందూరంగా ఉంచడం మంచిది.' అని మందులు···యింజక్షన్లూ వ్రాసిచ్చి వెళ్ళిపోయాడు డాక్టరు.

"ఏమండీ డాక్టరుగారేమన్నారు...?"

"మామూలు దగ్గేననీ, కొన్ని రోజులు జాగ్రత్తగా మందులు వాడితే తేలికగానే తగ్గిపోతుందనీ, ముఖ్యంగా విశ్రాంతి తీసుకోవాలనీ అన్నారు.'

'అలాగా! అవుతే నా చెల్లెల్ని తీసుకు రండి .. ఒక్కర్తెని తెమలలేకుండా ఉన్నాను యింటి పనులతో...నాకు కొంచెం సాయంగా ఉంటుంది.'

వివాహం జరిగిన అంతకాలానికి ఆ మాట మొట్టమొదటిసారిగా విన్నాను; లక్ష్మి నోట. ఎంత పనినైనా విసుగు, బాధ లేకుండా నిర్విరామంగా చేసుకుపోయే లక్ష్మి ఈ మాటను అనడం నాకు ఆశ్చర్యాన్ని కలిగించింది. ఎంతో బాధపడ్డాను. ఆ జబ్బు లక్ష్మిని శారీరకంగా, మానసికంగా ఎంతగా కృంగ తీస్తూ ఉందో నాకు అర్థమైంది. ఆమె కోరికపై చిన్న మరదలిని ఆమెకు తోడుగా ఉండేందుకై తీసుకు వచ్చాను. మాకు బాబు విషయం పెద్ద సమస్యగా తయారైంది. తల్లి నుండి వాడిని దూరంగా ఎలా ఉంచాలి...? ఏమీ తోచక చీకాతో బాధపడుతూ ఉన్న సమయంలో మెరుపులాంటి ఆలోచన తోచింది నాకు. నా చెల్లెలి దగ్గర బాబుకు కొంత చనువు ఉంది. ఆమె అప్పుడప్పుడు వచ్చి వెడుతూ ఉండడం వలన బాబు ఆమెకు చనువయ్యాడు. వెళ్ళి వెంటనే చెల్లెలిని తీసుకు వచ్చాను. పదిరోజుల తర్వాత బాబును ఆమెతో ఆమె యింటికి పంపించాలని ఊహించాను.

నా చెల్లెల్ని తీసుకు వచ్చాను. నా చెల్లెలితో రహస్యంగా బాబును మచ్చిక చేసుకోవలసిందిగా చెప్పాను. అందుకు ఆమె సంతోషంతో ఒప్పుకుంది. ఆమెకూ పిల్లలు లేరు. పని వత్తిడి తగ్గడం, మందులు క్రమం తప్పకుండా వాడడంతో లక్ష్మి ఆరోగ్యం కుదుటపడ నారంభించింది. బాబును నా చెల్లెలు తీసుకు వెళ్ళింది.

గూడుచేరిన పక్షులు

లక్ష్మి ఆరోగ్యం కుదుటపడినట్లే పడి ప్రసూతి రోజులవరకు తిరగబెట్టింది. ఒళ్ళంతా నీరు, దగ్గు...ఆయాసం. మళ్ళీ మంచాన పడింది.

ఒకరోజు నాతో 'ఏమండీ ... బాబును చూడాలని ఉంది. వాడు ఒదినగారి యింటికి వెళ్ళి మననంతా మరిచిపోయినట్టున్నాడు. మీరు వెంటనే బాబును వదినగారిని తీసుకు రండి. నేనిక బ్రతుకుతాననే ఆశ సన్నగిలుతూ ఉంది.'

'అదేమిటి లక్ష్మీ...? అంతగా అధైర్య పడతావేం? డాక్టరుగారు మందులు యింజక్షన్లు యిస్తూనే ఉన్నారు. అదే నయమౌతుంది. ఇదివరకు తగ్గలా...?'

'ఏమోనండీ...నాకు భయంగా ఉంది. బాబు వెళ్ళి చాలా కాలమైంది గూడా! బాబును వదిలిపెట్టి నేను ఎప్పుడూ యింత కాలం ఉండలేదు.'

'సరే! నీవంతగా చెబుతున్నావు కాబట్టి వెంటనే వెళ్ళి తీసుకువస్తాను.' అని మరు రోజే వెళ్ళి బాబును, చెల్లెలు రాజీని తీసుకువచ్చాను.

బాబు రాగానే వాడిని గుండెల కదుము కొని కంటనీరు పెడుతూ 'ఏరా నాన్నా... అత్తయ్య యింటికి వెళ్ళి...మమ్మల నందరినీ మరిచిపోయావేమిటి ?' ముద్దుగా ప్రశ్నించింది.

'లేదమ్మా...? రోజూ నీ దగ్గలకు రావాలని గోల పెడుతున్నాను.'

వచ్చీ రాని మాటలతో ముద్దుగా పలికేడు బాబు —

'మా బాబే! బంగారు కొండే! నన్ను కన్న తండ్రే! మాటలు బాగా నేర్చాడు.' రొమ్ముకు వాడి తలను అదుముకుంటూ ఆనందభాష్పాలు రాల్చింది లక్ష్మి.

ఒకరోజు రాత్రి లక్ష్మికి నొప్పులు ప్రారంభమయ్యాయి...అసలే ఆరోగ్యం సరిగా లేదు...బాధతో విల విలలాడిపోసాగింది.

'మంత్రసాని గదినుండి బయటికి వచ్చి 'అయ్యా రమణయ్యగారూ ... పరిస్థితి ఏ మాత్రం బాగాలేదు. కాన్పు తేలికగా అయ్యే సూచనలు లేవు. త్వరగా వెళ్ళి డాక్టరుగారిని తీసుకురావాలి. ఆలస్యం కాకూడదు...'

పై మాటలని లోపలికి వెళ్ళింది. నాకు కాళ్ళు చేతులు ఆడలేదు. 'భగవంతుడా నానుండి లక్ష్మిని దూరం చేయకు. ఆమె నాకు దూరమైననాడు నా జీవితానికిక చీకటే మిగులుతుంది.' అని మనసులో భగవంతుడ్ని ప్రార్థిస్తూ డాక్టరుకోసం పరుగెత్తాను. ఆ సమయానికి అతను యింటివద్ద లేడు. అప్పటి నా మనోవేదన చెప్పలేనటువంటిది. ఆలస్యం జరుగుతే ఏం ప్రమాదమో? లక్ష్మికి ఎటువంటి ప్రమాదమూ జరుగకుండా చూడవలసిందని ఆ భగవంతుని ప్రార్థిస్తూ డాక్టరుగారి రాకోకసం ఎదురు చూడసాగాను.

నేను వెళ్ళిన తర్వాత ఒకఅరగంటకు హారుగూరినుండి ఎంతో అలసటతో యింటికి వచ్చాడు. రాగానే నన్ను పలకరించి సంగతి తెలుసుకొని 'అలాగే వెడదాం...అరగంటలో తయారై వస్తాను...స్నానం...భోజనం...' అని సమాధానానికి ఎదురు చూడకుండానే లోపలికి వెళ్ళిపోయాడు.

'హే భగవాన్...నీదే భారం...' అని దీర్ఘంగా నిట్టూర్చి కుర్చీలో చేరగిలబడ్డాను. నన్ను అధైర్యం ఆవహించింది. నిరాశ, నిస్పృహలతో కృంగిపోయాను. పాపం...డాక్టరుగారు అరగంటకన్న ముందుగానే తయారైవచ్చారు. కాని నాకు ఆ కొద్దిసమయమే ఎన్నోయుగాలుగా తోచింది. ఇద్దరమూ వేగంగా యింటివైపు బయలుదేరాము.

ఇంటికి చేరేసరికి పరిస్థితి విషమించింది. లక్ష్మికి స్పృహ వస్తూ, పోతూ ఉంది. మేము యిల్లు చేరేసరికి స్పృహ కోల్పోయిఉంది. డాక్టరుగారు లక్ష్మిని పరీక్షించారు. నన్ను ఒకప్రక్కగా పిలిచి 'ఇక లాభంలేదండీ రమణయ్యగారూ...పరిస్థితి చేయి దాటిపోయింది. నా ప్రయత్నంమాత్రం నేను చేస్తాను. నాకైతే ఏమాత్రం ఆశ కనుపించడం లేదు.' నా నెత్తిన పిడుగు పడినట్లైంది.

'డాక్టర్! ఎన్నివేలైనా ఖర్చుపెడతాను.


రోజు కొక చెంచా-
శక్తిని వృద్ధి చేస్తుంది
SYRUP
MINADEX
మంచి కను దృష్టి:
సిరప్ మినాడెక్స్‌లో విటమిన్ ఎ కలదు.
కంటి యొక్క దివ్యమైన దృష్టి కొఱకై
రోజుకు 1 చిన్న చెంచాడు సిరప్
మినాడెక్స్ చాలును.
ఆరోగ్యకరమైన రక్తం:
సిరప్ మినాడెక్స్‌లో ఐరన్ కూడ గలదు.
భారతదేశంలో అత్యధికులు (80%) ఐరన్ లోపించిన
ఆహారం భుజిస్తున్నారు. కావున 1 చిన్న చెంచాడు సిరప్
మినాడెక్స్ అతి త్వరగా ఆ లోపాన్ని నివారించగలుగుతుంది.
దృఢమైన ఎముకలు:
సిరప్ మినాడెక్స్‌లో విటమిన్ డి కూడ గలదు. ప్రతి రోజూ
1 చిన్న చెంచాడు సిరప్ మినాడెక్స్ తీసుకొన్నచో
ఎముకలకు మంచి దృఢత్వమును కలుగజేస్తుంది.
గుర్తుంచుకోండి. రోజూ 1 చిన్న చెంచాడు నారింజ సువాసనగల
మినాడెక్స్ బిడ్డకు మూడంతలు ఆరోగ్యరక్షణ నిస్తుంది.
సిరప్
మినాడెక్స్®
గ్లాక్సో
ఒకే చెంచాలో మూడు గుణములుగల టానిక్
GMGM-4-244 Tel

మీరు చెబితే పట్నం తీసుకువెడతాను. ఏది ఏమైనా నా లక్ష్మి మరణించడానికి వీలు లేదు.'

'ఆవేశపడకండి రమణయ్యగారూ! ఎక్కడికి తీసుకువెళ్ళినా ఈ స్థితిలో లాభం లేదు. తీసుకువెళ్ళడంకూడా సాధ్యపడదు. మీరు అధైర్యపడకండి. మానవ ప్రయత్నానికి లోటు లేకుండా చేద్దాం. ఆ తర్వాత భగవంతుడున్నాడు...మనము అంతకుమించి ఏం చేయగలము?'

అంతలో లోపలినుండి మంత్రసాని బయటికి వచ్చి లక్ష్మికి స్పృహవచ్చినట్లు చెప్పింది. నేను డాక్టరుగారూ లోపలికి వెళ్ళాము.

ఆమె ప్రసవవేదనతో బాధపడుతూ, ఆయాసపడుతూ, 'ఏమండీ...? భగవంతుడు నన్ను పిలుస్తున్నాడు...ఈ మందులు ఆ భగవంతుని పిలుపు నడ్డుకోలేవు. ఇక ఆ ప్రయత్నాలేవీ చేయకండి.' మూలుగుతూ ఎంతో కష్టంమీద అంది. మళ్ళీ స్పృహ తప్పింది ఆమెకు.

డాక్టరుగారు తమ ప్రయత్నాలు ప్రారంభించారు. ఒకగంటతర్వాత స్పృహ వచ్చింది. అందరినీ బయటికివెళ్ళమని కోరింది. నన్ను దగ్గరగా రమ్మని పిలిచింది నేను మంచం మీద కూర్చొని ఆమె తల లోపలికి వేళ్ళు జొప్పించి ఆప్యాయంగాచూస్తూ 'లక్ష్మీ...భయపడకు. డాక్టరుగారు నయమైపోతుందని అంటున్నారు. ధైర్యంగాఉండి భగ

గూడుచేరిన పక్షులు

వంతుని తలుస్తూ ఉండు.' నాకే అసలు ధైర్యం లేనప్పుడు లక్ష్మికి ఏంధైర్యం చెప్పగలను? నాకు కన్నీరు ఆగలేదు. ప్రక్కకు తిరిగి కళ్ళు తుడుచుకున్నాను. ఎంతో కష్టంమీద లేచికూర్చొని నా పాద ధూళి తన నొసట అద్దుకొని హీనస్వరంతో డగ్గుత్తికపడుతూ 'దైవాన్ని స్మరించమంటున్నారు. మీకన్న ప్రత్యక్షదైవం నాకింకెవ్వరు? మీరే నా దైవం...మీరు ఎంతధైర్యం చెప్పినా డాక్టరుగారు ఎంత ప్రయత్నించినా యిక లాభంలేదు. నా పరిస్థితి నాకు క్షుణ్ణంగా అర్థమౌతూ ఉంది. చూడండీ...బాబు...మన బాబును నా చిహ్నంగా మీవద్ద వదిలి వెడుతున్నాను...మీరు మళ్ళీ వివాహం చేసుకోండి...బాబును జాగ్రత్తగా చూడండి...మన బాబు గొప్ప డాక్టరు కావాలి...పది మందిలో పెద్ద పేరు సంపాదించుకోవాలి...నాలాంటి అభాగిను లెంతమందికో వాడు సేవ చేయగలగాలి...పైలోకాలలో ఉండి వాడు రోగులకు చేసే సేవలు చూస్తూ ఆనందించాలి నేను...మళ్ళా చెబుతున్నాను. మీ జీవితం నాపైగల బెంగతో మోడుబారి పోగూడదు ... ఆ విధంగా జరిగితే నా బాబుకు ఏవేళకది అమర్చి పెట్టే వారుండరు. బాబును జాగ్రత్తగా చూస్తానని, వివాహం చేసుకుంటానని నాకు మాటివ్వండి. ఈ రెండే నా తుది కోరికలు'

'అలాగే లక్ష్మీ...నీ కోరిక నేనెప్పుడు కాదన్నాను? బాబును జాగ్రత్తగా చూస్తాను మళ్ళీ వివాహం మాత్రం చేసుకోను. నీతో గడిపిన ఈ జీవితం మరొకరితో గడవదు. నీతో గడిపిన మధుర స్మృతులను గుర్తుకు తెచ్చుకుంటూ శేష జీవితాన్ని పూర్తి చేస్తాను. పునర్వివాహ విషయంలో మాత్రం నన్ను బలవంతం పెట్టవద్దు. మళ్ళీ పెళ్ళి చేసుకుంటే బాబుకు అన్యాయం జరుగుతుందో...ఏమో?'


'అలాగని మీరు వివాహం మానుకుంటారా? మీ వయస్సెంతని...? వివాహం చేసుకొని బాబుని వేయికళ్ళతో కని పెట్టండి...బాబుకోసం మాత్రం మీరు వివాహం మానుకోవద్దు...ఆడదిక్కు లేని సంసారం అతి హీనంగా ఉంటుంది.'

'నీ యిష్టప్రకారమే చేస్తాను...యికనైనా నివిశ్రాంతిగా పడుకో...'

'నాకిక విశ్రాంతికి కొదవేమిటండీ? అంతా విశ్రాంతే!' అని నాచేత పునర్వివాహం జరిపించుకొనేందుకు వాగ్దానం చేయించుకుంది. ఆ క్షణంలో నా కళ్ళు బొట బొట కన్నీరు కార్చాయి.

'మీకు చివరి నమస్కారం చేస్తున్నానండీ! తెలిసో ... తెలియకో మిమ్మల్ని యిబ్బంది పెట్టినా, మీ మనసుకు కష్టం కలిగించే విధంగా ప్రవర్తించినా నన్ను మన్నించండి' ఓంట్లో లేని ఓపిక తెచ్చుకొని సంభాషణను ముగించింది. ఆ విధంగానే నిర్జీవ ప్రతిమలా లక్ష్మి మంచంమీద కూర్చొని ఆమె ముఖంలోకి చూస్తూ గడిపాను. ఆమె కొద్దిగా సేద తీర్చుకొని 'మీరు వెళ్ళి రాజ్యలక్ష్మి వదినను పంపించండి. ఆమెకు కూడా రెండు మాటలు చెప్పి నిశ్చింతగా కళ్ళు మూస్తాను.'

ఆమె చెప్పిన ప్రకారం నేను బయటికి వెళ్ళి రాజీని లోపలికి పంపించాను. ఆమె లోపలికి వెళ్ళి అరగంట తర్వాత వెలుపలికి వచ్చింది. 'వదినె అందరిని లోపలికి పిలుస్తూ ఉంది' అని చెప్పింది. అందరమూ లోపలికి వెళ్ళాము. మా అందరికీ వరుసగా నమస్కరిస్తూ, అందరివద్ద



శలవు తీసుకొని, మమ్మలనందరినీ వదలి పెట్టి కళ్లు మూసింది.

అంతా ఒకేసారి గొల్లుమన్నాం...చివరకు మా జీతగాళ్ళు కూడా కంటికీ, మంటికీ, ఏకధారగా ఏడ్చారు. ఆమె అంత్యక్రియలకు ఊరు ఊరంతా కదిలింది, ఎవరినోట చూసినా 'పుణ్యాత్మురాలు పసుపు కుంకుమలతో భర్త చేతిమీదుగా వెళ్లిపోయింది. అంతటి అదృష్టం .. ఎందరకి కలుగుతుంది?' ఈ విధమైన మాటలే! ఈ మాటలను వింటున్నకొద్దీ నా దుఃఖం ఎక్కువైంది. నా బంధువులంతా వచ్చారు. ఎందరు ఎన్నివిధాలా ఓదార్చినా నా దుఃఖం ఆగలేదు.

పరామర్శలు పూర్తయిన తర్వాత ముఖ్యమైన బంధువులు తప్ప మిగతావారంతా వెళ్లిపోయారు. నా చెల్లెలు రాజీ, నా మామగారు...అత్తగారు...యింకా ఒక రిద్దరు ముఖ్యులుమాత్రం ఉన్నారు. ఖర్మ యిత్యాది కార్యక్రమాలన్నీ సక్రమంగా జరిగిపోయాయి. ఒకరోజు ఆ ఉన్న ముఖ్యమైన బంధువులంతా ఒకదగ్గర కూర్చొని నా సమస్యను చర్చించ నారంభించారు. బాబును నా ఒళ్లో కూర్చోబెట్టుకొని యివన్నీ నాకు పట్టనట్లు ఒకమూల దిగాలుపడి కూర్చున్నాను. ఆ పది పదిహేను రోజులలో బాబు పూర్తిగా చిక్కి సగమయ్యాడు. ఎవరి గొడవల్లో వారు ఉండి వాడి సంగతే ఎవ్వరూ పట్టించుకోలేదు. వాడిని దగ్గరకు తీసుకున్నప్పుడెల్లా లక్ష్మి గుర్తుకువచ్చి మనసంతా వికలా వికలం అవుతూ ఉండేది ఏదో ధ్యాసలో ఉన్న నాకు మామగారి మాటలు వినపడి నా ధ్యాసను అటు మళ్లించాను.

'అమ్మా...! రాజ్యలక్ష్మి...యికముందు కర్తవ్యమేమిటి? అల్లుడుగారు పెద్దగా వయసు మళ్ళినవారు కాదు పైగా పిల్లవాడున్నాడు. మళ్లీ పెళ్లి జరిపించకపోతే వీరిద్దరి ఆలనా పాలనా చూసేదెవ్వరు?'

'నాకూ అలాగే తోస్తుంది మామయ్యగారూ! అన్నయ్యకు పెళ్లి జరిపించాలని వదినె నానుండి మాటతీసుకుందికూడా! మొండికెత్తి వద్దంటే నచ్చజెప్పి ఒప్పించమనికూడా చెప్పింది'

'మరి అన్నయ్య దగ్గర ఈ విషయం కదిలించావా?'

'లేదు...ఎక్కడ విలువిక్కిందని...? అంతా హడావుడేగద! ఈ రోజే కాస్త తెరిపిగా ఉంది...అడుగుదాం...'

ఆ మాటలు విన్న నేను 'అమ్మా...రాజీ! నా లక్ష్మి మరణించి నెలైనా నిండలేదు. అప్పుడే ఈ ఆలోచన లేమిటమ్మా? కొంతకాలం జరగనీ.....యిప్పుడప్పుడే నా పెళ్లి ఆలోచనలు తలపెట్టవద్దు.' బాబుని రాజీకిచ్చి అలా బయటికి వెళ్లాను చీకాకుతో.

మామగారు రెండవ రోజు వెళ్ళిపోయారు ఇక మిగిలింది యింట్లో యిద్దరమే! రాజీ...నేను.

'రాజీ...ఆ రోజు వదిన నీకేం చెప్పిందే?'

'ఏముంటుందన్నయ్యా చెప్పడానికి...? నిన్ను మళ్లీ ఒక యింటివాణ్ణిగా చేయమంది... నీ పెళ్లి జరిగాక అప్పుడప్పుడు బాబు యోగక్షేమాలను తెలుసుకుంటూ ఉండవలసిందని కోరింది ఏమో అన్నయ్యా? వదిన చనిపోయిందంటే నమ్మకం కలగడంలా—! కళ్ళకు కనిపిస్తూ ఉన్నట్లుగానే ఉంది. నీ ఈ పిన్న వయస్సులోనే నీ కుటుంబం యిలా అవుతుందని కలలో కూడా తలచలేదు...నారాత అలా అయ్యింది ...నీవైనా పిల్లా పాపలతో సుఖపడతావను కుంటే నీకీ కష్టం వచ్చిపడింది...'

'రాజీ...! నీకు మాత్రం మీ అత్తవారింట్లో ఎవరున్నారమ్మా? ఒక్క మామ



గూడుచేరినపక్షులు

గారే గదా! రేపే వెళ్లి అన్నీ చక్కబెట్టుకొని వచ్చేసెయ్యి ... ఎలాగూ మీ వ్యవసాయం పనులు...యితర వ్యవహారాలూ నేనే చూస్తున్నాను ...కొంతకాలం మీరిద్దరూ యిక్కడే ఉండండి...'

'అలా ఎంతకాలం జరుగుతుందన్నయ్యా ...? ఎప్పటికైనా నీ యిల్లంటూ నీకు ఏర్పడాలి ... అయినా మామగారేమంటారో?'

'అనడానికేముంటుందమ్మా ...? అక్కడున్నా, యిక్కడున్నా ఒకటే!'

'అది నిజమేననుకో...! ఇంటికి కావలా ఉండాలికద! గొడ్డు...గోదా...అన్నీ యిక్కడికే మార్చాల్సి వస్తుంది.'

'అలాగే మార్చుదాం! అదేమంత శ్రమని? పోనీ నీవిక్కడే ఉండు రేపు నేను మీ ఊరు వెళ్లి మామగారికి నచ్చజెప్పి... అక్కడి వ్యవహారాలన్నీ సరిజేసి వచ్చేస్తాను...నీవేమంటావమ్మా?'

'నీ యిష్టం అన్నయ్యా!'

అనుకున్నట్లుగా రాజీ మామగారిని యింటికి తీసుకు వచ్చాను. అక్కడి వ్యవహారాలన్నీ సరిచేశాను. ఒక బరువు తీరిపోయినందుకు సంతోషించాను సాఫీగా ఒక సంవత్సరం గడిచిపోయింది. బాబుకు నాలుగు సంవత్సరాలు నిండాయి. రాజీకి అనుకోని విధంగా టైఫాయిడ్ జ్వరం వచ్చింది. ఆమెకు జ్వరం తగ్గేంత వరకూ నేనే చేయి కాల్చుకున్నాను. జ్వరం తగ్గిన తర్వాత కూడా చాలా నీరసంగా ఉండడం వల్ల మరి కొంతకాలం బాగా విశ్రాంతి తీసుకోవాలని డాక్టరు సలహా యిచ్చాడు. అప్పుడిక రాజీకి నా పెళ్లి విషయమై వత్తిడి చేసే అవకాశం లభించింది. పోరు పెట్టసాగింది.

'నీకు విశ్రాంతి కొద్దికాలమే కదమ్మా కావలసింది. ఎవరినో ఒకరిని వంటకు కుదుర్చుకుంటే సరిపోయేదానికి నాకిప్పుడు పెళ్లి ఎందుకమ్మా?'

తప్పించుకున్నాను. వంటమనిషిని కుదిర్చాను. ఒకనెల రోజులు వంట వడ్డన బాగానే చేసింది. నా సమస్య తీరిందని సంతోషించాను ... ఆమె మీద నమ్మకం కూడా కుదిరింది. అనుకోకుండా ఒకరోజు తెల్లవారే సరికి రెండొందల రూపాయలు దొంగతనం చేసి పరారైపోయిందా వంటమనిషి. ఎటూ తోచక తలపట్టుకున్నాను. ఒక్కనాటి జ్వరమే ఆరుమాసాల బలాన్ని తీసివేస్తుంది. అటువంటిది 3, 4 వారాలు టైఫాయిడ్ జ్వరంతో బాధపడిన రాజీ అంత త్వరలో కోలుకోదు మరిప్పుడేం చెయ్యాలి? నా పెళ్లి విషయంలో రాజీ వత్తిడి, ఆమె మామగారి వత్తిడి ఎక్కువైంది నేను కూడా బాగా ఆలోచించి అందుకు ఒప్పుకున్నాను. సూర్యకాంతంతో నా పెళ్లి ఎంతో వైభవంగా జరిగిపోయింది. పెళ్లి జరిగిన కొద్దికాలానికే సూర్యకాంతం కాపురానికి వచ్చింది. నాలుగయిదు మాసాలు గడిచాయి. రాజీకి బాగా కులాసా చిక్కింది. నేను ఒకరోజు రాత్రి భోజనం చేసి పడుకోవడానికి వెడుతున్న సమయంలో 'అన్నయ్యా! వదిన కాపురానికి వచ్చింది గద! ఇక మేము మా యింటికి వెడతాము. ఎప్పుడో వెళ్లి ఉండవలసింది. కొత్త కాపురమని ఉండిపోయాను' అంది రాజీ.

'అదేమిటమ్మా ...? అప్పుడే ఏం తొందర? మరొక ఆరుమాసాలుండి వెడుదువు గాని.'

'లేదులే అన్నయ్యా! ఎక్కడ ఉండవలసిన వాళ్ళం అక్కడ ఉండడం మనందరికీ మంచిది.'

నాకు ఆమె మాటలలో బాధ చూచాయగా తోచింది. పదిహేనురోజుల నుండీ కాంతం...రాజీ మాట...మాట పెంచుకుంటున్నారు. దాని పర్యవసానమే యిప్పటి ఈ మాటలై ఉండాలి.

'చూద్దాంలే...!' అని వెళ్లి పడుకున్నాను. నిద్ర పట్టలేదు. సూర్యకాంతం చాలా విచిత్రమైన మనిషి. మనసులో ఏముంటుందో ఎవరికీ తెలియదు...పైకి మాత్రం అందరిమీదా ప్రేమ కనబడుతుంది. బాబుని కూడా ఎంతో ప్రేమతో చూస్తూ ఉంది. కాని ఒక్కొక్కప్పుడు చేసే చేష్టలతో ఆమె అసలు స్వభావం బయటపడుతూ ఉండేది. అయినా చేయగలిగేదేముంది. జీవితాంతం ఆమెతో గడపవలసిందే గద!

(ఇంకా ఉంది)

వారఫలం

11 2 . 1972 శుక్రవారం మొదలు

17 - 2 - 1972 గురువారం వరకు

మేషం: వ్యాపారంలో అనుకూలవార్తలను వింటారు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు—వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు. సంతానానికి సౌఖ్య సంతోషాలు లభిస్తాయి.

వృషభం: కొన్ని వ్యవహారాల్లో ఆందోళన కలుగుతుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి. వారం మధ్యలో వృత్తి వ్యాపారాల్లు బాగుంటాయి. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. అధికారుల వలన జరగ వలసిన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మిథునం: రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయాణాలు ఫలిస్తాయి. వారంమధ్యలో ప్రయోజనం లేని శ్రమ కలుగుతుంది. చేజిక్కిన అవకాశాలు కూడా జారిపోవచ్చును. వారం ఆఖరులో తిరిగి అనుకూల పరిస్థితి యేర్పడుతుంది.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. సంతోష కరమైన వార్తలను వింటారు.

కర్కాటకం: వృత్తిలో శ్రమమీద అనుకూలత లభిస్తుంది ఆడంబరం కోసం వ్యయం చేస్తారు. భాగస్వామ్యంతో కలిసి చేసే వ్యాపారాలు బాగుంటాయి. పోటీ వారితో గౌరవం లభించ గలదు. వారం ఆఖరులో మీ చాలాకు మనుష్యులే మిమ్మల్ని వ్యతిరేకిస్తారు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుండదు. దైవ కార్యాలు నెరవేరతాయి.

సింహం: వ్యాపారంలో మీ ప్రయత్నాలు ఫలిస్తాయి. నూతన విషయాలను తెల్సుకొంటారు. రాజకీయ వ్యవహారాల్లో శ్రమ కలుగుతుంది. పోటీ వారితో వాద ప్రతివాదాలు తగవు. వారం ఆఖరులో మీ ఆలోచనలు లాభదాయకంగా ఉంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగుంటాయి. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.

కన్య: మీ మంచితనమే మీకు యిబ్బంది కలిగిస్తుంది. పోటీ వారిలో గౌరవం లభిస్తుంది. విద్యావైజ్ఞానిక రంగాలో ఎక్కువ రాణిస్తుంది. వృత్తిలో ఆదాయం పెరుగుతుంది. వారం ఆఖరులో మీరు అనుకొనేది ఒకటి జరిగేది మరొకటి కావచ్చును.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలోచనలు చేస్తారు.

తుల: వ్యాపార విస్తరణ ప్రయత్నాలు బాగుంటాయి. మిత్రులకు సహాయం చేస్తారు. ఉద్యోగంలో గౌరవం బాగుంటుంది. ఆర్థిక వ్యవహారాల్లో మొగమాటాలు తగవు. నూతన వ్యవహారాలు లాభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు—సంతోష కరమైన వార్తలను వింటారు. పుణ్యకార్యాలు చేస్తారు.

వృశ్చికం: వృత్తిలో ముఖ్యమైన వ్యక్తులను కల్సుకొంటారు. ప్రయాణాలోచనలు చేస్తారు. రాజకీయ వ్యవహారాలు బాగుంటాయి. వ్యాపారంలో పోటీవారి పోటీ తగ్గుతుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాల్లోను ఫలితం సామాన్యంగా ఉంటుంది.

స్త్రీలకు—ఆరోగ్యం బాగుంటుంది. శుభకార్యాల విషయంలో అనుకూలత లభిస్తుంది.

ధనుస్సు: అన్ని వ్యవహారాలు అనుకొన్నట్లుగా నెరవేరతాయి. ప్రయాణాలు ఫలిస్తాయి. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. ప్రయోజనం గల పరిచయాలు యేర్పడతాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి.

స్త్రీలకు— కుటుంబ వ్యవహారాలు బాగా ఉంటాయి. బంధుమిత్రులను కల్సుకొంటారు.

మకరం: లాభం రావలసిన వ్యవహారాల్లోనే నష్టం రావచ్చును. ఉద్యోగంలో కార్యభారం పెరుగుతుంది. వారం మధ్యలో వ్యాపారంలో ఆదాయం పెరుగుతుంది. ఉద్యోగంలో గౌరవం బాగా ఉంటుంది. మీ ఆలోచనలు ప్రయోజనకరంగా ఉంటాయి.

స్త్రీలకు— ఆరోగ్యం బాగా ఉండదు. వినోద కాలక్షేపాల్లో పాల్గొంటారు.


కుంభం వృత్తిలో నూతనావకాశాలు లాభిస్తాయి. సాహసముతో కూడిన వ్యవహారాలు బాగుంటాయి. వారం మధ్యలో ప్రయాణాల్లో శ్రమ కలుగుతుంది. వ్యాపారంలో ప్రయాస అధికంగా ఉంటుంది. వారం ఆఖరులో అన్ని వ్యవహారాలు తిరిగి బాగుంటాయి.

స్త్రీలకు—కుటుంబ వ్యవహారాల్లో అధిక వ్యయం జరుగుతుంది. నూతన విషయాలను తెల్సు కొంటారు.

మీనం: వ్యాపారంలో ప్రయోజనం గల సంభాషణలను జరుప గలరు. సజ్జన సాంగత్యం లభిస్తుంది. రావలసిన డబ్బు సమయానికి అందుతుంది. విద్యావైజ్ఞానిక రంగాల్లో ఖ్యాతి లభిస్తుంది. వారం ఆఖరులో మీరు శ్రమ పడినా ప్రయోజనం ఉండదు.

స్త్రీలకు— ఆరోగ్యం బాగుంటుంది. ప్రయాణాలు వాయిదా పడతాయి.

—మహేష్ ●





గాలివానలో రెండ్రోజుల రైలుప్రయాణం

కె.వి.యస్.శర్మ

బెజవాడ ప్లాట్‌ఫారంమీద సర్కారు ఎక్స్‌ప్రెస్‌కోసం మా కుటుంబం నిలబడ్డాం. అది 1969 వ సంవత్సరం. దీపావళికింకా నాలుగురోజులుంది. బెజవాడలో ఓ పత్రికా సంపాదకుడు దీపావళి వెళ్ళగానే నా కచ్చున్న డబ్బు పంపిస్తానని మాటివ్వడంవల్ల (ముఖ్యంగా అది నిలబెట్టుకోకపోడంవల్ల) ఆ విషయం గుర్తుంది. ఆరోజు నవంబరు 4వ తేదీ అనుకుంటాను. నాకు సరిగ్గా గుర్తులేదు. బెంగళూరు నుంచి క్రితంరోజు బెజవాడ వచ్చాం. ప్రస్తుతం తణుకువెళ్తున్నాం. అక్కడనుంచి దీపావళికి మా వూరు విశాఖపట్నం వెళ్ళాలి. ఇది నిజమైన కారణం. కాని ఆంధ్రా యూనివర్సిటీవాళ్ళు ఇంటర్‌వ్యూకి పిలవటం అనే సాకు అందరికీను చెప్పాను. ఆ ఉద్యోగం నాకెల్లాగో రాదు. ఆ ఉద్యోగం కోసం అక్కడ చాలామంది పడిగాపులుపడివున్న అనుభజ్ఞులు, శక్తివంతులువున్నారు. అయినా ఇంటర్‌వ్యూకి రైలు ఖర్చులివ్వక్కరలేదు కనుక అందర్నీ పిలవటం ఒక లాంఛనం, నాకు మంచిరోజు చూసుకుని ప్రయాణం చెయ్యటంమీద నమ్మకం లేకపోయినా, వెళ్తున్నది ఇంటర్‌వ్యూకి కనుక మంచిరోజు చూసుకునే బెంగుళూరులో బయల్దేరాను. (నాకు దేముడంటే నమ్మకం లేకపోయినా ముఖ్యమైన పనులున్న రోజున దేముడికి దీపం పెడతాను!) అయినా గాలివానలో చిక్కుకున్నాను. ఎల్లాగో రైలు చార్జీలు పెట్టుకుని విశాఖపట్నం దాకా వెళ్తున్నప్పుడు దార్లో బెజవాడలో మా తోడల్లుడిని, తణుకులో మా బావమరిదిని చూసి వెళ్దామనుకున్నాం. సామాన్యదు

భారతదేశంలో రైలుఖర్చులు మాటిమాటికి పెట్టుకోలేడు కదా! అందుకని, బయల్దేరినప్పుడే నలుగురిని చూడాలన్న కోరిక తప్పించి దీపావళి ముందు అత్తవారి వూరు వెళ్లి బట్టలుపెట్టించుకుందామన్న దురుద్దేశంలేదు, ఈ ప్రయాణంలో.

బెజవాడ రేడియో కేంద్రం, అప్పటికే తుఫాను ఆరోజు కోస్తా ఆంధ్రప్రాంతానికి కొట్టవచ్చునని ఏడుగంటల వార్తలలో ప్రకటించింది. అయితే నేను తప్పకుండా రోజు వాతావరణ వివరాలు రేడియోలో విన్నా నాకు వాటిమీద నమ్మకంలేదు. అందుకని ఆరోజు తణుకు ప్రయాణం పెట్టుకున్నాను. ఎనిమిదింటికి రావాల్సిన రైలు తొమ్మిదైనా రాలేదు. ఆకాశంలో తెల్లని మేఘాలమధ్య నలుపు అక్కడక్కడ తెల్లని పత్తిలో నల్లని గింజలలాగ కనిపించటం మొదలుపెట్టింది. ఆగాగి చిన్న చినుకులు పడుతున్నాయి. వాన వచ్చేముందు మామూలుగావుండే ఉక్క మొదలైంది. నాకు కొంపలంటుకు పోతున్నట్టు, టైము లేనట్టు హడావిడిపడే వాళ్ళంటే జాలి. నిదానంగా సాఫీగా నడిచే జీవితమంటే ఇష్టం. కాని రైళ్ళ ఆలస్యం అయినా, వస్తామన్న మనుషులు చెప్పిన టైముకి రాకపోయినా నాలో అసహనం అడ్డంలేకుండా పోతుంది. నా విసుగునుంచి దాక్కోటానికి ప్లాట్‌ఫారమ్‌మీద తల్లో పేలు చూసుకుంటున్న లంబాడిజనంమీదకి దృష్టి మరల్చాను. నాకు మానవ నాగరకతకు దూరంగా బతుకుతున్నందుకు వాళ్ళమీద జాలి కలిగింది. అల్లా అని మనం అలవరుచుకున్న శుష్కనాగరకతమీద నాకు గౌరవంలేదు. నా ద్వంద ప్రకృతి నాకే ఆశ్చర్యం కలిగిస్తుంది

పది గంటల ప్రాంతంలో దూరంగా సర్కారెక్స్‌ప్రెస్ కూత కూసింది. నేను శత్రువు మీదకి వురకటానికి సిద్ధంగావున్న వీరసైనికుడిలాగా అప్రమత్తతో నిలబడ్డాను రైలు రాగానే స్లీపరు కోచిలో సీట్లు సంపాదించాలి తెలుగుదేశం సంపన్నమనటంచేతో ఏమో కాని రైళ్లలో చోటుండదు. నూరు మైళ్లయినా, ప్రయాణం మామూలు మూడో తరగతి పెట్టెలో చేస్తే !వళ్లు విరిగిపోతుంది. సీటుకి పావలా డబ్బులు పారేస్తే స్లీపరు కోచిలో సుఖంగా ప్రయాణం చేయవచ్చు. తెలుగువాడి మాటల్లో ఈ డబ్బులు పారెయ్యటం అనే మాట చాలాసార్లు వినిపిస్తుంది. నాకూ అదే అలవాటు.

రైలాగటమే తడువు నేను హడావిడిగా రెండు అరల నిద్రపెట్టెవైపు పరిగెత్తటం మొదలుపెట్టాను నా వెంట మా అరటిక్కెట్లు శారద, పద్మ పరిగెత్తాయి. వాళ్ళని వాళ్ళమ్మ దగ్గర వదిలేసి, ఆ అరక్షణంలో పిల్లల్నల్లా వదలద్దని తన్ని విసుక్కుని, తిరిగి పరిగెత్తుకు వెళ్ళి టి సి. మీద కెగబడ్డాను. 'అయ్యలారా! నాక్కాస్త గాలాడనిస్తే, నేను మీ అందరికి సీట్లు చూపిస్తాను. ఉక్కపోసి చస్తున్నాను. పైగా నా ప్రాణానికి ముతకగుడ్డలోటి' అని టి. సి. బతిమాలుపు, విసుగు సమపాళ్ళలో కలిపి అరిచాడు. దేముడున్నాడు, (లేడు!) అన్నప్పుడు ఏ విధంగా ఏకవచనం వాడుతామో అల్లాగే టి. సి., డ్రైవరు, స్టేషన్‌మాస్టరు మొదలైన సర్వనామాలకి కూడా వాడుతామేగాని అగౌరవంచేత కాదని గుర్తించమని ప్రార్థన.

ఇంతకు టి. సి. మా వాటాకి మూడు సీట్లిచ్చాడు. నలుగురు మనుషులం మూడు సీట్లలో సర్దుకు కూర్చోవాలి. నిజానికి అది రూల్సుకు వ్యతిరేకం. కాని మేము ఇబ్బంది పడకూడదనే సదుద్దేశంతో టి. సి. మమ్మల్నెక్కనిచ్చాడు. అందుచేత నాకాక్షణంలో టి. సి. దేముడిలా కనిపించాడు. నామటుక్కి నేను మాత్రం రూల్సు ప్రకారం పోతాను. ఎవరికైనా విద్యార్థులకి మార్కులు తక్కువైతే ఫస్టే కలసను. కూలీ సామాను రైలెక్కించి కూలీ తీసుకుని వెళ్ళిపోయాడు. మాకు పెద్ద సామాను లేదు గాని, ఆ కాస్త సామాను పెట్టుకునే చోటు రైల్లో లేదు. ప్రతి ప్రయాణికుడు తను బయల్దేరినచోటులో చవగ్గా దొరికే వస్తువులు, వెళ్ళేచోట దొరకనివి శక్తి కొద్దీ కొని తీసుకువెళ్తా వుంటాడు. అందుకని రైల్లో చోటుండదు. కూలీలతో పేచీ. అందుకే నాకిల్లాంటి విష్యంలేదు. కాని మా వదినగారికి శీకాయి తీసుకు వెళ్ళకపోతే బావుండదని బెంగుళూరునుంచి శీకాయి తెచ్చి బెజవాడలో దింపాను. అక్కడ మా నాన్నగారికిష్టం అని మిరపపళ్ళు, గోంగూర వో బుట్టెడు కొన్నాను. మా బావమరిదికి బెంగుళూరునుంచి తీసుకెళ్తున్న ఇంగ్లీషుకూరల బుట్ట వుండనే వుంది. అందుకని సీట్లకింద ఇమడని ఈ బుట్టలు రెండూ కూర్చున్నవాళ్ళ కాళ్ళ దగ్గర సర్దేశాను.

బెజవాడనుంచి రైలిష్టం లేనట్టు నెమ్మదిగా ఈడ్చుకుంటూ కదిలింది. పెట్టెలో నేను, నా కుటుంబం స్థిమితంగా సర్దుకు కూర్చున్నాక రైల్లో అందరివేపు దృష్టి సారించాను. ఆరోజు ప్రయాణం చేసిన వాళ్ళ పేర్లు నాకు నిజంగా గుర్తులేవు. అందుకని వాళ్ళందరికి నాకు నచ్చిన పేర్లు పెడుతున్నాను. వాళ్ళలో ఎవరైనా ఇది చదివే అదృష్టం ఈ రచనకి పడితే నన్ను క్షమిస్తారని నమ్ముతున్నాను. ఇంతకూ మా పక్కసీట్లల్లో రామారావు, అతని భార్యా, రెండేళ్ళ పిల్లాడు వున్నారు. వాళ్ళ కళ్ళల్లో చేతల్లో ఒకరిపట్ల ఇంకొకళ్ళ అభిమానాలు కొట్టొచ్చినట్టు కన్పిస్తున్నాయి. వాళ్లు భీమవరం వెళ్తున్నారు. ఎదురుసీట్లలో గుంటూరు మెడికల్ కాలేజీ అమ్మాయిలు శాంత,సుబ్బలక్ష్మి, రాణి కూర్చునివున్నారు. శాంత పరమశాంతంగా పొడుగ్గా కనిపించింది. సుబ్బలక్ష్మి బొద్దుగా అమాయకంగా కనిపించింది రాణి సన్నగా పొట్టిగా చలాకీగా కనిపించింది. రాణి ఆకివీడు వెళ్తోంది, శాంత రాజమండ్రి, సుబ్బలక్ష్మి కాకినాడ వెళ్ళాలి. బహుశ వాళ్లీపాటికి డాక్టర్లయివుంటారు. వాళ్ళ మాటల్లో స్టూడెంటు ఎన్నికలు, స్ట్రైకులు, అబ్బాయిలు ఆడపిల్లలపట్ల చూపించే శ్రద్ధాసక్తులు, దొర్లిపోతున్నాయి. ఆ మాటల్లో ఆ శ్రద్ధాసక్తులు అవతలి వాళ్ళు చూపిస్తున్నందుకు గర్వం, 'ఎందుకు చూపిస్తున్నారో!' అని తెలియనట్టు ధ్వనించగల ఆడపిల్లలకి సహజమైన గడుసుతనం వున్నాయి ఇంతకు వాళ్ళ కాలేజీ స్ట్రైకువల్ల కాబోలు మూసేసారని అన్నారు. విద్యార్థులు స్ట్రైకు చెయ్యటానికి కారణాలు ఏవైనావుండొచ్చు. (ప్రిన్సిపాలు మనవడికి బారసాలైనప్పుడు. పేరుపెట్టడం విషయంలో విద్యార్థుల్ని సంప్రదించలేదన్న కారణాలలాంటివి) నేను విశాఖపట్నంలో ఎ. వి. యన్. కాలేజీలో చదువుకునే రోజుల్లో నాకో సెక్రటరీ పదవు

ఈసారి పరిగెత్తుకొచ్చి 'లాస్ట్యరీపాటికి మూడు స్ట్రైకులు జరిగాయి. మనం వెంటనే స్ట్రైకు చేయించకపోతే పరువు దక్కదని' తేల్చాడు. మరో పావుగంటలో గోవాగురించి విశాఖపట్నంలో మేము స్ట్రైకుచేశాం, గోవాదాకావెళ్లి పోట్లాడే ఓపిక లేక.

రైలు గుడివాడలో ఆగింది. మబ్బులు దట్టంగా కమ్ముకున్నాయి. చినుకులు పడటం జోరైంది. రామారావు 'కాఫీ తేనా?' అని భార్య నడిగాడు. తెమ్మంది. ఇద్దరు తెల్లపాంటూ తెల్లచొక్కా అబ్బాయిలు ఎదురుసీట్లోవున్న ఆడపిల్లల్ని కాఫీ కావాలా అని అడిగారు. వీళ్లు వద్దన్నారు. నేను మా ఆవిడని అడిగాను. 'కాఫీ తాగుతావా?' అని. తనకి రైలుస్టేషన్ల కాఫీ తాగటం ఆముదం తాగటంతో సమానమన్న అభిప్రాయం వుంది. అందుకని వద్దంది. నేను ఖరగ్‌పూర్ మెస్సులో ఏడాది భోంచేసాను అందుకని సర్వభక్షకుడిని కాఫీకోసం కిందకి దిగాను. కాఫీ తాగాక జామపళ్లు కనిపిస్తే కొన్నాను. ఆ పళ్లూ, బెంగుళూరునుంచి వస్తుంటే స్నేహితులు పిల్లలకి కొన్న బిస్కెట్లూ, ఆ రాత్రికి భోజనాలవుతాయని అప్పుడనుకోలేదు కొన్నప్పుడు కేవలం తెలుగు జామకాయలమీద ప్రేమకొద్దీ కొన్నాను బెంగుళూరులో జామకాయలు లేకకాదు. మన జామకాయల రుచి వేరు! ఆ తేడా 'మన'లో వుంది. జామకాయలు కొని రైలెక్కాను. అప్పటికి తెల్లచొక్కా తెల్లలాగూల అబ్బాయిలు కాఫీలు తీసుకొచ్చి 'తెచ్చేసాం కదా! తీసుకోండి!' అంటూ ఆడపిల్లల చేతుల్లో కాఫీగ్లాసులు పెట్టేసి వాళ్లసీట్లదగ్గిర కెళ్లిపోయారు. వాళ్ళవలా వెళ్ళనిచ్చి 'మొన్న ఎలక్షన్లో ఓట్లేసినదగ్గరనుంచి వీళ్లకి మనం అంటే శ్రద్ధ పెరిగిపోయింది' అంటూ నవ్వుకున్నారు అది హేళన కాదు అవతల వాళ్ళు తామంటే శ్రద్ధ చూపిస్తున్నారు అనేదానివల్ల కలిగిన గర్వంవల్ల జనించిన ఆనందం. చూడ్డానికి రెండు ఒక్కలా వుంటాయి. నాకు మనుషులను ఎనలైజ్ చేయడం సరదా! అందుకనే నాకు స్నేహితుడనేవాడు మిగలకుండా పోతూవుంటాడు! అయితే ఈ సరదావల్లే సుదీర్ఘ ప్రయాణాలు బోరు కొట్టవు, తగినంత మేత

గాలివానలో...

మెదడుకు లభిస్తుంది. ఏ అమ్మాయైనా 'ఈ అబ్బాయి నా వెంట పడుతున్నాడెందుకు!' అని జనాంతికంగా విసుక్కున్నదంటే 'ఓహో జనులారా! ఇతగాడు నా వెంట పడుతున్నాడు. గుర్తించండి! ఇతనికి చాలా మంచి అభిరుచి వుంద'ని అర్థం అని నా అభిప్రాయం.

రైలు గుడివాడ వదిలేసరికి జడివాన మొదలైంది. కిటికీలోంచి బయటికి చూస్తే వాన తప్పించి ప్రపంచం కన్పించలేదు. ఉన్నట్టుండి రైల్లో 'గాలివాన అంటగా' అందో ఆడగొంతు. అందరి గుండెల్లో రైళ్ళు పరిగెత్తాయి. 'ఈ వానలో మావాళ్ళు బండి తీసుకుని స్టేషన్‌కి రాకపోతే మా వూరెళ్ళటం ఎల్లా?' అని బయటికి ఆలోచించి రాణి భయంగా నవ్వింది. ఆ నవ్వు నాకు మా స్నేహితుడు రావును గుర్తుకు తెచ్చింది. అందుకని 'మీకు ఫలానా రావు చుట్టమా?' అని అడిగాను. మా ఆవిడ కళ్ళతో వురిమింది. అల్లాంటి సంభాషణ ఆడపిల్లలతో పరిచయం చేసుకోడానికి నే వాడే చిట్కా అని తన అభిప్రాయం. ఆ మాటే పెద్దన అన్నాడంటుంది నేను నిజానికి అల్లాంటి చిట్కాలు వాడనని కాదు కాని ఆ రోజు వాడలేదు. రాణిది కూడ మా ఆవిడ అభిప్రాయమే అనుకుంటాను. 'నా కెవరూ ఏమీ అవరన్న' ధోరణిలో జవాబిచ్చింది. మనదేశంలో ఆడవాళ్లు ఆడవాళ్లమని, మగవాళ్ళు మగవాళ్ళమని ప్రతిక్షణం గుర్తుంచుకుంటారు. మన సంఘం ఇటీవలి శతాబ్దాలలో అల్లా తయారైంది. ఇప్పుడు మనం అవలంబిస్తున్న కట్టుబాట్లను అలనాటి ఆర్యులు పాటించలేదన్న విషయం మనలో చాలామందికి తెలియదు. మనం సనాతనం అనుకునేదాని వేళ్లు కొద్ది శతాబ్దాల క్రితానికి మాత్రమే వెళ్తాయి!

[illegible] జేరేసరికి పన్నెండు గంటలైంది. వాన కుండపోతగా కురుస్తోంది. పెద్ద పెద్ద చెట్లు ఊగుతున్నాయి. గాలి వత్తిడికి పెద్ద పెద్ద భవనాలే ఊగుతున్నాయి అని ఇంగ్లండులో ఇంజినీర్లు హడావిడి పడుతున్నప్పుడు చెట్లెంత! అని అనిపించింది. తనకోసం వచ్చేవారిని సులభంగా పట్టుకోడంకోసం రాణి తనవైపు కిటికీ తెరిచింది. తెరిచిన తలుపులోంచి వాన, చలి పెట్టెలోకి ప్రవేశించాయి. రైలు పొడుగునా 'అమ్మాయి! అమ్మాయి!' అంటూ ఎవరో కేకపెడుతూ పరిగెత్తుతున్నారు. ఆ కంఠం గుర్తుపట్టి 'ఇక్కడ! ఇక్కడ' అంటూ రాణి వాన హోరులో అవతలిమనిషికి వినిపించేలా కేక పెట్టింది. ఆ వెతుక్కుంటూ వచ్చిన మనిషి కిటికీలోంచి సామానందుకున్నాడు. రాణి 'దారి బావుందా' అని అడిగింది. ఆయన 'ఏరు పొంగింది. నువ్వు ముందర దిగు' అంటూ వానలో తడుస్తూ తొందర పెట్టాడు. రాణి దిగింది. దూరంగా షెడ్డులో మోకాళ్ళపైకి గోచి పోసి చీర కట్టిన ఆడమనిషి, వెనక్కి వాల్చిన రెండెడ్ల బండి, ప్రపంచాన్ని నిర్లిప్తంగా గమనిస్తున్నట్టు నిలబడ్డ రెండెద్దులు పడుతున్న వానకి చెప్పని వ్యాఖ్యానంలా కనిపిస్తున్నాయి. బహుశ, రైలు తణుకు జేరేసరికి వాన తగ్గొచ్చు రైలు ఆ రోజు తణుకు జేరదని నాకు అప్పుడనిపించలేదు.

రైలు ఆకివీడులో చాలా సేపు ఆగిపోయింది. ఆ స్టేషన్లో రైలాగినంతసేపు కిటికీలోంచి కనిపిస్తున్న దృశ్యం మారలేదు. రాణి ఆ రోజు వాళ్ళ వూరు చేరిందో లేదో నాకు తెలియదు. రైలు కదిలేవరకు దూరంగా రాణి కనిపిస్తూనేవుంది. ఆ భయంకరమైన వానలో నెమ్మదిగా రైలుని ఈడ్చి వుండి చేర్చాడు డ్రైవరు అప్పటికి సాయంత్రం నాలుగుగంటలైంది. పొద్దున్న ఆరున్నరకి బెజవాడలో తిన్న ఇడ్లీలు ఎప్పుడో అరిగిపోయాయి. 'పిల్లలాకలేస్తోం దంటే బిస్కెట్లు పెట్టాం. రామారావు వాళ్ళ పిల్లాడికీ పెట్టాం. రైలు కదిలే సూచనలులేవు. అందుకని 'ఉండినుంచి భీమవరం నాలుగుమైళ్లేకదా! దిగి జట్కాలో వెళ్తారా!' అని రామారావు నడిగాను. ఆయన జవాబు చెప్పేలోపల దూరంగా రోడ్డుమీద జట్కా గాలికి తిరగబడింది. రామారావు జవాబు చెప్పాల్సిన పనిలేకపోయింది.

అయిదుగంటలకి కూడా రైలు కదల లేదు వాన తగ్గలేదు. గాలి హెచ్చింది. పెద్ద పెద్ద చెట్లు వేళ్లతోసహా పెల్లగింపబడుతున్నాయి, విరిగిన పెద్దకొమ్మలు

రెండూ వచ్చి మా కిటికీదగ్గర పడ్డాయి. అవి ఆ గాజు కిటికిమీదపడివుంటే...! అందుకనే ఇనప రెక్కలు దింపాం. 'ఈ లెక్కన కాకినాడ వెళ్లేసరికి రెండో మూడో అవుతుందేమో!' అని సుబ్బలక్ష్మి బెంగపెట్టుకుంది. 'మరి నా మాటేమిటి? నాకోసం ఎవరూ రైలుకికూడా రారు. నేనివాళ బయల్దేరినట్టు మా వాళ్లకి తెలియదు. రాజమండ్రి రైలుస్టేషన్‌లో ఆడవాళ్లు ఒంటరిగా జాగారం చెయ్యటమంటే నీకేమన్నా అయిడియా వుందా?' అని అడిగింది శాంత. రైళ్లు సకాలంలో జేరకపోతే ఒంటరిగా ప్రయాణంచేసే ఆడవాళ్ళ భయాలు నాకారోజు బాగా అర్ధమయ్యాయి. సుబ్బలక్ష్మి అయిదునిముషాలకోసారి బెంగ దాచుకోకుండా బయటికి చూపిస్తూనే వుంది. శాంత తప్పిచూసి ధైర్యం తెచ్చుకోమని పెద్దరికం మీదేసుకుని అంటూనే వుంది. 'కాకినాడ వెళ్ళేసరికి నిజంగా ఆలస్యం అయ్యేటట్టేవుంది' అని మొదట్లో సుబ్బలక్ష్మిని నేను ఆటలు పట్టించినా, చివరికి అందులోని నిజమైన బెంగ భయం అర్థమయ్యాక సిగ్గుపడ్డాను. దయ్యాల గురించి భయపడే వాళ్ళదగ్గర దయ్యాలకబుర్లు, దేముళ్ళకి, బాబాలకి భయపడే వారిదగ్గర నాస్తికత్వపు కబుర్లు చెప్పటం నాకు సరదా! వీటి విషయంలోకూడా నిజంగా భయపడ్డ వాళ్ళు కన్పించినప్పుడు అల్లా మాట్లాడి, ఆ తరువాత అల్లా మాట్లాడినందుకు సిగ్గుపడ్డానేమో!

ఆరుగంటలయినా సిగ్నల్ వాలలేదు. రైలు కదలలేదు. చీకట్లు ముసురుకున్నాయి. కొద్దికొద్దిగా రైలు ఊగటం మొదలైంది. చీకటిలాంటి భయం మా అందరి మనస్సుల్లో విస్తరించటం మొదలైంది. రామారావు లేచి లైటు వెయ్యబోయాడు. లైటు వెలగలేదు. పక్క సొరుగులో ముసలావిడ భయంతో సన్నని ఏడుపు సాగించింది 'భయంలేదు' అని భయపడ్డవాళ్ళే ఆవిడకు అభయం ఇస్తున్నారు. దీంతో బేజారై 'ఈ జన్మలో కాకినాడ వెళ్ళను' అంది సుబ్బలక్ష్మి. 'మేమందరం ఇళ్లు చేరితే నువ్వు చేరతావు' అంది శాంత. శారద, పద్మ వొకలన్నారు. మా ఆవిడ జామకాయలు ఎక్కడ పెట్టిందో ఆ చీకట్లో కనిపించలేదు. 'నాన్నగారూ! లైటు బాగుచెయ్యరా?' అని మా పిల్లలు నన్నడిగారు. నేను శని ఆదివారాలలో స్కూటర్‌తోను, అత్తవారింట్లో కాలక్షేపంకోసం పాడైన ఫ్యాన్లతోను, కుస్తీపట్టడం వాళ్లు చాలాసార్లు చూసి వుండటంచేత, వాళ్ళకి నా ఇంజినీరింగ్ స్కిల్ మీద చాలా నమ్మకం. వాళ్ళకి కుస్తీపట్టడానికి బాగు చెయ్యటానికి గల తేడా తెలియదు. మానవ ప్రయత్నం చేయడంకోసం లేచాను. నా దగ్గర స్క్రూడ్రైవరన్నా లేదు అందుకని మీసాల కత్తిరతీసి స్విచ్‌బోర్డు విప్పాను. నా తిప్పలు చూసిన మధ్యవయస్కుడొకాయన టార్చిలైటు వేసాడు లైటుతాలుకూ లైవ్‌వైరు కన్పించలేదు. ఫాన్ వేసి చూసాను. ఫాన్ తిరిగింది. కత్తిరతో ఫాన్ స్విచ్‌ని లైటు స్విచ్‌ని కలిపాను. లైటు వెలిగింది. ప్రజలమ్మయ్యన్నారు. కాని ఆ కత్తిర ఎంతసేపలా పట్టుకుని నిలబడగలను! ఎదురుసీటమ్మాయిలు తలపిన్నులిచ్చారు. అవి టెన్షన్‌కి ఎగిరిపోయాయి. రామారావు తన పెట్టెకి కట్టిన తీగముక్క తెంపి ఇచ్చాడు. దాన్ని జాగ్రత్తగా ముడేసాను. లైటు ఆరకుండా వెలిగింది! అందుకనే ఇప్పుడెప్పుడు ప్రయాణం చేయాల్సివచ్చినా పటకారు, స్క్రూడ్రైవరు తీసుకువెళ్తూ వుంటాను.

టార్చిలైటు పట్టుకున్నాయన తను రైల్లో లేబర్ ఆఫీసర్‌గా పనిచేస్తున్నట్టు పరిచయం చేసుకున్నాడు. 'స్లీపర్ కోచ్‌లో రెండోభాగంలో కూడా లైట్లు వచ్చే ఏర్పాట్లు చెయ్యగలవా?' అని అడిగారు. సరేనన్నా తుప్పు పట్టిన, భారత రైల్వేవారి స్క్రూలు నా మీసాల కత్తెరకి లొంగలేదు. ఆ భాగంలోను రైల్లో చాలా పెట్టెలలోను ఆ కాళరాత్రి చీకట్లు గట్టిగా కరిచిపెట్టుకున్నాయి. ఆ రోజు సిగెరెట్లు కాల్చేవారిని ఎవరూ విసుక్కోలేదు. గీసే అగ్గిపుల్లలు కాలే సిగెరెట్లు ప్రసాదించిన వెలుగు తప్ప వెలుగు లేదు. ఉన్న ఒకటి రెండు టార్చిలైట్లు అత్యవసర పరిస్థితుల్లో బయటికి వస్తున్నాయి.

రాత్రి ఎనిమిది గంటలకి రైలు బాగా ఊగటం మొదలుపెట్టింది. ఆ ఊగుడు తగ్గాలంటే గాలికి అడ్డు తొలగాలి. అంటే తలుపులు తెరవాలి. అందుకని వరిగెత్తుకు వెళ్ళి ఆ కంపార్టుమెంటు తలుపులు తెరిచాను. అంత పెద్ద రైల్లో రెండు తలుపులు తెరిచినా మూసినా ఒకటేనన్న విషయం నాకు తట్టలేదు. ఆ ప్రయత్నం ఏటిలో ఈదేవాడు అలిసిపోయి గడ్డివరక పట్టుకోడానికి పడే తాపత్రయం లాంటిది. నాకంత చిన్న విషయం తట్టకపోడం, నాకు ఎలా భయంవేసివుండి వుండటంచేత అనిపిస్తుంది ఇప్పుడు. తీసిన తలుపులగుండా రివ్వున గాలి దూసుకుపోయింది. గాలి శబ్దం మరింత భయంకరంగా విన్పించింది.

తొమ్మిదిగంటలకి గాలి ఉధృతం తగ్గింది. ప్రయాణీకులు నెమ్మదిగా పంజరాల్లోంచి కిందకి దిగారు. స్టేషన్లో కిరసనాయిలు దీపాలు వెలుగుతున్నాయి గార్డు, డ్రైవరు, స్టేషన్ మాస్టరు, నాకు పరిచయమైన లేబర్ ఆఫీసర్ సమావేశం అయ్యారు. ఫోను పలకటంలేదు ఏం చెయ్యాలని ప్రశ్న. స్టేషన్‌మాస్టరు రైలు వదలనన్నాడు. ప్రయాణీకులు ఏడుపు మొహాలుపెట్టారు. అప్పుడు డ్రైవరు ముందుకొచ్చాడు 'నేను మావాళ్లు ఇంజను తీసుకుని శివరావుపేట వెళ్లి పర్మిషన్ తీసుకొస్తా'నన్నాడు. ఆ క్రితం సంవత్సరం ఉప్పుగుండూరుదగ్గర రెండువైపులనుంచి (గాలివానకి టెలిఫోను తీగలు తెగిపోయినప్పుడు) రైళ్లను ధైర్యం చేసి వదిలారుట. అవి గుద్దుకున్నాయిట. అప్పటినుంచి ఇంజనుమాత్రమే అల్లాంటి పరిస్థితుల్లో నెమ్మదిగా ముందుస్టేషన్‌కి వెళ్లి అటువైపునుంచి రైలు వదలమన్న హామీ తీసుకుని వెనక్కివచ్చి రైలు తీసుకు వెళ్లాలన్న నియమం ఏర్పరచారుట. వుండి మేష్టారొప్పుకున్నాడు. మాలో ఆశ మళ్లీ తలెత్తింది. ఇంజను నాలుగు మైళ్ళు ఎంతట్లో వెళ్ళివస్తుందవి, ఇంజనువెళ్ళిన అరగంట దగ్గరనుంచి ఎదురు చూడ్డం మొదలుపెట్టాం. గంటయినా ఇంజన్ జాడ కనిపించలేదు. మాలో ఒకతను సిల్క్ పైజామా, ఉంగరాల వేళ్ళవాడు. 'ఈ రైల్వేల్ని...నమ్మటానికి వీల్లేదు. మన్నిక్కడ వదిలేసి వీళ్ళంతా భీమవరంలో వెచ్చగా బజ్జున్నట్టున్నారు' అని అనుమానం వ్యక్తపరిచాడు. రైల్వే వాళ్లంటే ప్రజలకున్న అభిమానంకి నిదర్శనంగా అందరూ అతనితో ఏకీభవించారు. అతన్ని చూస్తుంటే


సినిమానటుడు పద్మనాభం గుర్తొచ్చాడు నాకు. అందుకని అతనికి పద్మనాభం పేరు పెట్టుకున్నాను. ఇంతకూ పద్మనాభం మాటంకి నా మనస్సు బాధపడింది. నా దగ్గర చుట్టాలంతా రైల్వేలో పన్చేస్తున్నారు. బహుశ అతనివాళ్లెవరూ రైల్వేలో పన్చేస్తూవుండరు తను చెందని వర్గం గురించి మనుషులెపుడూ దురభిప్రాయ పడుతూనే వుంటారు!

రాత్రి పదకొండుగంటలకి ఇంజను వెనక్కొచ్చింది. మేలుకునివున్న పదిమందిమి డ్రైవరిని చుట్టుముట్టాం. అతని ఆర డుగుల విగ్రహం నాకింకా బాగాగుర్తుంది. అతను ఆరెండురోజులు చిరునవ్వు మొహం మీదనుంచి జారిపోకుండా నిలుపుకున్నాడు. అతను చెప్పిన విషయాల సారాంశం ఏమిటంటే పట్టాల మీద నీళ్ళున్నాయట. ముందు పట్టాలున్నాయో ఊడాయో తెలియని పరిస్థితుల్లో ఇంజన్‌ని నెమ్మదిగా నడుపుకుంటూ ముందుకుపోయాడుట శివరావు పేటలో అటు వైపు నుంచి వచ్చిన ఇంజను కలిసిందిట. వాళ్ళు 'మీరు కనీసం స్టేషన్లో అయినా ఉన్నారు మేం రెండు స్టేషన్లమధ్య చిక్కడ్డాం'అని చెప్పారుట తెల్లారేవరకు రైళ్ళు తీసుకురావద్దని శివరావుపేట మేష్టరన్నాడుట. ఆఖరికి 'తెల్లారగానే అయిదునిముషాల్లో శివరావు పేట జేరుస్తాను. మీకేం భయంలేదు. హాయిగా నిదపొండి' అని చిరునవ్వుతో హామీ ఇచ్చాడు ఆరోజున మా కత నే శ్రీకృష్ణపరమాత్ముడు.

సరే చేసేదేముందని రైలెక్కాను. ఆడ వాళ్ళెవరూ పైబర్తుల పైకెక్కలేదు. రెండింట్లో ఒకదానిమీద రామారావు పడుక్కున్నాడు. రెండోది ఖాళీగావుండటంచేత నేను పైకెక్కాను. పిల్లలుపడుక్కున్నారు. ఆడవాళ్లు కూర్చుని నిద్రపోతున్నారు. రెండింటికి నేను కిందకి దిగి పద్మనాభాన్ని పడుక్కోమన్నాను. నిజానికి ఎవరికీ నిద్ర పట్టి చావలేదు. పడుతుందేమోనన్న ఆశ పక్కసొరుగులో ముసలావిడ శోకాలు రాత్రంతా ఆగాగి వినపడుతునే వున్నాయి. అందరికి ఏడవగల ధైర్యం వుండదు ఏడుస్తే అందరు నవ్వుతారని భయం.

తెల్లారేసరికి గాలి, వాన రెండూ లేవు. కాని నిన్న అవి చేసిన భీభత్సం అల్లాగే వుంది. నేను, లేబరు ఆఫీసరు, గార్డు, రైలు మీద పడ్డ కొమ్మలు నరుకుతున్న గాంగు కూలీలకు సాయపడ్డాం. నెమ్మదిగా జనం ఒక్కొక్కళ్ళే రైలు దిగటం మొదలెట్టారు. కొంతమంది 'మా రైలివాళైనా వదుల్తారా ?' అని స్టేషన్ మాస్టర్ని అడిగారు. వాళ్ళ వుద్దేశం ఆయనకి వదలటం ఇష్టంలేక నిన్న వదలేదని కాదు. ఇవాళ పరిస్థితులు ఎల్లావున్నాయో తెల్సుకోవాలన్న ఆత్రం కాని ఆ మాట విని ఆయన కస్సుమన్నాడు 'మీ రైలు కదిల్తేగాని ఈ స్టేషన్లో ఎవరికి మోక్షం లేదు ఇంటి దగ్గర పెళ్ళాం పిల్లలెల్లా వున్నారో చూసుకోలేదు. మీ రైలెప్పుడు సాగనంపి చేతులు కడుక్కుందామా అని వుంది' అన్నాడు. 'వెళ్తామండీ! ఇంకో గంటలో బయల్దేరమూ!' అన్నాడు లేబర్ ఆఫీసర్. 'నేను భీమవరానికి మరో గంటలో బండీ చేరుస్తాగా' అన్నాడు డ్రైవరు. చేసేదేమిలేక పళ్ళు తోముకుని రైలెక్కాను.

కాస్సేపటికి లేబర్ ఆఫీసర్, పద్మనాభం రైలు పొడుగునా 'ఇంజన్లో నీళ్ళు పొయ్యాలి పహిల్మానులందరు దిగిరండి' అన్న పిలుపిచ్చాడు. నేను దిగబోతుంటే వాళ్ళకి కావల్సింది పహిల్మానులని మా ఆవిడ గుర్తుచేసింది. నన్నెవరైనా బలహీనుల్లో కాని, ఆడంగి వాళ్ళలోకాని లెక్కవేస్తే నాకమితమైన కోపం వస్తుంది. మా ఆవిడ కేసి కళ్ళురిమి చూసి రైలు దిగాను. రాత్రంతా ఇంజన్ పనిచేస్తూ వుండటం చేత ఇంజన్లో నీళ్ళయిపోయాయని, అందుకని కొంచెం నీళ్ళు కష్టపడి పోస్తే భీమవరం వెళ్ళి నీళ్ళు పూర్తిగా పట్టుకుని డ్రైవరు వస్తాడని పద్మనాభం దార్లో చెప్పాడు. దారి పొడుగునా పద్మనాభం ఇంజన్ సిబ్బందిని పొగుడుతునే వున్నాడు. నిన్న రైలువాళ్ళందరిని జమిలిగా తిట్టిన వాడితనేనా అనిపించింది. మేము ఇంజన్ దగ్గర కెళ్ళేసరికి కొంతమంది అప్పటికే నీళ్ళు పోస్తున్నారు. అది సినిమాల్లో చూపించే విధంగా వుంది. మనుషులు వరుసగా నిలబడి నీళ్ళ బిందెలు చేతుల్లోకి అందించుకుంటున్నారు. ఇంజన్‌లో నీళ్ళ టాంకు, పట్టాల మీదనుంచి ఏ పదిహేనడుగుల ఎత్తులోనో వుండటంచేత అక్కడ మనుషులు రెండు మూడు మెట్లుగ నిలబడి ఎత్తి పోస్తున్నారు. వాళ్ళని గుర్తుపట్టాను, డ్రైవరూ అతని సిబ్బందీను. నేను పద్మనాభం 'మేం అక్కడ నిలబడతాం' అని చెప్పాము. దానికి వాళ్ళు నవ్వి 'మాకీ కష్టమైన పని అలవాటే. అలవాటు లేని వాళ్లు చేస్తే నడుములు పట్టేస్తాయ'ని చెప్పారు. లేబర్ ఆఫీసర్ 'జడ్జిగారూ! జనం వచ్చారు. మీరు ఇంక రెస్టు తీసుకోండి' అనటం విని అటు చూసాం. ఒక చారల పైజామా ఆయన ఏభై ఏళ్ళవాడు



కనిపించాడు: ఈ నీళ్ళు పోయటం అయిడియా ఆయన్దే నన్నారెవరో. లేకపోతే భీమవరంనుంచి స్పేరింజను వచ్చేసరికి ఆలస్యం అవుతుందని, 'మనమే నీళ్ళుపోసి మం ఇంజన్నే పంపిస్తే పోలా!' అన్నాడుట. మాకంటే ముందర వచ్చిన వాళ్ళని రిలీజ్ చేసాం.

మనుషులు సరిపడేలా లేరు అందుకని చేతిలోవున్న నీళ్ళబిందె పరిగెత్తి పక్కవాడి కందించి అక్కడున్న ఖాళీబిందె ఇటువాడి కందించాలి. నీటిగుంటదగ్గర నీళ్ళుముంచే చోట పద్మనాభం, గట్టుదగ్గర ఇటో కాలు అటో కాలువేసి నేను నిలబడ్డాం. ఎన్నివందల బిందెలో పోసినట్టనిపించింది. నడుమునొప్పి పుట్టింది. నా చెప్పులు తెగి పోయాయి. పద్మనాభం జారిపడి సిల్కు పైజామాకి బురదరంగు తెచ్చుకున్నాడు. అయినా అతను పని మానలేదు. అతన్ని ఆ కీతంరోజు ఎంత తప్పుగా అంచనా వేసుకున్నాను! అతను వళ్ళు విరిగేలా పని చేయటం చూస్తే అతడికి రైల్వేవాళ్ళంటే ఎక్కడా చెడ్డ అభిప్రాయంవున్నట్టు అనిపించలేదు. బహుశ అతన్ది దుడుకు స్వభావమేమో! క్లిష్టపరిస్థితుల్లోగాని మనిషిలోని నిస్స్వార్థం, మంచితనం బయటపడవనుకుంటాను 'ఇంక చాలు' అన్నాడు డ్రైవరు గాంగుకూలీలు ఆ బిందెలు స్టేషన్ మాస్టరింటికి చేర్చారు. ఆ బిందెలకి సొట్టలు పడ్డాయి! ఇంజను విడివడి భీమవరం బయల్దేరింది.

నేను ప్లాట్‌ఫారమ్‌మీద పచార్లు చేస్తున్నాను. ఎవరో కుర్రాడు జంగిడిలో పునుకులు అణాకొకటి పావలాకైదు అమ్ముతున్నాడు. అవో అర్ధరూపాయివి కొన్నాను. రామారావు వద్దన్నాడు. సుబ్బలక్ష్మి శాంతా చెరోటి తీసుకున్నారు. మిగిలినవి మా కుటుంబం తీసుకున్నాం. ఇంకో అరగంటకి అదే కుర్రాడు రూపాయికి నాలుగు లడ్డూలు అమ్మటం మొదలుపెట్టాడు. అవో రెండ్రూపాయలవి కొన్నాను. నీళ్ళు మోయని వెయ్యిమందిలోకాక మోసిన ముప్ఫైమందిలో వుండటం, లడ్డూలు కొనని వెయ్యిమందిలోకాక కొన్న ముప్ఫైమందిలో వుండటం మా ఆవిడకి నచ్చలేదు. 'మీరు కూడా మిగిలినవాళ్ళలా ఎందుకుండరు ?' అంటుంది. సంసారమనే కారుకి వుండితీరాల్సిన బ్రేకులు భార్యలు. ఆ లడ్డూలు మా సారుగులో అందరికి పంచాను. ఎనిమిదిన్నర ప్రాంతంలో ఓ ముసలమ్మ మూడు రాళ్ళు పెట్టి ఓ పావుసేరు పాలతో రెండు చెంచాల టీ పొడితో రైలందరికి టీ గాచింది. నేనది తాగటానికి ప్రయత్నించి భంగపడ్డాను. చార్‌మినార్ సిగరెట్టు పెట్టె పావలాకి కొని నేను పద్మనాభం కాల్చాం. ప్లాట్‌ఫారమ్ మీద అమ్మొచ్చిన వన్నీ కొంటూ వుండగా ఇంజన్ వచ్చింది. భీమవరంలో అతి కష్టంమీద స్టేషన్ మాస్టర్ నీళ్ళు పట్టుకోడానికి వప్పుకున్నాడుట.

తొమ్మిదిన్నరకల్లా శివరావుపేట జేరాం. రామారావు దంపతులు దిగిపోయారు. శాంతా వాళ్ళ కాలేజీ అబ్బాయిలు దిగారు. అక్కడ తాగటానికి వడకట్టుకుంటే పనికి వచ్చే నీళ్ళున్నాయి. ఆనాడు ఆ స్టేషన్ మెట్ల మీద జారిపడి, ఇప్పటికి పోని మోకాలు నొప్పి సంపాదించాను. లేబర్ ఆఫీసర్ నన్ను చూసి స్టేషన్‌మాష్టరు గదికి తీసుకువెళ్ళాడు. అక్కడికి ఖద్దరు బట్టలు బిళ్ళ కండువావేసుకున్న ఒక బుంగి మీసాలాయన వచ్చాడు. ఆయన ఆవూళ్ళో రైసుమిల్లుల యజమానుల సంఘానికి ప్రెసిడెంటో మరోటోనట. ఆయన రైల్లో అందరిక్కి ఉప్మాచెయ్యటానికి కావల్సిన సరుకులు ఓ రెండు సంచీలతో తెచ్చాడు. వేడివేడి ఉప్మామాట తల్చుకోగానే నోరూరింది. ఫలాహారశాల కుర్రాడికి అది చేసే పని అప్పగించారు 'రెండు డబ్బులు చేసుకునే టైములో మాకీ దర్మాలెల్లా కుదుర్తాయి పెద్దింటి మారాజులు ఆళ్ళిళ్ళల్లో చేయించి పట్టుకొస్తే పోలా?' అని దూరంగా వెళ్ళి గట్టిగా సణుక్కున్నాడు. ఉత్సాహవంతులు ఊళ్ళో కాఫీలకి బయల్దేరారు. ఎంత దూరం వెళ్ళినా హోటళ్ళు తెరిచిలేవు పాల నప్లై లేదుట. హోటళ్ళల్లో పని చేస్తున్నవాళ్ళ ఇళ్ళు కూలిపోయాయిట. వాళ్ళు పన్లోకి రాలేదుట. నే మత్తునే కాస్సేపు రోడ్లమీద తిరిగాను.

ఆ సమయంలో ఏదో జీవకారుణ్య సంఘంవాళ్ళు రైల్లో బన్నులు పంచిపెట్టారుట. శారద పద్మ తింటున్నారు. నాకు ఇంజన్లో నీళ్ళు పోసి అలిసిపోడంచేత చాలా ఆకలి వేస్తోంది. పంచిపెడుతున్న అబ్బాయిల్ని అడిగి తెచ్చుకోడానికి మొహమాటం వేసింది. కాస్సేపుట్టినే కూర్చుని రైల్లో అందరి దవడలు ఆడటం చూసాక ముష్టివాడిలా అడగటానికే నిశ్చయించుకున్నాను. తీరా అక్కడికి వెళ్ళాక మళ్ళీ మొహమాటం వెయ్యటం మొదలుపెట్టింది. ఆ అబ్బాయిలు చుట్టూ నాల్గయిదు ప్రదక్షిణలు చేసి ఆఖరికి అడిగి ఓ బన్ను తెచ్చుకున్నాను అతను వీడేమిటి ఇంత రేకిగా అడుగుతున్నాడు అన్న భావం చూపించలేదు. ఆ రోజు అతను నాలాటి వాళ్ళని చాలామందిని చూసి వుంటాడు. అది తిని ప్లాట్‌ఫారం మీద పచార్లు చేస్తున్నాను. ఫలాహారశాఖవాళ్ళు ఉప్మా తయారైందని చెప్పారు.


రై. మి. య. సం. ప్రెసిడెంటుగారు, కలెక్టరుగారు అవి పంచిపెట్టడానికి వస్తున్నారన్న విషయం బయటపెట్టాడు. ఫోటోగ్రాఫర్లు కూడా వస్తారు కాబోలు! ఆ ఆకలి టైములో కలెక్టర్లకోసం మంత్రులకోసం ఆగటం నాకిష్టం లేదు. 'ఫలానావాళ్ళు ఫలానా దానం చేసారు. ఫలానా ఆయన స్వయంగా పంచిపెట్టారు'—ఒ. వి. అన్న వార్త పేపర్లలో పడటానికి కదా ఈ తాపత్రయం అనిపించింది. ఏ హడావిడి లేకుండా పంచిపెట్టబడ్డ బన్నులకి, బోల్డంత హడావిడితో పంచిపెట్టబడబోతున్న ఉప్మాకి ఆకలి తీర్చటంలో ఏ తేడా లేదు కదా! అనుకున్నాను. కాని ఇప్పుడనిపిస్తోంది, ఒకళ్ళు మంచి పని చెయ్యటానికి కారణం ఏదైనా, మంచి పని మంచి పనేనని. కలెక్టరుగారొచ్చారు. ఆయన నిరాడంబరంగానే ఉన్నాడు. నాకు మొట్టమొదట్లో ఈ హడావిడిపట్ల వున్న విముఖత చివర్లో లేదు నన్ను ముఖ్య ప్రయాణీకుల్లో ఒకరిగా కలెక్టరుగారికి పరిచయం చెయ్యడంవల్ల అనుకుంటాను నా వ్యతిరేకత నీరసించింది పంచిపెట్టబడడం పూర్తయ్యాక మిగిలినవాటిలో ఓ నాలుగు పొట్లాలు లేబర్ ఆఫీసర్ నాచేతికిచ్చారు మా కుటుంబానికి ఓ రెండుంచుకుని మిగిలిన రెండూ సుబ్బలక్ష్మికి శాంతకి ఇచ్చాను.

పదిన్నర ప్రాంతంలో సుబ్బలక్ష్మి శాంతని

కాలేజీ మగపిల్లలు ఓ గంట క్రితంవరకు మాతో ప్రయాణంచేసిన అబ్బాయిలు వాళ్ళ ఇళ్ళనుంచి కారియర్లలో అన్నం తెచ్చారు. వీళ్ళ చిన్న ఆ మగపిల్లలు వీళ్ళ అవసరాలు కనుక్కున్నందుకు గర్వంగా నవ్వుకున్నారు. ఈ రోజు వాళ్ళు అపేక్షగా తెచ్చిన అన్నాన్ని వీళ్ళు కృతజ్ఞతతో స్వీకరించారు. రైల్లో వెళ్తున్న చెల్లాయికి ఆఫీసుకు సెలవుపెట్టి అన్నం తీసుకువెళ్ళిన అన్నయ్యపట్ల ఆ చెల్లాయి చూపించే అనురాగం లాంటిది శాంత సుబ్బలక్ష్మిల కళ్ళలో చదివాను. ఇది కేవలం నా భావం కావచ్చు. ఆ క్షణం మామూలుగా మనుషులలో వుండే మలినం పోయి స్వచ్ఛమైన నీరులా మెరిసినక్షణం. 'మీరనవసరంగా శ్రమపడ్డారన్నా'రు వీళ్ళు. 'ఇందులో శ్రమేముందన్నా'రు వాళ్ళు 'ఇప్పుడే వస్తాం' అంటూ బయటికి వెళ్ళారా అబ్బాయిలు. ఆడపిల్లలు 'మేము రెండు కారియర్ల అన్నం తినలేం. ఒకటి మీరు తీసుకోండి' అన్నారు వాళ్ళు మా ఆవిడతో. 'అవి మీకోసం తెచ్చారు. మీరు మీ వూరు చేరేసరికి ఎన్ని గంటలవుతుందో ఉంచండి' అంది మా ఆవిడ. సుబ్బలక్ష్మి జాలిగా చూసింది. శాంత 'మీ పిల్లల కైనా పెట్టండే మేమూ తినం' అంది. వాళ్ళ పిల్లలకని ఇచ్చిన భోజనం పిల్లలు తినగా మిగిలింది. అది రాత్రివరకు వుంచటం ఎందుకు ఎంకో రెండు గంటల వెల్లా తణుకు వెళ్తాం కదా అని మిగిలిన అన్నం నేను మా ఆవిడ చెరో ముద్దా తిన్నాం. శాంతావాళ్ళ స్నేహితులు వచ్చి కారియర్లు తీసుకువెళ్ళారు. పిల్లలకన్నం పెట్టగలిగినందుకు మా ఆవిడ సంతోషించింది.

తిండి తినేసరికి అందరికి కాలకృత్యాలు గుర్తొచ్చాయి. ఒక్క పెట్టెలోను నీళ్ళు లేవు. ఈ విషయం నేను డ్రైవరుతో చెప్పాను. 'భీమవరం జంక్షన్‌లోగాని నీళ్ళు లేవు. ఆ స్టేషన్‌మాస్టరేమో రైలు తీసుకుని అక్కడికి రావద్దంటున్నాడు. ఇప్పటికే ఆయన రెండు రైళ్ళని వుంచుకున్నాడు' అన్నాడు డ్రైవరు రేబర్ ఆఫీసర్‌తో చెప్పాను. ఆయన స్టేషన్‌మాస్టరుతో చెప్పాడు. ఎవరూ చేసేదేంలేదు. రై. మి. య సం. ప్రె. 'మా శిబ్బులో మీరూ డ్రైవరు, కలెక్టరుగారు రండి వెళ్ళి చెప్దాం' అంటూ లేబర్ ఆఫీసర్‌ని తీసుకుని భీమవరం జంక్షన్ బయల్దేరాడు. ఈ రాయబారం విజయవంతమైనా ఆ జంక్షన్ స్టేషన్ మాస్టర్ 'నా పీకలమీదకి మరో రైలొద్దు బాబూ!' అంటూ కాళ్ళు పట్టుకున్నంత పని చేసాడుట. వినేదెవరు! ఆయన్నేత బల వంతంగా వప్పించారు. మా రైలు బయల్దేరింది. అర్జునుడు మూకం జెండాదు నప్పుడు కర్మాదులు అడ్డు రారు అని కృష్ణుడు దుర్యోధనుడితో చెప్పినట్టు, దార్లో లేని భీమవరం జంక్షన్‌కి సర్కార్ ఎక్స్‌ప్రెస్ వెళ్ళటంవల్ల ఏదైనా పొరపాటు వచ్చివుంటే, అధికారులు శివరావుపేట, భీమవరం జంక్షన్ల స్టేషన్‌మాస్టర్లని నిలదీసినప్పుడు (దేముడి దయవల్ల రాలేదు!) రై.మి.య సం. ప్రె. లు అడ్డు రారు కదా! అయినా ఆ క్షణంలో మాకు రై.మి.య. సం. ప్రె. ఆదులు దేముళ్ళలాగా రెండో ఆయన కర్కోటకుడిలాగా కనిపించాడు. ఈ రోజున అప్పటి నా అభిప్రాయాలు ఎంత తప్పో నాకు తెలుసు. భారతప్రభుత్వ యంత్రాంగానికి ముఖ్యమైన శిలలు రూల్సు. అవి చాలా ఖచ్చితంగా కాకుండా సందిగ్ధంగా (అంబిగ్యుటస్) వుంటాయి. అవి బలవంతులకి వీలుగాను, బలహీనులకి ఇబ్బందిగాను వుంటాయి. అందుకనే మన దేశంలో ఏ రూలుకే అర్థమో కోర్టుకెళ్ళే దాకా తెలియదు. ఉదా: రైలు చెయిన్ లాగటం. ఇర్రెగ్యులర్ యూస్‌కి జరిమానా అని అందరికీ తెలుసు. ప్రయాణికుల్లో నూటికి ఒకరికి కూడా ప్రాపర్ యూస్ ఏమిటో తెలియదు. అదే సంపన్నదేశాలలో ఇది చెయ్యొచ్చు. ఇది చెయ్యకూడదు అని కష్టమ్స్ వాళ్ళ దగ్గరనుంచి అచ్చేసిన కాయితాలిస్తారు. మనదేశం ఆ స్థాయి కెదగాలి! ఆ శుభదినం ఎప్పుడో!

రైలు భీమవరం జంక్షన్ చేరింది. పెట్టెలకి నీళ్ళు పట్టారు. సాయంత్రం ఆరుగంటల ప్రాంతంలో ఆ వూరి కాలేజీ రేకులు ఎగిరిపోటంచేత కాలేజీ మూసే సారుట. ఇళ్ళకిపోయే పిల్లలు మా పెట్టె నిండా ఇరవైమంది ఎక్కారు. 'హాయిగా రేపు బయల్దేరలేకపోయారా?' అని అడిగాను. 'ఈ రైలు ఇవాళో రేపో మా వూరు తప్పకుండా వెళ్తుందండే. రేపు మరో రైలు రాకపోవచ్చండే' అని జవాబిచ్చి వాళ్ళు కబుర్లలో పడిపోయారు. ముగ్గురు ఆడ పిల్లలు కూడా వున్నారా గుంపులో. 'ఈ రైలు ఏ అర్ధరాత్రో మీ వూరెళ్తే మీకు భయం లేదా?' అని అడిగాను. 'మా వూళ్ళో మాకు భయమేమిటండీ!' అని జవాబిచ్చారు వాళ్ళు. వాళ్ళని చూస్తుంటే ముచ్చట వేసింది. వీళ్ళ ధైర్యం చూసి సుబ్బలక్ష్మి కాస్త పుంజుకున్నది. ఆ పిల్లలు మాకు ఆలోచనకి తావివ్వకుండా పెట్టెను కబుర్లతోను, పాటలతోను, హాస్యాలతోను



రామదూత — ధర్మపథం —



— బులుసు వెంకటరమణయ్య

సీతాదేవిని వెతకడంకోసం సుగ్రీవుడు వానరులను నాలుగు దిక్కులకూ పంపినా, ముఖ్యులైన హనుమంతుడు, జాంబవంతుడు, అంగదుడు మున్నగువారిని దక్షిణ దిక్కుకే పంపాడు. ఆమెను రావణుడు తీసికొనిపోవడంవల్లనూ, లంకలోనే ఆమెను ఉంచివుండవచ్చుననే ఊహతోనూ అలా పంపవలసి వచ్చింది. ఇంతేకాకుండా శ్రీరామునికి హనుమంతుడిపై దృఢమైన విశ్వాసం ఉన్నది. సీతాదేవి యెక్కడవున్నా, తెలిసికొని, ఆమెకు తమ వృత్తాంతంచెప్పి ధైర్యం చెప్పగలడనే నమ్మిక రామునికి ఉండడంవల్లనే, హనుమంతుని చేతికి తన 'ముద్దికను గుర్తుగా ఇచ్చి తన దూతగా పంపిఉన్నాడు.

హనుమంతుడు నెరవేర్చవలసిన దౌత్యం స్త్రీజనంతో. అది సామాన్యులకు సాధ్యపడేది కాదు. అటువంటి రాయబారికి అవసరమైన లక్షణాలన్నీ హనుమంతునికి ఉన్నవి. అవి ఏవనగా—

'బ్రహ్మచారీ బలీ ధీరో
మాయావీ మానవర్జితః,
ధీమానుదారో నిశ్శంకో
వక్తాదూతః స్త్రియాం భవేత్'

స్త్రీల విషయంలో దూతగా పంపబడేవాడు బ్రహ్మచర్యనిష్ఠకలవాడై ఉండాలి. గొప్పబలమూ, ధైర్యమూ అతనికి ముఖ్యమైనవి. అతడు మాయలు ఎరిగి ఉండాలి. మానాభిమానాలు విడిచి, ఎట్టి అవమానాన్నయినా సహించాలి. అతడు గొప్పబుద్ధి, త్యాగమూ కలిగి ఉండాలి. సందేహం ఉండకూడదు. నేర్పుగా మాటలాడగలిగివుండాలి— అని దీని భావం.

హనుమ బ్రహ్మచర్య నియమంకలవాడు కాబట్టి, స్త్రీల నడుమ సీతను వెతకవలసినప్పుడు—నిద్రావస్థలో పెక్కువిధాల మనస్సును చలింపజేసేటట్టు వారు ఉన్నా, అతని మనస్సు చలించలేదు.

గొప్పబలమూ, ధైర్యమూ లేకపోతే ఒంటరిగాడైన తాను క్రూరులైన రాక్షసుల నడుమ ప్రవేశించే సాహసం అతనికి ఉండనే ఉండదు.

రాక్షసులు మాయావులు: వారి మాయలను ఎదించే మాయలు పన్ని, తన శరీరాన్ని హ్రస్వంగానూ, దీర్ఘంగానూ—సమయానుకూలంగా చేయగల్గి ఉండబట్టే వారికి లొంగకుండా హనుమ తన తలచిన కార్యాన్ని సాధించగలిగాడు.

మానాభిమానాలు విడిచి ఉన్నందు వల్లనే కార్యవాది అయిన అతడు రాక్షసులు చేసిన అవమానాన్ని సహించాడు.

అతడు బుద్ధిమంతుడు కాబట్టే తొందరపడకుండా, సీతాదేవికి తన్ను గురించి ఏ విధంగా — ఎప్పుడు తెలియజేయాలో ఆలోచించి, శ్రీరాముని కథతో ఉపక్రమించాడు.

గొప్ప వక్త అగుటవల్లనే రావణుని దగ్గర ఎలా మాటలాడవలెనో, ఆ రీతిగా మాటలాడి, స్వామి కార్యంలో ఎంత త్యాగానికయినా సిద్ధపడి తన ఉదారభావాన్ని ప్రకటించాడు.

అసంఖ్యాకులైన రాక్షసులతో యుద్ధం సంభవించినప్పుడు గెలువగలనో, లేదో అనే సందేహం లేకుండానే వారితో తలపడి విజయం సాధించాడు.

ఇట్టి హనుమంతుడు రామదూత! చూచి రమ్మంటే—కాల్చి వచ్చిన ఘనుడు! ●

గాలివానలో...

నింపేసారు. ఆ రెండు రోజుల్లో మాకప్పుడే నవ్వు గుర్తొచ్చింది. ఆ క్రితం రోజు మాతృదేవత రిలీజైందిట. చూద్దామని వెళ్తే సినిమాహాలు రేకు లెగిరిపోయాయిట. ఈ రోజు పెట్రోలు ఇంజన్తో ఆడెయ్యాలని చూస్తున్నారుట. ఊళ్ళో ఎక్కడా కరెంటు లేదుట.

సాయంత్రం ఏడుగంటలకి రైలు బయల్దేరింది. ముందు ఇంజన్ వెళ్ళి అనుమతి తీసుకుని వెనక్కి వచ్చి రైలును తీసుకువెళ్ళడం చేసింది. తణుకు చేరేసరికి రాత్రి పదైంది. ఊరంతా చిమ్మచీకటి. ఎల్లాగైతేనేం వందమైళ్ళు ముప్పై ఆరు గంటలు ప్రయాణంచేసి చేరాం. అక్కడ టికెట్ కలెక్టర్ చేతిలో అడగకపోయినా టికెట్లు పెట్టి బయటపడ్డాం. మైలు దూరం రిక్షా కట్టడానికి రిక్షావాడు రూపాయన్నర అడిగాడు. స్టేషన్లోవున్న రిక్షాలే ఒకటో రెండో! వాళ్ళ ఇళ్ళు కూలిపోయివుంటాయి. ఆ టైములో బేరం ఇష్టంలేక రిక్షా ఎక్కాం. మా ఆవిడ బండి బయల్దేరాక ఆ గిరాకీకి అర్థం అడిగింది. 'అవునమ్మా, మామూలుగా అయితే అర్ధరూపాయే. కాని ఇయ్యాల ఒటేలులో కాఫీనీళ్ళు పావలాకి అమ్మారు. ఆళ్ళకి పాలొస్తే, వాళ్ళు లీటరు నీళ్ళు రెండ్రూపాయలకమ్మారు. ఆళ్ళ గొడ్లకి గడ్డమ్మినోరు డబల్ రేటు కమ్మారు. ఓడి దగ్గరా డబ్బు మిగల్లేదు' అని ఆర్థికశాస్త్రంలోని ముఖ్యాంశాన్ని తన భాషలో వివరించాడు. ఓ భారతదేశపు భారీ వ్యాపారి! నీకది పర్వదినం! మరో లక్ష గడించు!

కోప్పడ్డప్పుడు కోప్పడ్డా మెచ్చుకునేటప్పుడు మెచ్చుకుంటేనే, మెచ్చుకునేటప్పుడు మెచ్చుకున్నా కోప్పడేటప్పుడు కోప్పడితేనే ప్రభుత్వశాఖలు సరిగా పన్చేస్తాయని నా నమ్మకం ఆ రెండ్రోజులు నవ్వు చెరగని మొహాలతో నిబ్బరంగా, ఎదిగిన వ్యక్తిత్వాలతో నిలబడ్డ రైల్వే సిబ్బందికి, ఆకలెరిగి తిండి పెట్టిన దాతలకి గౌరవంతో ఈ రచన అంకితం చేస్తున్నాను. అవకాశం వచ్చింది కదా అని ఏ మాత్రం దేశభక్తి లేకుండా లాభాలు చేసుకున్న వ్యాపారస్థులకి కాదు! ●

లక్షలు

ర. వేణుగోపాలరావు



వడపళని బస్సుస్టాండు దగ్గర విల బడ్డాను. మింట్ పోవాలి నేను. మింట్ పోవాలంటే ముప్పయ్యేడో నెంబరు బస్సెక్కాలి. బస్సెక్కాలంటే—అందులోనూ తమిళ్నాడ్ స్టేట్ ట్రాన్సుపోర్టు బస్సెక్కాలంటే— మినీ యుద్ధం చెయ్యాలన్న మాట. అయినా తప్పేదేముంది? మినీ యుద్ధమే కాదు మాక్సి యుద్ధమైనా చేసి ఇవాళ ముప్పయ్యేడు యెక్కి ముప్పయ్ మూడు మలుపులు తిరిగి—వూరికా కొనమున్న మింటుకి వెళ్ళితీరాలి నేను.

అక్కడ బ్రహ్మంగారు నా కోసం ఎదురు చూస్తుంటారు. ఈ పాటికే ఆయన రెండు రవుండ్లేసుకుని హీటెక్కిపోతూ వుండి వుంటాడు, రెస్ట్‌లెస్‌గా, అనీజీగా ఈజీఛెయిర్లో కూర్చొని, నన్ను తిట్టుకుంటూ వుండివుంటాడు. ఆయనకేం మహానుభావుడు? ఏమైనా చెయ్యగలడు. రెండు రవుండ్లేసుకుని హీటెక్కిపోవడం ఎవరేనా చెయ్యగలరు...కాని నా కోసం ఎవరాలోచిస్తారు, బ్రహ్మంగారు తప్ప !

రేపాదివారం మేం చెయ్యవలసిన ముఖ్యమయిన పనొకటుంది. అదిగాని, మేం అనుకున్నట్టుగా నెరవేరితే—వెధవబస్సుల్ని మళ్ళీ ఈ జన్మలో యెక్కుతానా?

చిన్న స్కూటర్ కొనుక్కోవాలి. ఏడు టెర్లిన్ సూట్లు ఖరీదు చెయ్యాలి... రోజుకో డ్రెస్సు వేసుకోవచ్చు. ఫ్రెండ్స్‌తో 'నెపోలియన్ బోనపార్టే'లా దర్జాగా మాటాడొచ్చు... బ్రహ్మంగారు ఈపాటికి ఇవేళ్టి పేపరు చూసివుంటారా?, ఏమేం సెలెక్ట్ చేశాడో! అంతా లక్... స్టార్స్ కరుణించాలి ... స్టార్ తిరగాలి ... దెబ్బకి లక్షలు ... కాకపోతే అరలక్ష...అధమపక్షం పదివేలేనా రాకపోతాయా? జేబులో చెయ్యి పెట్టి సిగరెట్ పేక్ తీశాను. ఒకే సిగరెట్టుంది. దాన్ని పెదిమల మధ్య బిగించి ఖాళీ పేకెట్టు పారేశాను. అగ్గిపుల్ల గీసి గట్టిగా దమ్ము లాగేను. వూపిరితిత్తుల్లో కాస్త వెచ్చదనం చేరుకుంది. మెదడు కొంచెం వాడిగా, వుత్సాహంగా పనిచెయ్యసాగింది.

తప్పదు. విజయం తప్పదు. లక్ష రూపాయలు రాకా తప్పదు. ఈపార్టీ

అదృష్టం నన్ను వరించి తీర్తుంది. ఏ అదృశ్యశక్తో నా చెవుల్లో యూతి పదే పదే ఘోష పెడ్తూంది. వారఫలాల్లో 'ఆకస్మిక ధనలాభం' అని వుంది. అదృష్టం వరించి తీర్తుందనడానికి వేరే దృష్టాంతం యింకేం కావాలి?

సిగరెట్టు దమ్ము మరోసారి గట్టిగా లాగి, రోడ్డువేపు యాదాలాపంగా చూశాను. రథంలాంటి పొడవైన ఎరుపు రంగు ఇంపాలా కారొకటి పోతూంది స్పీడుగా! నేను కసిగా నవ్వుకున్నాను. 'వుండ్రా బాబూ, నేనూ కొంటాను నీ కారు బాబులాంటి కార్ని!' అనుకున్నాను.

ముప్పయ్యేడో నెంబరు విగ్రహదెయ్యం కోసం చుట్టూ చూశాను. పది పదిహేను విగ్రహదెయ్యాలున్నాయక్కడ...గాని ముప్పయ్యేడో నెంబరుదిలేదు. డామ్ఇట్!

జీవితంలో అదృష్ట దేవత ఒకే ఒక్కసారి వరిస్తుందని అంటారు. గత పదేళ్ళుగా ఆ మహాతల్లి కటాక్ష వీక్షణంకోసం తలుపులు బార్లా తెరిచివుంచేను. అనుక్షణం ఆమె చల్లని చూపుకోసం తహతహలాడేను... ఇహ మరి ఫర్వాలేదు. రాశిఫలాలు బాగున్నాయి. గ్రహాలన్నీ అనువైన ప్రదేశాల్లో వున్నాయి. నక్షత్రబలం కూడా అనుకూలంగానేవుంది. మరింకేం కావాలి? కనీసం ఫిఫ్టీరుపీసన్నా కావాలి...ప్రస్తుతానికి జేబులో ఫిఫ్టీ కాపర్స్‌వున్నాయి. ఆ ఫిఫ్టీలోని ఓ నలభై అయిదు కాపర్సు బస్సువాడు లాక్కుంటాడు. మింట్ వెళ్ళేక బ్రహ్మంగారి బుర్రమీద చెయ్యివెయ్యాలి... ఒకవేళ ఆయన దగ్గరకూడా రుపీసూ కాపర్ర్లా లేకపోతే — ఫర్వాలేదు ఇద్దరమూ కలిసి జాయింటుగా మరోడి బుర్రమీద చెయ్యి వెయ్యవచ్చు. ఫిఫ్టీ రుపీసంటే ఫైవ్ థౌజండ్ కాపర్సేగాని, ఫిఫ్టీథౌజండ్ లేక్స్ కాదుగదా! ఫర్వాలేదు దొరకొచ్చు. గాభరా పడక్కర్లేదు. అనుకున్నపని ఆదివారం నాడు అవలీలగా అయితీర్తుంది.

అయిన వెంటనే—'మహారాజా'లో డైన్ విండ్ డాన్స్ చెయ్యాలి. 'సవేరా' అయితేనే బాగుంటుందేమో! 'మధూ' పాడ్తుంది. 'పబీనా' ఆడ్తుంది. ఆడడమంటే ఇలా అలా నా? కాదు. కాదు. హైస్పీడ్ 'హిప్ స్వేయింగ్'... లేదా—

లక్షలు

'ఇంపీరియల్' కేనా పోవచ్చు; 'రఫీ' 'సలోమీ'లు ఇద్దరూ వుంటారు. స్పెక్టాక్యులర్‌గా వుంటుంది. సెన్సేషనల్‌గానూ వుంటుంది. డాన్స్‌మాస్టూ—జానీవాకర్‌తో డైన్‌చేస్తే—ఏం మజాగా వుంటుంది?

'హల్లో పాపారావ్ ఎక్కడికీ ప్రయాణం?'

అదృష్టదేవత కన్నుల్లో అనంతాంబరపు నీలినీడలు చూస్తున్న నాకు ఎవరో కాళ్ళుపట్టి లాగినట్టూ—పిలకపట్టి వూపినట్టూ అయింది. శుభం పలకరా మంకెన్నా అంటే పెళ్ళికూతురు ముండేది—అన్నాట్ట వెనకటికో దౌర్భాగ్యుడు. నేనేదో లక్షణంగా బయల్దేరి లక్షలు కొట్టుకొద్దామని ప్లానేస్తూంటే— 'ఎక్కడికి' అని అడగనే అడిగాడు—ఈ మహానుభావుడు. ఇహ, పనయినట్టే!

అడిగింది ఎవరో కాదు, నా కొలీగ్ నానారావు. 'ఏం లేదు. అలా...' అనేసి, మిగతాది విషంలా మింగేసి, వో నవ్వులాంటి యేడ్పు ముఖం మీదికి తెచ్చుకున్నాను...అంతటితో వదిల్తేనా? 'కోడంబాకం ఎక్జిబిషన్ చూసేరా?' అనడిగేడు.

'ఏ ముందక్కడ చూడ్డానికి, లబోడ శంఖం?'

'హిహిహి...డాన్సులున్నాయి గదుటోయ్!'

వెధవ ముఖానికి ఆ వెధవ డాన్సులు తప్పితే, ఇంకేం తెలుసు? హైదరాబాద్‌లో, బొంబేలో కాబరేలు ఎప్పుడన్నా చూసిన ముఖమా యిది? డర్టీ ఫేస్టూ—వీడూనూ!

'నువ్వెక్కడికేనా?' అన్నాను అంతటితో నయినా వొదుల్తాడేమోనని. ఊహూఁ వదల్డే!

'హిహిహి...' అని కోడి అరిచినట్టు నవ్వి—'ఫైవ్ రుపీసుంటే ఇస్తావూ?' అన్నాడు వాడి తాతగారి ముల్లెడో నాదగ్గర దాచబెట్టినట్టు!

'సోమవారంనాడు ఇవ్వించు బ్రదర్' అన్నాను.

'ఇవ్వాళ్లేనా, పోనీ వన్ రుపీ?'

'ఫిఫ్టీ కావర్సున్నాయి. బస్సుకి......'

'వోకే బ్రదర్...సీయూ' అని అరువు తెచ్చుకున్న హుందాతనంతో అష్టవంకర్లు తిరిగిపోతూ పోతాడు. 'అమ్మయ్య' అని పీడ విరగడైనట్టు నిట్టూర్చేను. నేనేదో లక్షలు కలలు కంటూంటే—నా కలల గాలి మేడని పునాదుల్తో సహా కదిపేశాడు ద్రోష్టుడు. ఇప్పుడు మళ్ళీ ఆ మధురోహలన్నిటినీ పేర్చుకోవాలంటే ఎంత శ్రమపడాలి, నేను?'

ఆదివారం సాయంత్రం బ్రీఫ్‌కేసులో నోట్ల కట్టల్ని పేర్చుకుని 'ఇంపీరియల్'కి టాక్సీలో పోవాలి. ప్రస్తుతానికి టాక్సీయే గతి! తర్వాత ప్లిమత్‌గాని ఇంపాలాగాని కొనెయ్యాలి.


ఛార్మింగ్ రిప్సీ పాడుతూవుంటే—విన్సవ్ రాఫీ ఆడుతూవుంటే — కోడి ముక్కల్తో జీడిపలుకుల్తో కడుపు నిండుతూవుంటే అదేనయ్యా బాబూ, అదే స్వర్గం! అనక ఏ రెండుకో కొంపకి చేరుకోవాలి.

నా ఆలోచనలు పరిపరివిధాల పోతున్నాయి ఆదివారంనాడు లక్షలు చేతిలో పడ్డమూ, డాన్సింగూ, డైనింగూ చేయడమూ...తప్పనిసరిగా జరిగి తీరుతాయి—అనేది పదే పదే నా అంతరాత్మ చెప్తోంది. సిగరెట్టు కొనవరకూ కాలి, వేళ్ళు చురుక్కుమన్నాయి. పారేశాను, ఇంతలో బడబడలాడ్తూ ముప్పయ్యేడో నెంబరు బస్సొచ్చింది. ఇలా ఆగిందో లేదో — బిలబిలలాడ్తూ ఆడా మగా పిల్లా మేకా వెరసి ఓ యాభై మంది జనం బస్సెక్కేరు. నేనూ హడావుడిగా బస్సెక్కేను కిటికీ పక్క సీట్లో ఒకతను కూర్చొని వున్నాడు. అతని పక్కసీటు తప్ప మరేదీ ఖాళీగాలేదు. గబుక్కున కూర్చున్నాను. చూస్తుండగానే నిమిషాలమీద — కూర్చున్న వాళ్ళతోనూ, నిలబడ్డవాళ్ళతోనూ బస్సు నిండిపోయింది. అంత శీతాకాలంలోనూ బస్సులోవున్న నాకు పుక్కపోత సాగింది.

బస్సు వడపళని స్టాండు నుంచి బయలుదేరడానికింకా పావుగంట టైముంది. డ్రయివర్ బీడీ తాగుతూ, కండక్టర్ సిగరెట్టు పీలుస్తూ మరియూ వెత్తలపాక్ నములుతూ అల్లంత దూరంలో నిలబడి వున్నారు...నా కళ్ళ ముందు లక్షలు కదులాడుతున్నాయి. రూపాయి కాగితాల కమ్మని గరగరలు, చిల్లర శ్రీ మహాలక్ష్మి చిందులు...వీనుల విందుగా విన్పిస్తున్నాయి.

నా ముందు సీట్లో ఇద్దరు నవదంపతులు కూర్చొని వున్నారు. ఊరికే తళ

TJL-A846



జమ్మివారి లివర్‌క్యూర్

—పరిశోధించి, వాడి ఋజువు చేయబడింది.

మన దేశంలో పిల్లలకు ప్రాణహానికరమైన జబ్బులలో లివరు జబ్బు ముఖ్యమైనది.

కామెర్లు, లివరు పెరగటం మొదలైన లివరు జబ్బులన్నిటికీ జమ్మివారి 'లివర్‌క్యూర్' మేలైన ఔషధమని ఋజువు చేయబడింది.

తుత్తునాగము, ఇనుము, బోరాన్, కాల్షియం మొదలైన లోహాల ధాతువులు చేర్చబడిన జమ్మిన 'లివర్‌క్యూర్' శాస్త్రప్రకారం తయారైన ఆయుర్వేద ఔషధము.
ఇది జ్వరనివారిణి. జారీ మూత్రవిసర్జనకు సహాకరిస్తుంది.
పిల్లల లివరు జబ్బులకు జమ్మివారి 'లివర్‌క్యూర్' బాగా జబ్బులను కుదిర్చి లివరుకు బలాన్ని కలిగిస్తుంది.

పిల్లల లివరు సంబంధమైన రోగాలకు జమ్మివారి 'లివర్‌క్యూర్' అమోఘమైనదని భారతదేశంలో మంచి అనుభవజ్ఞులైన వైద్యులందరూ అంగీకరించారు.
జమ్మివారి 'లివర్‌క్యూర్' పిల్లల లివరు రోగాలకు వాటివాటి ప్రత్యేక లక్షణాలు, పరిణామాలు, పరిస్థితులనుబట్టి మూడు రకాలుగా లభిస్తుంది.

జమ్మివారి 'లివర్‌క్యూర్' —
70 సంవత్సరాలుగా నమ్మకమైన ఔషధము:

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్స్, మద్రాసు-4
తయారుచేయువారు: జమ్మి ఫార్మస్యూటికల్స్, మద్రాసు-25.

కాయలు రెండూ దగ్గరగా పెట్టేసుకుని వూ ఒకటే మాట్లాడేసుకుంటున్నారు, రహస్యంగా! నా పక్కనే ఎవడో కూర్చుని వున్నాడు. వాడికి దాదాపు నలభై యేళ్ళుంటాయి. గళ్ళలుంగీ కట్టేడు. బనీను వేసుకుని వున్నాడు. మెలి తిరిగిన మీసాలున్నాయి. కళ్ళేమో చింతనిప్పుల్లా ఎరుపెక్కి వున్నాయి. వాడు నోరు తెరిచినప్పుడల్లా చవకబారు సారాయి వాసన గుప్పుమంటూంది. ఎవడో నాటు రౌడీయో, గుర్రబ్బండివాడో అయివుంటాడు. నా ఖర్మకాకపోతే—ఈరోజు వాడి ప్రక్కని నేను కూర్చోవడం! సరదాకి బస్సెక్కిన ఫోర్డు దొరగారి దత్తపుత్రుడిలా డిగ్నిఫైడ్‌గా కూర్చోడానికి ప్రయత్నించేను, సీరియస్‌గా చిన్న దగ్గు దగ్గి నేను చాలా హై ప్లేన్ లోని వాణ్ణని వాడికి తెలియబరచేను. గళ్ళ లుంగీవాడు నావేపు ఓసారి చూసి—మళ్ళీ ముఖం అటు తిప్పుకున్నాడు. వెధవ టెక్కూ పీడానూ! అసలీ బస్సులెక్కడం అంత బుద్ధితక్కువ పని మరొకటి లేదు. ఎక్కడ లేని అలగా జనమూ యిక్కడే వుంటారు.

పాంటు కుడిజేబులో కాపర్సూ, ఎడంవేపు జేబులో రెండు లెటర్సూ వున్నాయి. ఆ రెండు లెటర్సూ ఇవేళే వచ్చేయి. ఒకటి మా మావయ్య కూతురు రాసింది. రెండోది మా తమ్ముడు రాసేడు. జేబులో చెయ్యి పెట్టి రెండుత్తరాలూ తీశాను. మొదట – మా మావయ్య కూతురు రాసిన వుత్తరం మడత విప్పి మళ్ళీ మరోసారి చదవడం ప్రారంభించేను.

'బావా,

నేను నీకు గుర్తున్నానా? నేనింకా ఓణీలూ గ్రటా వెయ్యనప్పుడూ, నాకు పదేళ్ళే వయసున్నప్పుడూ నన్ను చూశావు. నా వుత్తరం చూస్తే బహుశః నీకింకా ఆ రూపమే గుర్తుకి వస్తుందేమో! నిన్ను చూసి యిప్పటికి పదిహేనేళ్ళు గడిచిపోయాయి. నాకిప్పుడు పాతికేళ్ళు. నాన్న సంగతి తెలుసుగా...రోజూ ఆ దిక్కుమాలిన సారా తాగి, ఇంటికి ఏ అర్ధరాత్రో వస్తున్నాడు అమ్మ సరేసరి. తాటి చెట్లలా యెదిగిన ముగ్గురు కూతుళ్ళనీ చూసి మతి పోగొట్టుకుంది. ఈ లోకం ధ్యాసే వుండదు. ఒకోసారి మమ్మల్ని చూసి — ఫిట్సొచ్చి పడిపోతుంది. ఒకో దేవుడికి

లతిలం

ఒకో వారం కేటాయించి—వారానికీ యేడు సార్లు ఒంటిపూట భోజనాలు చేస్తున్నాము. దీనికి తోడు మా నాయనమ్మ సాధింపు...'మీకింకా పెళ్ళిళ్ళు ఏంవిటర్రా... గజ్జెల గుర్రాల్లారా! మీ నాన్న ఓ పెద్ద మూట తెచ్చి మీకు పెళ్ళి చేస్తాడనుకుంటున్నారా? ఏ సాయిబ్బు నేనా ప్రేమించి లేచిపోండే!!' అంటూ వినరాని అనరాని మాటలు అంటూంది. బావా, నన్నీ పంజరం నుంచి, ఈ పాతెగూడు నుంచి ఎలాగేనా తప్పించు బావా! నాకు బుద్ధెరిగిన దగ్గర్నుంచీ నిన్నే ఆరాధిస్తున్నాను. నీ తోడిదే నాలోకం అని భావిస్తున్నాను. నీకు మా కుటుంబం తెలుసు మా ఆర్థిక పరిస్థితులూ తెలుసు. నువ్వు— డబ్బుతోనే లోకం— అనుకునే మనిషివి కావు. నాకు తెలుసు. నన్నీ దారిద్ర్యం నుంచీ, ఈ కత్తుల కోటలోంచీ రక్షించు బావా. రక్షించు!

ని
నాగరత్నం,

—ఈ వుత్తరం మడిచి యింకో వుత్తరం తీశాను ఇది మా తమ్ముడు రాసింది.

'అన్నయ్యా,

అనేక నమస్కారములు. నన్నో పెద్ద డాక్టర్ని, చేయాలని మీరంతా ప్రయత్నించారు. అందుకు తగ్గట్టుగా నేనూ చదివి క్లాసు తెచ్చుకున్నాను. తెచ్చుకుంటే మాత్రం యేం ప్రయోజనం? సీట్లని డబ్బు పెట్టి కొనుక్కోలేని వాళ్ళం. చచ్చి 'చెడీ బి. ఎస్సీలో సీటు సంపాదించుకున్నాము. దొరకగానే సరా, కొనాల్సిన పుస్తకాలూ— కట్టాల్సిన ఫీజలూ యివన్నీ చూస్తే — నాకు భయమేస్తోంది నువ్వు వుండే పరిస్థితులూ తెలుసు. నాన్నగారి ఆర్థిక పరిస్థితులూ నాకు తెలుసు. మిమ్మల్ని ఏ మొహం పెట్టుకొని మాటి మాటికీ డబ్బు పంపమని రాసేది? పోనీ— మీరు తిండి మానుకుని అయినా నాకు మిగిల్చి పంపుతారు ..మీ ఆకలి కడుపుల మీద— మీ నుదుటి చెమట మీద— నేను సంపాదించుకోబోయే ఆ డిగ్రీ నాకేం ఒరగబెడుతుంది? అది చేతపుచ్చుకొని కాళ్ళరిగేలా ఉద్యోగంకోసం తిరగడమేగా! తిరిగితే మాత్రం దొరుకుతుందా? ... అన్నయ్యా నాకీ చదువూ వద్దు. చట్టుబండలూ వద్దు. నాకేదైనా రాళ్ళు మోసే పనో బళ్ళు లాగే వుద్యోగమో చూడన్నయ్యా! నీతోపాటు నేనూ ఓ నాలుగు 'రాళ్ళు' సంపాదించి—ఇంతో అంతో మన కుటుంబానికి సాయపడ్తాను. ఇలా రాసినందుకు ఇంకోలా అనుకోకు. ఈ పరిస్థితిలో —ఇదే మంచిదేమో అన్పిస్తోంది...ఈ వుత్తరం అందగానే జవాబు రాయి.

ఇట్లు
శంకరం'

—ఈ వుత్తరం కూడా మడిచి జేబులో పెట్టుకున్నాను. ఇవి వుత్తరాలా? కావు. రెండు శూలాలు. కారంలో పొర్లించి కనుగుడ్లవేపు భయంకరంగా వస్తోన్న రెండు ఇనుప గునపాలు. గుండెల్ని పిండిచేసి ఆలోచనల్ని శూన్యమూ, అంధకారబంధురమూ చేసే రెండు నగ్నసత్యాలు. ఆశల పువ్వుల తోటలో కత్తుల వంతెనలు. ఆశయాల జీవన సంగీతంలో అగాధమయిన ఎలిజీలు. ఈ శూలాల్ని, ఈ గునపాల్ని, ఈ కత్తుల వంతెనల్ని, ఈ విషాద గీతాల్ని అంతం చెయ్యాలి. ఆదివారంనాడు పై అన్నింటికీ చరమగీతం పాడెయ్యాలి. ఇంకో అయిదు నిముషాల్లో బస్సు జెట్ స్పీడుతో బయల్దేరుతుంది. మరో అరగంటలో మింటులో దిగుతాను. మరొక్క పది నిముషాల్లో ముచ్చటగా మూడో రౌండు వేసుకుని—ఈపీ ఫెయిర్లో అసిజీగా వెయిట్ చేస్తున్న బ్రహ్మంగారి ముందుంటాను. ఇద్దరమూ కలిసి ఓ అరగంటసేపు డిస్కస్ చేసి అయిదు నెంబర్లు సెలక్ట్ చేస్తాం. మరో ఇరవై నాలుగు గంటల్లో నా బేగ్‌లో లక్షలు నిండుతాయి ఇంపీరియల్లో డాన్స్ చూస్తూ డైన్ చేస్తాం అప్పుడే జానీవాకరో అరిస్టోక్రాటో వేసుకుంటాం

వెంటనే ఆ రాత్రే — నాగరత్నానికో వుత్తరం, శంకరానికో వుత్తరం రాసి పడేస్తాను. నో. నో. టెలిగ్రాములు యిస్తాను. 'నో ఫియర్. మనీ హియర్' అని ...లక్షలు!

ఇప్పుడు నా దగ్గర ఫిఫ్టీ కాపర్సే వున్నాయి. అది వేరే విషయం నేను రేపటి సంగతి చెబుతున్నాను. మనిషికి గతజల సేతుబంధనం వుండరాదు. ముందు చూపు

వుండాలి. ఇప్పుడు చేతిలో కాస్త డబ్బు లేక పోవచ్చు రేపీపాటికి చేతులనిండా కనకమహాలక్ష్మి తాండవమాడదూ?

డియరెస్ట్ నాగరత్నం, డోన్ట్ వర్రీ. తొందరపడి ఏ సాయబ్బుతోనూ లేచిపోకు. నేనున్నాను. ఈ కుళ్ళు ప్రపంచానికి దూరంగా కొండల్లోంచి సురిగిసురిగి వాగులుగా మారే నీరంలో— ఓ బుల్లి పడవలో నీతో కూర్చుని ప్రేమయాత్ర చేయబోయే రోజు దగ్గర్లోనే వుంది. శైలసంఘాల దారుల్లో మబ్బుల మాలికల్లో మనం తేలియాడే రోజులు అనతిదూరమే సుమా! నీ చెక్కుటద్దాల అరుణిమని నేను పెదాలతో అద్దుకునేవేళ అత్యంత దూరం కానేకాదు. సాగరసమీప గుహాంతరాల్లో మన కేళీవిలాసాలూ, ఆలింగనలూ చుంబనాలూ ఫలించని కలలు ఏన్నడూ కావు! నాగరత్నం, వెయిట్ ఫర్ మీ!

తమ్ముడూ, నా చిట్టి తమ్ముడూ! వద్దురా నీ కంత నిరాశ! కొన్నాళ్ళు ఓపిక పట్టు. శ్రద్ధగా చదువు. రాజకీయాల్లోనూ, సాంసారిక సమస్యల్లోనూ బుర్ర పాడు చేసుకోకు. నువ్వు మాస్టర్ ఆఫ్ సైన్స్ అవాలి. నిన్ను ఫారిన్ పంపిస్తా. డబ్బుతో కావలసిన పని నీకేదున్నా, క్షణాల మీద జరిపించేస్తా. తొందరపడకు. చదువు మానెయ్యకు నువ్వు కలకాలం సుగంధం వెదజల్లే పువ్వుగా పరిణతి చెందాలి. ఇంత వేగిరం వాడిపోవద్దురా తమ్ముడూ, వాడిపోవద్దు!

•

నా పక్కనున్న గళ్ళ లుంగీవాడు కొంచెం కదిలేడు. దౌర్భాగ్యుడు. ఏరక్ని ఎన్ని సీసాలు ఖాళీ చేసేడో, గుడ్లగూబలా కళ్ళూ వీడూను! వున్నవాడు వూరుకోకుండా 'మణి ఎన్నాంగో?' అన్నాడు. వాచీ చూసి చెప్పాను.


సాయంకాలం ఆరు దాటింది. శీతాకాలం కాబట్టి త్వరగా పొద్దెక్కింది. అప్పుడే చుట్టూ చీకట్లు ముసురుకుంటున్నాయి.

గళ్ళ లుంగీవాడు మళ్ళీ నావేపు తిరిగేడు. 'ఎంగపోరింగే?' అన్నాడు బండగొంతుకతో. నే నెక్కడికెళ్తే వీడికేం? 'టంకసాల' అన్నాను ముక్తసరిగా. నాకు వాడితో మాటలు పెంచుకోవడం ఇష్టం లేదు. వాడి పక్కని కూర్చోవడమే పెద్ద చికాగ్గా వుంది. దానికితోడు మాటలు ఒకటా? కొంపదీసి వీడుకూడా మింట్‌దాకా వస్తాడు కాబోలు! దారి పొడుగునా సారాయి సువాసన భరించాల్సిందేనా?

డ్రయివరూ, కండక్టరూ ఇంత వేగిరం వచ్చేట్టు లేరు. బస్సుమాత్రం జనంతో కిటకిటలాడిపోతూంది. ఏం తోచక జేబులోంచి రేస్‌బుక్ తీశాను ఇది రేస్‌బుక్ కాదు, అశ్వమేధ యాగాతురులికి అనర్ఘమైన రత్నం.

రేపాదివారం జరగబోయే రేసుల్లో పాల్గొనే గుర్రాల వివరాలున్నాయందులో. ఫస్ట్ రేస్‌లో ఏవో నాలుగున్నాయి. అవంత ముఖ్యంకాదు. తర్వాత జరిగే అయిదు రేసులే నాకిప్పుడు కావలసినవి. మొట్టమొదట పదకొండు గుర్రాలు పరుగెడుతున్నాయి. వాటిల్లో ఫస్ట్ లక్‌నిగానీ, జిప్సీ రోజ్‌నిగానీ సెలక్ట్ చేసుకోవచ్చు. తర్వాత రేసులో మూన్‌రాక్ గ్యారంటీ విన్. మూడో రేసులో ఆరే గుర్రాలున్నాయి. ఆరింట్లో రెండు గుర్రాలు ప్రామిసింగ్‌గా కనిపిస్తున్నాయి. స్టార్ హెవెన్ గానీ, ఫ్లయింగ్ లోచిన్వార్‌గానీ విన్ చేయవచ్చు. స్టార్ హెవెన్ ప్రోగ్రెస్ రికార్డ్ చాలా హోప్‌ఫుల్‌గా వుంది. దాన్నే చూడాలి. నాల్గో రేస్ కొంచెం క్లిష్టంగా వుంటుంది. హేమాహేమీలైన పన్నాలుగు గుర్రాలున్నాయందులో. సుకియాకీ, గ్లేజ్‌డ్ రిచ్చిన్, సమ్మర్ వైన్, కోహిమా— అన్నీ ప్రామిసింగ్‌గనే కన్పిస్తున్నాయి. సమ్మర్‌వైన్‌మీద ఓ కాంబినేషనూ— సుకియాకీమీద ఓ కాంబినేషనూ తీసుకోవచ్చు. తర్వాత దాంట్లో బ్లాజన్‌షవర్ విన్ చేసి తీర్తుంది. బ్లాజన్‌షవర్ కాక రాయల్‌షూట్ కూడా వుంది ఇందులో. డర్టీ రాయల్ షూట్‌ని నమ్మకూడదు. దీన్ని నమ్మేకాదూ, గత సారి నేను రెండొందలు పోగొట్టుకున్నదీ! లేకపోతే అంత దూరమూ బాగానే పరుగెత్తి రీచింగ్‌పాయింటుదగ్గర 'కిస్‌మి డార్లింగ్'తో ఓడిపోవడమా? అదీ— ఫోటోఫినిష్‌తో!... బ్రహ్మంగారుకూడా బహుశా నాలాగే ఆలోచిస్తూండి వుంటారు.

డ్రయివర్ ఎప్పుడొచ్చేడో యేమిటో బస్సు బర్రుమని స్టార్టు అయింది. రాకెట్‌లాగా ముందుకి దూసుకుపోయింది. నలభై అయిదు పైసలిచ్చి మింట్‌కి టికెట్టు తీసుకున్నాను. నా పక్కనున్నవాడు వాల్టాక్స్ రోడ్‌దాకా టికెట్టు తీసుకున్నాడు. టికెట్టుని పది మడతలుచేసి చెవిమీద దోపుకున్నాడు. వెధవస్తాయిలు. నేను నా చేతిలోవున్న పుస్తకాన్ని తెరిచి చూడసాగేను. చూస్తున్నానేగాని నాకేం కన్పిస్తున్నాయి? అక్షరాలా, కానే కాదు, గిండీ రేస్‌కోర్స్ ఎంక్లోజర్‌లో తీర్థప్రజలా జనం, ఫీల్డులో గేలప్‌చేసే గుర్రాలు, పువ్వుల తోటలో కత్తులబాటమీద నడవలేని నాగరత్నం, వాడబోయే గులాబీలాంటి నా తమ్ముడు శంకరం, విన్నప్‌రాఫీ, స్వీట్ రిప్పీ, సెక్సీ సబీనా, అరిస్టోక్రాట్ ద్రవపు రంగూ,



వాలుగో రొండు అయిపోయి మెడ వంచేసిన బ్రహ్మం...ఈ బొమ్మలు ఒకదాని మీద ఒకటి-నా కెదురుగా వున్న పుస్తకం మీద మూపరింపోజ్ అవుతూ కన్పిస్తున్నాయి.

కోయిల్ దగ్గర బస్సాగింది ఒకరో ఇద్దరో ఎక్కేరో లేదోగాని కండక్టరు కయ్యిమని విజిల్ వేశాడు. డ్రయివర్ రయ్యిన బస్సు పోనిచ్చేడు. బస్సులో సూది మొన మోపేందుక్కూడా చోటు లేదు. జనంతో కిటకిటలాడిపోతూంది. ఎదురుగుండా సీట్లోని నవదంపతులు వాళ్ళ బాధలో వాళ్ళున్నారు. గావ్స్ థియేటర్ స్టేజి దగ్గర బస్సు ఆపకుండానే పోనిచ్చాడు కండక్టరు. కాసింత దూరం పోయేక స్టేజి కాని చోట బస్సాపేడు. ఇక్కడ అందరికీ టిక్కెట్లు ఇచ్చిం తరవాతగాని, బస్సు 'బయల్దేరదన్న మాట!

అయిదు నిమషాలు గడిచేయి ఇంతలో నా కుడిపాదం మీద ఏదో పడినట్టు బరువుగా అన్పించింది. ఏమిటా అని కొంచెం వంగి చూశాను. ఉబ్బెత్తుగా వున్న ఓ అందమైన మనీపర్సు! యాదాలాపంగా చూసినట్టు చుట్టూ చూశాను. అందరూ ఎవరి గొడవలో వాళ్ళు వున్నారు. మెల్లిగా బూటు కాలిని దానిమీద వేశాను. ఆ వెయ్యడం ఎంత అప్రయత్నంగా వేశానో నాకేతెలేదు. ఆ పర్సు నాది కాదు. దానిమీద నాకెంత మాత్రం హక్కులేదు. నేను

లక్షలు

చేస్తున్నది దొంగతనం అని వేరే ఎవరూ చెప్పక్కర్లేదు. కాని, చెయ్యాలనిపించింది. చేస్తేనే తప్ప వేరు మార్గం లేదు. రేపాది వారం రేసులికి వెళ్ళాలంటే డబ్బులేదు. నాకోసం నా అదృష్టదేవత ఈ రూపంలో వచ్చిందేమో...ఏమో! హూ నోస్?

కండక్టర్ వెనక నుంచి 'రై-రైట్' అని అరిచేడు. మళ్ళీ ముందుకి సాగింది బస్సు... నా ఆలోచనలు పరిపరి విధాల పోసాగినై. పర్సులో కనీసం రెండు వంద లేనా వుండి వుంటాయి. రేపు రేసుల్లో ఇరవై జాక్‌పాట్ టికెట్లు కొనొచ్చు. ఇరవైలోనూ కనీసం ఒక్కటైనా పలకదా? ఏ ఒక్కటి పలికినా లక్షలు - రెండుసార్లు కేరీఓవర్ అయిన జాక్‌పాట్ పూల్ కొట్టి తీరుతాను. గ్యారంటీ తప్పదు!

నా పక్కనున్న గళ్ళలుంగీవాడు నావేపు ఓసారి చూసి మళ్ళీ అటువేపు మొహం తిప్పుకున్నాడు. రౌడీ రాస్కెల్. కేడీ నంబర్ వన్‌లా వున్నాడు. పవర్‌హౌస్ స్టేజి దగ్గర బస్సు ఆగింది. మళ్ళీ బస్సు బయల్దేరేంతలో ఎవరో బస్సులో వున్నవాడు 'హోల్డాన్ హోల్డాన్' అంటూ కేకలేశాడు. దాంతో ఠక్కున బస్సాగింది బస్సు ముందు భాగంలో నిలబడ్డ సర్దార్జీ ... క్రుద్ధుడై, 'కోయీ మేరా పాకెట్ మార్‌దియా' అని హిందీలోనూ—'సంబడీ స్టోల్ మై పర్స్' అని ఇంగ్లీషులోనూ సంధిపేలాపన మొదలెట్టాడు.


పక్కనే నిలబడ్డ ఓ సూట్‌వాలా గొడవలో జోక్యం కలగజేసుకున్నాడు. సర్దార్‌జీని ప్రశ్న మీద ప్రశ్న వేశాడు. అతనిచ్చిన జవాబుల్ని బట్టి తెలిందిది:

అతను ఢిల్లీనుండి దక్షిణదేశ యాత్రకి వచ్చాడు. రైల్వేలో పని చేస్తున్నాడు. సరాసరి ఢిల్లీ నుంచి మద్రాసులో మొదటి సారి దిగేడు. ఏమైనా షూటింగ్‌లు చూద్దామని స్టుడియోలమీద పడ్డాడు. పర్సులో అయిదువందలవరకూ వుంది. అదీ సంగతి!

'ఈ బస్సులోనే పోయిందా—వేరే ఎక్కడేనా పోగొట్టుకున్నారా' అని వాకబు చేశాడు సూటువాలా.

సర్దార్జీకి ముచ్చెమటలు పోస్తున్నాయి. గొంతుక తడారి పోయింది గాబోలు నోటంట మాట వెంటనే రాలేదు. బస్సు వెనకభాగంలో వున్న ఆడవాళ్ళ సీట్లకేసి వుండుండి చూస్తున్నాడు. అక్కడ సల్వార్, కమీజ్ వేసుకున్న యువతి సర్దార్జీని ఆందోళనగా చూస్తోంది ఆమె పక్కనే అయిదేళ్ళపాప, ఏడాది అబ్బాయి వళ్ళోనూ వున్నారు. అతని భార్యాపిల్లలూ కాబోలు... రుమాలుతో ముఖం తుడుచుకుని తను నిలబడ్డచోటనే కింద వెతికాడు...ఎక్కడ పోయిందో గుర్తుకి తెచ్చుకోడానికి ప్రయత్నించేడు సంగతి తెలుసుకున్న డ్రయివరూ, కండక్టరూ పర్సు ఎవరికైనా దొరికితే యిచ్చెయ్యమంటున్నారు. బస్సులోని జనం రకరకాల వూహాగానాలూ, కథలూ ప్రారంభించేరు. నేను మాత్రం నిర్వికారంగా నిశ్చలంగా అటు చూస్తున్నాను. దాదాపు అయిదు వందలున్న ఆ మనీపర్సు నా కాళ్ళదగ్గిర భద్రంగానే వుంది. ఆ పంజాబీ యువకుడికేసి చూశాను. ఆత్రుతతో భయంతో — సందేహాస్పదంగా అందర్నీ చూస్తున్నాడు.

సూటువాలా మళ్ళీ ఇంటరాగేషన్ ప్రారంభించేడు. సర్దార్జీ బస్సెక్కేముందు పర్సు వుందో లేదో చూసుకోలేదన్నాడు. అయితే అది అంతకుముందే ఎవరో కొట్టెయ్యడంగానీ, పోవడంగానీ జరిగి వుండాలని సూటువాలా తీర్మానించేశాడు. సూటువాలాకి మనస్సులోనే థాంక్స్ చెప్పాను. ఇక్కడ బస్సు వెంటనే దిగిపోయి-ఇంతకు



ముందు ఎక్కడెక్కడ తిరిగేరో— అక్కడ పర్సుకోసం వెతకమనీ, ఒకవేళ దొరక్కపోతే దగ్గర్లో వున్న పోలీసుస్టేషన్లో రిపోర్టు ఇవ్వమనీ మూటువాలా ఓ సలహా యిచ్చిపారేశాడు.

సర్దార్జీ కాసేపు ఆలోచించేడు. భార్య వేపు చూసి పంజాబీలో యేదో అన్నాడు. పిల్లాడిని ఓ చేత్తో ఎత్తుకుని, మరో చేత్తో పాప భుజంమీద చెయ్యివేసి నిలబడింది. సర్దార్జీ గెడ్డం సవరించుకుంటూ ఇంగ్లీషులో చిన్న ప్రసంగం చేసేడు. మూటువాలా దాన్ని ముందు తమిళంలోకీ, తర్వాత తెలుగులోకీ అనువదించేడు. దాని సారాంశం ఇది.

'అయ్యలారా! నేను ఇక్కడో ఇంకెక్కడో మొత్తానికి పర్సు పోగొట్టుకున్నాను. దాంట్లో దాదాపు అయిదువందల రూపాయిలున్నాయి. డబ్బు పోయినందుకు అంత విచారంలేదు. కాని ఆ పర్సులో నా రైల్వే పాసుంది. అదిగాక గతించిన నా తల్లిగారి ఒకేఒక్క ఫోటోవుంది. ఈ రెండూ నాకు అతి ముఖ్యమైనవి. ఒకవేళ పర్సు ఎవరికైనా దొరికితే—పాసూ, ఫోటో ఈ రెండూ నాకు పోస్టులో పంపినా చాలు. నేను సెంట్రల్‌స్టేషన్ దగ్గర ఎవరెస్టు లాడ్జిలో భార్యాసమేతంగా బసచేసివున్నాను. నేనింకో నాలుగురోజుల వరకూ అక్కడే వుంటాను. శలవు!'

—అనేసి అందరి వంకా ఓసారి ప్రార్థనాపూర్వకంగా చూసి బస్సు దిగేడు. వెనకే అతని భార్యా పిల్లలూ దిగారు. ఈ పంజాబీ ఆవిడ యెవరో గాని ఘటికురాల్లాగే వుంది. భర్త డబ్బు పోగొట్టుకున్నాడని తెలిశాక కూడా ఎంత నిబ్బరంగా బస్సు దిగింది! ఇదే మనవాళ్ళయితేనా, ఎవరో కాలంచేసినట్లు రాగాలాపన చేసేవాళ్ళు. ఏలా అయినా పంజాబీ గరల్స్ ఆర్ బ్రేవ్ గరల్స్!

మళ్ళీ బస్సు బయలుదేరింది. మనస్సులో అనేక ఆలోచనలు. కంగారు ప్రారంభమయింది. కాళ్ళ దగ్గర వున్న మనీపర్సు చేతుల్లోకి తీసుకోవడం యెలా? ఆ పంజాబీ దంపతులు డబ్బుల్లేకుండా మళ్ళీ ఢిల్లీ యెలా చేరుకుంటారో పాపం! పాపమేమిటే, ఆ అమ్మాయి మెడలో బంగారం నెక్లేస్ వుందిగా. అమ్ముకుంటే యెంత లేదన్నా ఓ నాలుగొందలు వస్తాయి. దర్జాగా వెళ్తారు ఢిల్లీకి.

అంతలో చటుక్కున మెరుపులాంటి అయిడియా వచ్చింది. చేతిలోవున్న పుస్తకం మూసేసి వళ్ళో పెట్టుకున్నాను...ట్రస్టుపురం స్టేజి దగ్గర పెద్ద కుదుపుతో బస్సాగింది. పాదాల దగ్గర పడేట్లు పుస్తకం జార్చేను. వంగి పుస్తకం తీస్తున్నట్టు నటిస్తూ—పర్సుని పుస్తకం మధ్యలో ఇరికించేను. గుండెలు ఒక్కసారి...కొద్దిసేపే దడదడమన్నాయి.

అబ్బ...హయ్య!

గుండెల్లోంచి పదివేల టన్నుల బరువు ఒక్కసారి దిగినంత హాయిగావుంది. పక్కనున్న గళ్ళ లుంగీవాడు తల నాకేసి తిప్పేడు. కొన్ని క్షణాలు నాకేసి తీక్షణంగా చూశాడు. అంటే నా రోమర్‌వాచీనీ, నా బ్లాక్ కలర్ టెర్లిన్ స్లాక్‌నీ, గ్రే కలర్ టెర్లిన్ పాంటునీ పరీక్షగా చూశాడు. డర్టీ రోగ్. దొంగ వెధవ. ఏమిటా పరీక్ష ?!

లిబర్టీ స్టాప్ దగ్గర బస్సాగి మళ్ళీ బయల్దేరింది. కోడంబాకం బ్రిడ్జి మీంచి జుయ్‌మంటూ దూసుకుపోతూంది. నా

ఒళ్ళు ఎక్సయిట్‌మెంట్‌తో తేలికయిపోతూంది. కాళ్ళు తిమ్మిరెక్కినట్టు మొద్దుబారిపోయేయి. బస్సు కోడంబాకం బ్రిడ్జి దాటింది.

నాగరత్నం, డోంట్ వర్రీ!
శంకరం, నో ఫియర్?
ఫస్టు లవ్, కమ్ కమ్!
మూన్‌రాక్, కమాన్ బేబీ కమాన్!
స్టార్‌హెవెన్, రారా బాబూ రా!
సమ్మర్‌వైన్, గేలప్—గేలప్!
బ్లాజమ్ షవర్, అవ్‌రె బేటా అవ్!

మిస్టర్ పాపారావ్ ఆఫ్ విజయవాడా, వన్ ది జాక్‌పాట్. రూపీస్ ఫయివ్ లేక్స్, ఎయిటీనైన్ థౌజండ్, వన్ హండ్రెడెండ్ థర్టీ నైన్ పాయింట్ ఫిఫ్టీ పైసే!!!

'టాక్సీ.'

'సార్.'

'ఎగ్మోర్. హోటల్ ఇంపీరియల్!'

....

'బేరర్, తాండూరీ చికెన్. కేష్యూ నెట్స్. స్పెన్సర్ సోడా టూ బాటిల్స్. దట్సెనఫ్ ఫర్ ది ప్రెజెంట్!'

'డియర్ పాపారావ్, ఓపెనవ్ ద బాటిల్!'

'ఎస్.'

'ట్...ష్‌ష్‌క్క్!'

'కమాన్ మధూ, సింగ్ మీ ఏ సాంగ్ ..ఏ స్వీట్ సెక్సీ సాంగ్!'

లకలు

'ఛీరప్ సెబీనా, సెక్సీ సబీనా! స్పే యువర్ హిప్స్ ఇనే జెట్ స్పీడ్. ఓ—నో! స్టీల్ స్పీడ్...య్యా...య్యా...దట్స్ గుడ్!'

'వేరేజ్ రాఖీ? మై డార్లింగ్ డాన్సర్ ...బక్సమ్ బ్యూటీ రాఖీ...వేరీజ్ షీ?!'

బస్సు ఓసారి ఆగింది.

మళ్ళీ బయల్దేరింది.

నా ఒళ్ళంతా మైకంలో వున్నట్టుంది.

ఈ వెధవ బస్సులో మరింక ముందుకి పోలేను ... ఇక్కడ ఎక్కడేనా దిగిపోయి, టాక్సీలో పోవడం బెస్టు! టాంక్‌రోడ్ మొదట్లో బస్సాగింది. గబుక్కున లేచి బస్సు దిగిపోయేను. దూరంగా గుడిసెల్దగ్గర 'పబ్లిక్ న్యూసెన్స్' చేసే ఇద్దరు ముగ్గురు ఆడవాళ్ళు రంగు వెలిసిన చీరల్లో వున్నారు. అల్లంత దూరాన పీకలదాకా తాగిన వాడొకడు కుళ్ళుకాలవ పక్క పడుకుని అర్థం కాని భాషలో ఏదో పాడుకుంటున్నాడు. నేను దిగిన బస్సు ముందుకి సాగిపోయింది...ఆ ప్రదేశం దాదాపు నిర్మానుష్యంగానే వుంది. అంతలో వెనక అడుగుల చప్పుడు వినిపించింది. త్రుళ్ళిపడి వెనక్కు తిరిగాను.

గళ్ళలుంగీవాడు!

నా గుండె గుభేలు మంది. రాస్కెల్. వాటా కోసం వచ్చేడు కాబోలు! నేను ఎంతో శ్రమపడి, రిస్కు తీసుకుంటే — దొరగారిలా వాటా కోసం వచ్చాడు! బాస్టర్డ్!!

వాడు దగ్గరగా వచ్చి నా షర్టు పట్టుకున్నాడు. నేను మాట్లాడలేదు.

'ఏమిటి నీపేరు?' అన్నాడు.

చెప్పేను. చెప్పి, షర్టు మర్యాదగా వదలమన్నాను.

వెధవ, వదల్లేదు.

ఎడంచేత్తో షర్టు అలాగే పట్టుకుని, కుడిచేతిని చాచేడు. 'ఏదీ ఆ పర్సు ఇలాగియ్!!' అన్నాడు.

'ఏమిటీ దౌర్జన్యం?' అన్నాను హీన స్వరంతో.

'ఇస్తావా? నాలుగు తగిలించమన్నావా?'

ఇచ్చాను. షర్టు వదిలేడు. పర్సు జిప్ లాగి, ఫోటో—ఆకుపచ్చని కాగితం తీసి తన బనీను జేబులో దాచుకున్నాడు. మళ్ళీ పర్సు మూసేసి—నా వైపు చూసేడు.


'తెలుగువాడివై పోయేవు గనక బతికిపోయేవు. లేకపోతే చావదన్నేవాడిని. అయినా నీకిదేం బుద్ధి? తిండికి లేకపోతే రిక్షా తొక్కు. లేకపోతే ముష్టెత్తు. అదీ చేతగాకపోతే ఉరిపోసుకుని చావు!' అన్నాడు.

అని, ఆ పర్సుని గురిచూసి, నా ముఖం మీదికి — అక్షరాలా నా ముఖం మీదికి విసిరికొట్టేసి — గబగబ పెద్ద అడుగుల్తో వెళ్ళిపోయాడు...ఆ గళ్ళ లుంగీవాడు!


నా కొక్కసారి కళ్ళముందు పెద్ద మెరుపు మెరిసినట్టూ, నెత్తిమీద పిడుగు పడినట్టూ అయింది.

నెమ్మదిగా వంగి గొంతుకూర్చున్నాను. ఒణుకుతున్న చేతుల్తో నేలమీద పడ్డ పర్సుని — అయిదు వందల రూపాయిలు తన కడుపులో దాచుకునివున్న పర్సుని అందుకున్నాను. దానివంక ఓ నిమిషంపాటు దీక్షగా చూశాను.

గుండెల్లో అంతవరకూ అణగివున్న దుఃఖం ఒక్కసారి పెల్లుబికింది. రంపపు కోతని భరించలేనివాడిలా మోకాళ్ళమధ్య తల పెట్టేసుకుని, గట్టిగా భోరుమని ఏడ్చాను. గుండెబరువు తీరేవరకూ అక్కడే కూర్చొని, అలా ఎంతసేపు ఏడ్చానో నాకే తెలీదు!



నాటిక



సమత

భీశెట్టి లక్ష్మణరావ్

	పాత్రలు	స్వరూప స్వభావాలు	సుమారువయస్సు
1.	భారతమ్మ	సమితి ప్రెసిడెంటు	45
2.	రాము	భారతమ్మ పెద్ద కొడుకు	27
3.	రవి	భారతమ్మ రెండో కొడుకు	25
4.	విలియం	వి. ఎల్. డబ్ల్యు.	30
5.	నాగభూషణం	భూస్వామి	47
6.	దేవయ్య	కంట్రాక్టర్	50
7.	రహీం	నాగభూషణం కుడిభుజం	40

(దృశ్యం: అదొక పల్లెటూరు. స్టేజికి మధ్యగా రచ్చబండ— కుడివేపు భారతమ్మ పూరిల్లు— ఎడమ వేపు శ్రీమంతుడు నాగభూషణం భవంతి వుంటాయ్! నేపథ్యంలోంచి—

జననీ జన్మ భూమిశ్చ.....

స్వర్గాదపీ గరీయసీ.....

— శ్లోకం విన్పిస్తుంది. అది పూర్తి కావడం తోనే తెర తొలగుతుంది. బయట్నుంచి దేవయ్య పరుగెత్తుకొస్తాడు.)

దేవయ్య:— (కంగారుగా) నాగభూషణంగారూ! అయ్యా నాగభూషణంగారూ!

(గదిలోంచి నాగభూషణం వస్తాడు.)

నాగ:— (వస్తూ) ఏమిటోయ్... ఆ కంగారు?

దేవ:— కంగారు కాదండి! కొంప మునిగింది.

నాగ:— ఆ!

దేవ:— అవునండి! భారతమ్మ అన్నంతపనీ చేసి మరీ చూపించింది.

నాగ:— అంటే కరకట్ట వేశారా?

దేవ:— కరకట్ట వేయడం— వరద గండం గట్టెక్కడం అంతా పూర్తయింది. సంతోష తరంగాలతో కేరింతలుకొడ్తూ మరీ వస్తున్నారు— జనం.

నాగ:— అలాగా!

దేవ:— అవునండి! ఆ వంతెన కంట్రాక్టు చేసింది నేను. పెద్దవారుగదాని మీ మాటలు నమ్మి— సిమెంటులో యిసుక మోతాదు పెంచాను. ఫలితంగా, కట్టి మూడు మాసాలైనా కాకముందే వరదకు కూలిపోయిందంటే.....

నాగ:— (నిర్లక్ష్యంగా) ఫర్వాలేదు లేవోయ్!

దేవ:— ఆ !

నాగ:— లేకపోతే ఏమిటయ్యా! కుంభవృష్టిలో వరదొచ్చింది. వంతెన కూలిపోయింది. అందుకు నువ్వేం చేస్తావయ్యా!

దేవ:— అని మీ రంటున్నారు. కాని, గ్రామస్థులు నమ్మతారటండీ! ఉప్పెవలా మీదపడి చంపెయ్యరూ! ఇక నాకు కాంట్రాక్టులు దొరుకుతాయటండీ!

నాగ:— మరేం ఫర్వాలేదు. (ఆలోచిస్తూ) మొత్తానికి కరకట్ట నిర్మించి గ్రామాన్ని కాపాడిందన్నమాట— భారతమ్మ.

దేవ:— అవునండి బాబూ... అవునండి. అన్నమాట అక్షరాలా అమలు జరపబట్టే కదండీ... ఆమెని గ్రామదేవతలా వూరేగించేస్తున్నారీ మాయదారి ప్రజలు. మీ రెన్నైనా అనండి! భారతమ్మ గొప్ప ధైర్యస్తురాలు లెండి. లేకపోతే మగరాయుడిలా అందర్నీ సమీకరించడ మేమిటి!, వరదలో ముందు, కురకడ మేమిటి? ప్రాణాలకు తెగించి కరకట్టను నిర్మించడ మేమిటి? హో... హో....హో...

నాగ: (కోపంగా) దేవయ్యా!

దేవ: అయ్యా!

నాగ:— ఎవరి దగ్గర మాట్లాడుతున్నావో తెల్సా....?

దేవ:— క్షమించండి!

నాగ:— జాగ్రత్త!

(బయట్నుంచి రహీం పరుగెత్తుకొస్తాడు.)

రహీం:— (కంగారుగా) కొంపా మునిగింది సాబ్..!

నాగ:— ఏమిట్రా రహీం?

రహీం:— హంతా హద్గో యీ దేవయ్యగారి వల్లే వచ్చింది సాబ్. వంతెన్ కూలిపోవడం— యీ దేవయ్యే దాన్కి కారణమని ప్రాణాలు తోడుతామంటున్నారు సాబ్— ప్రజలు!

దేవ:— (లబో దిబో మంటూ) అయ్య బాబోయ్!

(సరిగ్గా అదే సమయంలో లోపల 'భారతమ్మకు జై' అన్న నినాదాలు మిన్ను ముట్టాయి.)

దేవ:— (కంగారు పడిపోతూ) నాగభూషణంగారూ! ఇవి చేతులు కావు. నన్ను మీరే కాపాడాలి.

(జనం జేజేలు పలుకుతూండగా భారతమ్మ వస్తుంది. ఆ వెనుక విలియం, రాము లుంటారు.)

విలి:— ఇదిగో! కంట్రాక్టరు దేవయ్య యిక్కడున్నాడు.

రాము:— దేవయ్యా! డబ్బుకి గడ్డి కరిచి గ్రామానికి ద్రోహం తలపెడతావా! నిన్ను . . .

(అమాంతంగా పైకి ఉరకబోతాడు..)

భార:— రాముా! ఆవేశం అనర్థాలకు మూలం! ఏమిట్రా ఆ దుడుకు తనం?

నాగ:— ఉడుకు నెత్తురు కదూ....!

భార:— చూడండి దేవయ్యగారూ! మీ స్వార్థానికి యీనాడు ఎన్ని ప్రాణాలు బలై వుండేవో తెల్సా? పశు, శిశు, వస్తు, ధన ధాన్యాలన్నీ నాశనమై— ఆ వరద ముంపుకి సర్వ నాశనమై పోయేది మన గ్రామం. అందరి సమిష్టి కృషితో— కరకట్ట నిర్మించు కున్నాం గనుక సరిపోయింది. లేకపోతే . . . .

నాగ:— అదే నేను చెప్పబోయేది కూడా . . .! ఏదో పొరపాటు జరిగుంటుంది.

విలి:— సమర్థించ ప్రయత్నించకండి! మీలాంటి వారి ఆసరావల్లనే . . . .

నాగ:— (కోపంగా) విలియం! అనవసరంగా మాటలు మీరు తున్నావ్!

రాము:— లేకపోతే ఏమిటండీ! గ్రామాభ్యుదయానికి పాటు పడవలసిన మీలాంటి శ్రీమంతులు— గ్రామపెద్దలు యితను చేసిన ద్రోహానికి వెనకేసు కొస్తారా? అమ్మ పూనుకోకపోతే గ్రామం

ఏమయ్యేదో తెల్సా?

నాగ:— ఏమయ్యేదేం?

రాము:— అవును. మేసల్లో, పట్నా పరు పుల్లో సుఖ సంతోషా లనుభవించే వీరికేం తెలుస్తుంది లెండి— నిరుపేదల ఘోష!

నాగ:— భారతమ్మా! రాము తరతమ భేదాలు మరచి మాట్లాడు తున్నాడు.

భార:— రామూ! ముందు వెళ్లి ఆ ఎరువుల పంపకం వ్యవహారం చూడు!

రాము:— అమ్మా!

భా:— వెళ్లమంటున్నాను. వెళ్లు!

రాము:— ఊ! (అంటూ కోపంగా—నాగభూషణం—దేవయ్యల వేపు చూసి బయటకు వెళ్తాడు)

భా:— దేవయ్యగారూ! న్యాయం దగ్గర స్వపర భేదంలేదు. ఈ అవినీతి చర్యకు ఫలితంగా మీకు రావాల్సిన బిల్లునురద్దుచేయిస్తున్నాను. (విలియంతో) విలియం! దేవయ్యగారి బిల్లు రద్దు చేయిస్తున్నట్టు ఆర్డరు టైపు చెయ్యమనండి. వెంటనే సమితికి వెళ్లండి.

విలి:— అలాగేనమ్మా (బయటకు వెళ్తాడు)

దేవ:— అన్యాయం భారతమ్మగారూ! అన్యాయం.

భార:— ఏమిటండీ అన్యాయం? మీరు చేసిం దానికం టేనా?

నాగ:— చూడు దేవయ్యా! భారతమ్మమాటం టే మాటే! ఆ విషయాలన్నీ చూసేవాడ్ని నేనున్నానుగా (కనుసైగతో) ముందు నువ్వు వెళ్లు.

దేవ:— తమ దయ!

(అంటూ దేవయ్య బైటికివెళ్తాడు. భారతమ్మ లోనికి వెళ్ల బోతుండగా—)

నాగ:— (ప్రక్కనున్న రహీంతో) రహీం! మస్తాన్లి.... (కళ్లతో ఏదో చెప్తాడు)

రహీం:— అచ్ఛాసాబ్.....! (బంగళాలోని కెళ్తాడు)

నాగ:— (లోనికి వెళ్లబోతూన్న భారతమ్మతో) చూడండి భారతమ్మగారూ! దేవయ్య విషయంలో —సమితి ప్రెసిడెంటుగా మీ కర్తవ్యం, బాధ్యత నెప్పుదగిందే ననుకోండి! కాని...

భార:— ఏమిటండీ..... మీరనేది?

నాగ:— అబ్బే! ఏంలేదు! ఇటువంటి విషయాల్లో మనం కాస్త తటస్థ వైఖరి అవలంబించవడం అవసరం...... అందుకని....

భార:— ఆ! అందుకని...

(ఇంతలో రహీం వస్తాడు. నాగభూషణం చేతిలో ఓ పెద్ద పర్సు వుంచుతాడు.)

నాగ:— (పర్సుతీసి) దేవయ్య బిల్లును కాస్త..... (అంటూ పర్సు యివ్వబోతాడు)

భార:— లంచం యిస్తున్నారా?

నాగ:— మీరలా అనుకుంటే నేనేం చెప్పగలను చెప్పండి! మనలోమనం..... ఏదో మామూలు.....

భార:— అయితే పంతెన కంట్రాక్టు విషయంలో మీకూ భోక్యం వుందన్నమాట! నాగభూషణం గారూ! పెద్దలుమీరు! ఒకప్పుడు ఈ గ్రామానికి ప్రెసిడెంటుగా వ్యవహరించిన వారు! ఇదా మీరు చేయాల్సిన పని?

నాగ:— నిజమే! నేను మాత్రం కాదన్నానా? కాని, ఏం చేస్తాం చెప్పండి. పరిస్థితులను బట్టి సర్దుకుపోతూండాలి.

భార:— అంటే..... దేవయ్య బిల్లును రద్దు పర్చకూడదన్నమాట!

నాగ:— అర్థమైందనుకుంటాను.

భార:— అందుకేనా యీ లంచం? మర్యాదగా తీసికోండి. గ్రామ పురోభివృద్ధికి అధినేతగా ఎన్నుకున్నారీ ప్రజలు. అలాంటి వారి నెత్తిన చేతులువేసి ఖజానాలు నింపుకోబోవడం సహింపరాని విషయం. మరోసారిలా సంఘ విద్రోహకర శక్తుల్ని ప్రోత్సహిస్తే పోలీసు రిపోర్టు యివ్వాల్సి వస్తుంది. జాగ్రత్త (విసురుగా లోనికెళ్తుంది.)

నాగ:— (పళ్లు కొరుకుతూ) చూస్తాను— ఆ నీతీ నిజాయితీ లేమిటో! చూస్తాను! నన్ను తిరస్కరిస్తే......

రహీం:— మాకీ చెప్పండి సాబ్! మేమూ అంతు తేల్చేస్తాం!

నాగ:— తొందర పడకు. సమయమొస్తుంది. భారతమ్మ భర్త పైలోకం వెళ్ళాక యీ ప్రెసిడెంటు పదవి నాకే వస్తుందనుకున్నాను. రూకల్ని మూకల్గా వెదజల్లాను. కాని..... మూర్ఖ ప్రజలు యీమెను సమితి ప్రెసిడెంటును చేశారు. ఆ... ఆసరాతో ప్రజల్ని గుప్పెట్లో పెట్టుకొని సంస్కరణ పంతం, సౌభాగ్యవంతం చేస్తుందట గ్రామాన్ని! అదీ చూస్తామ రా....!

(విసురుగా బంగళాలోనికి వెళ్తారు)

(రాము, రవి నవ్వుకుంటూ వస్తారు— బయట్నుంచి)

రాము:— తమ్ముడూ! నువ్విక్కడే వుండు. (లోనికి చూచి) అమ్మా! అమ్మా! ఎవరొచ్చారో చూడు?

రవి:— (పక్కకు చూచి) అన్నట్టు నాగభూషణంగారు వూళ్లోలేరా అన్నయ్యా?

రాము:— (కోపంగా) ఎందుకు లేరూ? ప్రెసిడెంటు పదవి అమ్మకు రావడంతో కుళ్లి వస్తున్నాడు.

రవి:— అలాగా! ఆ! చూడన్నయ్యా! అడుగుతున్నానని ఏమీ అనుకోనంటే ఒకమాట అడగనా?

రాము:— ఏమిటి రవీ నా దగ్గర సందేహమా?

రవి:— అబ్బే, ఏంలేదు. బియ్యేస్సీ అగ్రికల్చరల్ లో పాసయ్యావు. ప్రయత్నిస్తే పట్నంలో మంచి ఉద్యోగం దొరికేది! కాని, నువ్వేమో యీ పల్లెసీమను వదలి పెట్టేటట్టులేవు.

రాము:— ఓ... అదా నీ సందేహం! చూడు తమ్ముడూ! చదువుకున్న వారంతా పట్నం వేపు మొగ్గు చూపిస్తే— యిక యీ అమాయక గ్రామ జీవుల్ని ప్రభావితుల్ని చేసేదెవరు చెప్పు!

రవి:— అందుకని..... మన భవిష్యత్తును నాశనం చేసుకుంటామా!

రాము:— అలా అని ఎవరన్నారు రవీ?

రవి:— కాకపోతే ఏమిటన్నయ్యా యిది? నీ విజ్ఞానాన్ని కుదువబెట్టి వ్యవసాయంలో కొత్త పద్ధతుల ద్వారా ఏదో సాధిద్దామనుకున్నావు. గ్రామానికి సేవ చెయ్యాలనుకున్నావ్. కాని, ఏం సాధించావో... ఏమో..... అంతా అయోమయంగా వుంది.

రాము:— పొరపడుతున్నావు తమ్ముడూ! నువ్వు స్టేషను నుండి వస్తుంటే— దారిపొడవునా కనిపించే పొలాలు ఈనాడెలా వున్నాయో గమనించావా? పచ్చని పైరులతో ప్రకృతి కాంత పులకిస్తున్నట్టు అనిపించలేదూ! గ్రామస్తుల్లో మునుపటి నైరాశ్యం గానీ, నిస్తేజంగాని మచ్చుకైనా ఉందా? అంటే ఏమిటి? ప్రతిఒక్కరూ కండలు కరిగించి, చెమటోడ్చి పని చేస్తున్నారు. అందుకు సహాయంగా నా విజ్ఞానాన్ని జోడిస్తున్నాను. ఫలితంగా బంగారం పండుతోంది. అమ్మ—సమితి ప్రెసిడెంటయి ఎరువుల సక్రమ పంపిణీ, మేలురకం విత్తనాల సరఫరా—రైతులకు కావలసిన సహాకార సంపత్తులన్నీ సమితిద్వారా కలుగజేస్తుంది. ఇన్ని ప్రగతి దాయక కార్యక్రమాలు యీ గ్రామంలో మునుపు ఎప్పుడైనా చూడగలిగామా తమ్ముడూ! ప్రతి పూరి గుడిసె—ఒక కుటీర పరిశ్రమగానూ, ప్రతి బంజరు నేల పచ్చని పంటపొలంగానూ రూపొందించాలని నినాదమిచ్చారు— మన పూజ్యులు. అందుకు అంకితమై— గ్రామాదికి గ్రామం సర్వతోముఖాభి వృద్ధి చెందుతుంటే.... నువ్వేమో......

రవి:— కాదనను. కాని, నువ్వూ—అమ్మా ఆశించిన యీ ఆశయం నెరవేరుతుందా!

రాము:— 'కృషతో నాస్తి దుర్భిక్షం' అన్నారు— పెద్దలు. అందుకే రవీ! యీనాడు మన గ్రామం యింత కళకళలాడుతోంది. కాస్త ఆలోచించి చూడు! అమ్మ సమితి ప్రెసిడెంటు అయ్యాక ప్రజల్లో ఎంత మార్పు వచ్చిందో! విద్యాభివృద్ధికి గ్రంథాలయం స్థాపించబడింది. పారిశుధ్యపు ఏర్పాట్లు మెరుగు పర్చబడ్డాయి. నిరక్షరాస్యత తొలగించేందుకు ప్రతి తలిదండ్రీ తమ బిడ్డల్ని చదివిస్తున్నారు. మహిళామండలులు ఏర్పరచ బడ్డాయి. సది స్వరావగాహనతో— సోదర భావంతో అంతా సహజీవనం సాగిస్తున్నారు. ఇదంతా మనం సాధించుకున్న ప్రగతి కాదంటావా?

రవి:— ఏమిటో అన్నయ్యా! నువ్వెంత చెప్పినా యీ పల్లెటూరిలో ప్రాక్టీసు పెట్టడానికి నా మనస్సంగీకరించడం లేదు.

రాము:— (ఆశ్చర్యంగా) తమ్ముడూ నీ నిర్ణయం వింటే అమ్మ ఎంత బాధ పడుతుందో తెల్సా?

(భారతమ్మ వస్తుంది.)

భార:— ఎవరరా....? రవీ....!

రవి:— అమ్మా!

(వెళ్లి తల్లి పాదాలకు నమస్కరిస్తాడు.)

రాము:— అమ్మా! తమ్ముడిప్పుడు ఒట్టి రవి కాదమ్మా! డాక్టర్ రవి. యూనివర్శిటీ మొత్తం మీద ఫస్టుక్లాసులో పాసై డాక్టరు పట్టా పొందాడు. ఈ సంతోషసమయంలో గ్రామానికంతా విందు

చెయ్యాలి ఏం తమ్ముడూ! నేను చెప్పింది కరక్టే కదూ!


రవిః— నాదే ముందన్నయ్యా! అంతా అమ్మ యిష్టం!

భారః— మీ సంతోషమే నా సంతోషం బాబూ!

కాని.... ఏందులూ విలాసాలకు దుబారా చెయ్యడం యీ పరిస్థితుల్లో మనకు తగని పని! వీలున్నంత మేరకు పొదుపును పాటించడం— మన ప్రస్తుత కర్తవ్యం!

రాము.— ఏమిటమ్మా యిది? మనం ఒక్కరం పొదుపు చేసినంత మాత్రాన బాగుపడి పోతుందా— దేశం! అంతా నీ భ్రమ.

భారః— ఇంటింట ఒక్కో పువ్వు కలిపితే ఈశ్వరుడికో మాల అవుతుంది. అది మర్చిపోకు! చూడు రవీ! మీ నాన్నగారు యీ గ్రామసౌభాగ్యం



కోసం తన ప్రాణాల్ని పణంగా పెట్టారు. ఆయన గాంధేయవాది. వారి ఆశయాలు, ఆశలు నెరవేర్చ డం బిడ్డలుగా మీా కర్తవ్యం. ఆ ఆశతోనే జీవి స్తున్నాను బాబూ!

రవి:— తప్పకుండా నమ్మా! నా ఆశ, ఆశయం కూడా అదే! పట్నంలో ప్రాక్టీసు పెట్టి లక్షలు సంపాదిస్తాను.

భార:— (ఆశ్చర్యంగా) ఏమిటీ? పట్నంలో ప్రాక్టీసు పెడ్తావా?

రవి:— అవునమ్మా! లేకపోతే ఈ గ్రామంలో ఏముంది చెప్పు! మంచి పార్కులుగానీ... కాఫీ క్లబ్బులుగానీ.... కనీసం మంచీ మర్యాదా తెల్సిన



సమత

మనుషులు గానీ.....

భార:— ఇదేనా నీ ఉద్దేశం ? గ్రామసీమల గురించి, పల్లె ప్రజల గురించి చాల తప్పుగా అర్థం చేసుకున్నావు రవీ! ఇదా యిన్నాళ్ళ నువ్వు కష్టపడి ఆర్జించిన విజ్ఞానం? ఇది నీవంటి విద్యాధికుడు అనతగ్గ మాటలేనా? డబ్బు—డాబు, దర్పం గురించే ఆలోచించావు గానీ.... మమతా మానవ త్వాలకు పుట్టినిల్లయిన పల్లెసీమల్ని అర్థం చేసుకో లేక పోయావు. కల్లాకపటం లేని నిష్కళంకులు బాబూ గ్రామస్థులు. వాళ్ళ ప్రభావితం కోసం, సుఖజీవనం కోసం పాటుపడవలసిన బాధ్యత నీలాంటి విద్యాధికుల మీద వుంది.

రవి:— అమ్మా......!

భార:— 'మానవసేవ—మాధవసేవ' లాంటిది. పట్టణాల్లో డబ్బు కోసం సేవచేసే డాక్టర్లు. కోకొల్ల లుగా వున్నారు. కాని.... ఆ ధ్యేయంతో చదివించ లేదు—నిన్ను! పేద ప్రజల పెన్నిధిగా యీ పల్లె ప్రజలకు సేవ చేస్తావనుకున్నాను. నా మాట మీద విశ్వాసం వుంటే— నీ ప్రాక్టీసు యిక్కడే పెట్టు! అనాథలకు సేవ చెయ్యి! మీ నాన్నగారి ఆత్మ శాంతి స్తుంది! నా కోరిక నెరవేరుతుంది.

రాము:— కాదనకు తమ్ముడూ! ఉదాత్తమైన అమ్మ ఆశయాల్ని అర్థం చేసుకో!

రవి:— (ఒక్కసారి తల్లి—రాములవేపుచూచి) అలాగేనమ్మా! నీ సంకల్పాన్ని అర్థం చేసుకున్నాను. తప్పకుండా యిక్కడే ప్రాక్టీసు పెడతాను. నా శక్తి వంచన లేకుండా పేద ప్రజలకు సేవ చేస్తాను.

భార:— (కళ్ళొత్తుకుంటూ) చాలా సంతోషం బాబూ! చాలా సంతోషం!

రాము:— అమ్మా! తమ్ముడు ఎప్పుడవగా భోంచేశాడో.... ఏమో! త్వరగా వంట కానియ్యమ్మా!

భార:— అలాగే! కాని... యీరోజు ఏం వారమో మర్చిపోయావా? రామూ!

రాము:— సోమవారం కదూ!

రవి:— అంటే....

భార:— సోమవారం ఒంటిపూట మాత్రమే భోంచేసి—ఆహార పొదుపుకి దోహదం చేయాలన్నారు —మన లాల్ బహదూర్ శాస్త్రిగారు!

రాము:— అంచేత రవీ! ఈరోజు నీకూ ఉప వాసమే!

రవి:— మరేం ఫర్వాలేదన్నయ్యా! పూజ్యుల మాటలు మన్నించడం, ఆచరించడం మన ధర్మం! (భారతమ్మతో) అలాగేనమ్మా! మీాతోపాటే, నేనూనూ!

రాము:— (ఆశ్చర్యంగా) తమ్ముడూ!

(అమాంతంగా కౌగిలించుకుంటాడు)

భార:—(కళ్ళొత్తుకుని) రామలక్ష్మణుల్లాంటి కొడుకులు, నా జీవితం ధన్యమైంది. రండిబాబూ!

(ముందు భారతమ్మ—ఆ వెనుక రాము—రవిలు లోనికి వెళ్తారు)

(లైట్స్ ఆఫ్ అండ్ ఆన్)

(బయట్నుంచి— విలియం గాబరాగా వస్తాడు లోపల్నుంచి భారతమ్మ వస్తుంది)

భార:— ఏమిటి విలియం, ఏమైంది?

విలి:— నాగభూషణంగారు కుట్ర పన్నారు. రైతులకి కౌలుకి తన పొలాల నిచ్చి సేద్యం చేసిందాకా వూరుకున్నాడా:..... ఆనాడు!

భార:— అవును!

విలి:— మరిప్పుడేమో.... పంటకాస్త చేతి కొచ్చే సమయం చూచి పంటతో సహా పొలాల్ని లాక్కున్నాడు.

భార:— ఆ!

విలి:— అవును! అక్కడ రైతులు గగ్గోలు పెడ్తున్నారు. మీరు రాకపోతే.......

(ఈలోగా లోపల్నుంచి రాము—రవి వస్తారు).

రాము:— ఇది అన్యాయం! కౌలు కిచ్చిన పొలాల్ని పంటతో లాక్కోవడం— సహించరాని విషయం!

రవి:— ఔను! ఆయనకు కావాల్సింది కౌలు! అంతేగాని రైతులు పండించింది భుక్తం చేసుకో ప్రయత్నించడం అక్రమం.

(నాగభూషణం—రహీంలు లోపల్నుంచి వస్తారు)

నాగ:— ఏమిటి అక్రమం! (రవినిచూచి) నా పొలాల్ని నేను హస్తగతం చేసుకోవడం అక్రమమా?

భార:— అవును! ఆ భూముల్ని సాగు చెయ్య డానికి రైతులు రక్తం ధారపోశారు. వాళ్ళ చెమటతో పొలాల్ని పండించుకున్నారు.

నాగ:— కాని, నేను భూమికి హక్కుదారుణ్ణి!

భార:— కాబట్టే మీరు శిస్తు తీసికో గలుగు తున్నారు. చూడండి నాగభూషణం గారూ! ఈ దురాలోచన మీా కెందుకు కలిగిందో అర్థంకాదు. కష్టపడి పండించిన రైతు తను తిన్నా, తినక పోయినా— క్రమం తప్పకుండా మీకు శిస్తులు కడుతున్నారు. ప్రభుత్వం వారి ఆధునిక పనిముట్ల సహాయంతో—మంచి ఎరువులు వాడడంతో ఈ యేడు బంగారం పండించుకున్నారు. తమ కష్టానికి ఫలితం దక్కిందని సంతోషించే ఈ సమయంలో ఆ భూముల్ని పంటతోసహా స్వాధీనపర్చుకోవడం ధర్మం కాదు.

నాగ:— ఆ ధర్మాధర్మాలేమిటో నాకూ తెల్సు!

రాము:— తెలిస్తే మీరీ అన్యాయానికి తలపెట్టి ఉండరు.

నాగ:— వాదించి, సమాధానం చెప్పవలసిన అవసరం నాకులేదు. నా భూముల్ని నేను స్వాధీన పర్చుకున్నాను. అత్యాశకు పోతే అంతే!

రాము:— అత్యాశకుపోయి, అక్రమంగా నడి చింది మీారు!

నాగ:— రామూ! నీ జోక్యం అనవసరం! ఎవ రైనా దౌర్జన్యం చేసి పొలాల్లో అడుగు పెట్టారా.... పోలీసు రిపోర్టు యివ్వాల్సి వస్తుంది. జాగ్రత్త! రా... రహీం!

(అంటూ రహీం వెంటరాగా—నాగభూషణం విసు రుగా బయటకు వెళ్తాడు).

విలి:— (బాధగా) భారతమ్మగారూ! నాగ భూషణంగారి అన్యాయాన్ని అరికట్టక పోతే....బీదా

లెక్క నాశనమై పోతారు. చేతి కొచ్చినవేంట కాస్త వేటికిక్కించుకున్నారు. ఇప్పుడేమిటి దారి?

రాము:— పండించేదొకరూ— పొట్టనింపుకొనేది మరొకరునా? ఏమైనా గానీ, ఈ దౌర్జన్యాన్ని ఆపాలమ్మా!

రవి:— అవును. అరికట్టి తీరాలి.

భార:— ధర్మదేవత మన వేపు వున్నప్పుడు ప్రాణాలు పోయినా, పోరాడ్డానికి సంసిద్ధమే. రండి! ఇంతమంది సమాధుల మీద పునాదులు ఎలా నిర్మించుకుంటాడో చూద్దాం! ఆ భూముల్ని పునరాక్రమణ చేసుకుందాం పదండి!

(అంటూ భారతమ్మ ముందడుగు వేయగా— అంతా భారతమ్మను అనుసరిస్తారు. అందరూ వెళ్ళాక—లోపల్నుంచి నాగభూషణం, రహీంవస్తారు)

రహీం:— ఇప్పుడు ఎట్లా సాబ్?

నాగ:— చూస్తాను. భూముల పునరాక్రమణ ఎలా జరుగుతుందో నేనూ చూస్తాను.

(అదే సమయంలో— బయట్నుంచి కంట్రాక్టర్ దేవయ్య వస్తాడు).

దేవ:— నాగభూషణంగారూ! అయ్యా నాగభూషణంగారూ! ఈ అన్యాయాన్ని చూస్తూ కూడా యింకా నిలబడ్డారేమిటంట! తరతరాల నుండీ సంపాదించుకొన్న పొలాలు, ఈనాడిలా వాళ్ళు ఎదురుతిరిగి దున్నేవానిదే భూమని లాక్కోబోతుంటే కళ్ళప్పగించి చూస్తూ వూరుకోవడమే? అమ్మమ్మా! ఎంత అప్రదిష్ట.... ఎంతవమానం?

నాగ:— దేవయ్యా!

దేవ:— అయ్యా!

నాగ:— నోర్మూయ్!

దేవ:— మూశానయ్యా! కానీ... నా కడుపు మండుతుందే! ఏదో కాస్త గడ్డి కరిచానే అనుకోండి! అయినా ఎలా బ్రతికేవాళ్ళు అలా బ్రతుకుతారని ఊరుకోకూడదటండీ! దానికో పెద్ద రాద్ధాంతం చేసి నా నోటమట్టిగొట్టి ఆ వంతెన బిల్లు కాస్తా పాస్ కాకుండా చేశారంటే..... పోనీ... చేశారే అనుకోండి! కాని యిదలా కాదే!

రహీం:— అవును. ఇదీ హన్యాయం సాబ్!

నాగ:— (పళ్ళు కొరుకుతూ) రహీం!

రహీం:— క్యా సాబ్...?

నాగ:— పోలీసు రిపోర్టిచ్చొస్తాను. మీరిద్దరూ అక్కడికి పదండి! ఎవరైనా పొలంగట్టు దిగారో......

దేవ:— దిగడమేమిటండీబాబూ! అప్పుడే దిగేసే ఉంటారు.

నాగ:— అలాగే గనుక దిగినట్లైతే....

రహీం:— నెత్తురు కళ్ళజూపిస్తాను సాబ్!

నాగ: జాగ్రత్త! వెళ్ళండి!

(రహీం—దేవయ్య బయటకు—నాగభూషణం గదిలోనికి వెళ్తుండగా)

—లైట్స్ ఆఫ్ అండ్ ఆన్—

(ముగింపు పైవారం)

రసవర్గాలూ - గుణాలూ :

చీనా పంచదార

పంచదార ఎలా వాడుతున్నదీ ప్రత్యేకించి తెలియజెయ్యాల్సిన అవసరం లేదనుకుంటాను.

ఇది వేడిచేసి నీరు పెంచుతుంది. వీర్య వృద్ధి. బలమునిస్తుంది. మూర్ఛ, సర్వ ప్రమేహాలు, దాహం, జ్వరం, బడలిక, వాంతి, ధాతుక్షయం, మందాగ్ని, క్షయ, రక్తపైత్యం, ఎక్కిళ్ళు, మేహాతిసారం, పైత్యవికారం, ఉన్మాదం, కామెర్లు, తలత్రిప్పు, తాపం ప్రదరమనుయోని రోగం వీనిని శమింప జేస్తుంది.

ద్వంద్వ రోగులకు యిది అనుపానంగా యివ్వతగినది. ఔషధానికి అనుపానంగా యిస్తే దానిని శీఘ్రంగా దేహమందంతటా వ్యాపింప జేస్తుంది.

గొంతుకను, రొమ్మును, లివర్‌ను మృదువు పరచి శుభ్రపరుస్తుంది. కడుపులోని వాతాన్ని వెడలిస్తుంది. మంచి రక్తాన్ని పుట్టిస్తుంది. నరాలకు, ఎములకు, లివర్‌నకు సత్తువనిస్తుంది. శరీరంలోపల గట్టిపడిన దుష్టపదార్థ కూటమిని కరిగిస్తుంది.

పరగడుపున వట్టి పంచదారను అధికంగా తిన్నట్లయితే ఆకలి మందగిస్తుంది. అజీర్ణం చేస్తుంది. పంచదార తినిన వెంటనే నీళ్ళు త్రాగకూడదు. వెంటనే నీళ్ళు త్రాగితే జలుబు, వాతం, శ్లేష్మం చేస్తుంది. జ్వరం రావచ్చు.

దీని యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:—
1. తుంగముస్తల చూర్ణం, 2. బాదంపప్పు, 3. పచ్చిపాలు 4. పులుపు పదార్థాలు.

బెల్లం

కొన్నిరకాల స్వీట్సులోను, కొన్నిరకాల కూరలలోను, కొన్నిరకాల పచ్చళ్ళలోను, కొన్ని ఔషధాలలోను బెల్లం వాడుతూంటారు.

ఇది జ్వరం, శూల, ఉదరరోగం, వాతం గలవారికి మేలు చేస్తుంది.

ఇది బాలింతలకు, మసూచికం పడినవారికి గాయాలు తగిలిన వారికి పథ్యమయినది.

స్త్రీసాంగత్యం చేసిన వెంటనే సుమారు ఒక గోళీ కాయంత బెల్లాన్ని నమలి మ్రింగితే నీరసం తగ్గుతుంది.

క్రొత్త బెల్లం కంటే పాత బెల్లం శ్రేష్ఠమైనది. జఠరదీప్తినిస్తుంది. పాండువు, ప్రమేహం గలవారికి మేలు చేస్తుంది. శ్రమను పోగొడుతుంది.

బెల్లం అధికంగా తింటే కడుపులో పురుగులు పుడతాయి. దగ్గు పట్టుకుంటుంది. విరేచనబద్ధం చేస్తుంది. అజీర్ణం పట్టుకుంటుంది.

దీని యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:—
1. శొంఠి, 2. బూడిద గుమ్మడి కాయరసం.

తేనె

సాధారణంగా తేనె వేడిచేసి ఆర్పుతుంది. త్రిదోషాల్ని హరింపజేస్తుంది. శరీరానికి శక్తినిస్తుంది.

పైత్యం, సన్నిపాతం, కడుపునొప్పి ఎక్కిళ్ళు, వాంతి, మూర్ఛ, క్రిమిరోగం, అనేకరకాలయిన విషదోషాలు, చర్ది, రక్తపైత్యం, కుష్టు, ఊపిరిగొట్టు నొప్పి, వాతం, శ్లేష్మం, దగ్గు, వగర్పు, మేహం, అతిసారం, శీతపైత్యం, కఫం, పక్షవాతం వీనిని హరిస్తుంది. శరీరంలోని దుష్టపదార్థాన్ని తొలగిస్తుంది. మూత్రపు సంచిలోని రాతిని కరిగిస్తుంది. పొట్టకు, హృదయానికి సత్తువనిస్తుంది.

సుమారు తులమెత్తు తేనెను, మూడు నాల్గు తులాల ఎత్తు వేడినీళ్ళతో కలిపి పుచ్చుకుంటే గుండెనొప్పి, వికారం తగ్గుతాయి.

కాచి వడగట్టిన తేనె శ్రేష్ఠమయినది. శేరు తేనెకు ఒక వరహా ఎత్తు పసుపు వేసి కాచడం మంచిది.

ఉష్ణ శరీరులు తేనెను అధికంగా పుచ్చుకోకూడదు. అధికంగా పుచ్చుకుంటే తలనొప్పి వస్తుంది. విరేచనాలవుతాయి. మిక్కిలి వేడి చేస్తుంది. తేనె, నెయ్యి సరిసమానంగా కలిపి ఎన్నడూ పుచ్చుకోకూడదు. అది విష తుల్యమయిపోతుంది.

తేనె యొక్క దుర్గుణాలకు విరుగుళ్ళు:—
1. నీళ్ళు, 2. దానిమ్మకాయ, 3. నిమ్మకాయ, 4. నారింజకాయ, 5. ధనియాలు.

సేకరణ: ఆకుండి నారాయణమూర్తి

ఒక వారం విపరీతం పాళ్లెక్కువ

మంచికిపోతే...

ఈరోడుకు చెందిన దిట్టపాలెంలోని వో గుడి మండపంలో వో ఎనమండుగురు భక్తులు సంక్రాంతి పండుగనాడు పేకాడుతూ కూర్చున్నారట. ఇది మంచిపని కాదు. గుళ్లోనా యిలాంటి పనులు అదీ పండుగనాడా అని వారించబోయిన ముత్తుస్వామి అనే వ్యక్తిని వారు అంతాచేరి చితక తన్ని అంతటితోనూ తృప్తి చెందక, పెద్ద బండరాయితో అతని తల బద్దలు కొట్టి చంపేశారట.

45 రోజుల్లో 614 కి. మీ.

1971 నవంబరు 29 తేదీన బెంగళూరు పోస్టాఫీసులో ముద్రవేసుకున్న పోస్టుకార్డొకటి 614 కిలోమీటర్ల దూరంలో వున్న తన గమ్యస్థానం గుల్బర్గా చేరడానికి 45 రోజులు తీసుకున్న



దట. 45వ రోజున అనగా జనవరి 16వ తేదీన ఆ కార్డు ఎడ్రసుదారునికి చేరిందట. పోస్టల్ట్రాన్సుల్లో ఆలస్యం అవుతుందని తెలిసుంటే పాపం ఆకార్డు నడిచివెళ్ళి వుండునేమో! కాస్త పెందరాళైనా జేరి వుండుండేది—ఎగ్జాక్టిలీ!

దయలేని డాక్టరు

జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రిలో 17వ తేదీన బాలింతను సకాలంలో చేర్చుకోక పోయి నందువల్ల ఆబాలింతా, ఆమెపసికందూ కూడా ఘోరమరణానికి గురైయ్యారట. ఆ హరిజనస్త్రీ, ఆమె భర్త కలసి ఆ వూరికి వచ్చారట. దారిలో ఆమె ప్రసవ వేదన పడిందట. దగ్గరున్న వూరిలో ఆమె ప్రసవించిందట. ప్రసవం ఆయ్యాక ఆమెకు తీవ్రంగా ఏదో జబ్బు చేసిందట. ఆచిన్న వూరిలో చికిత్సకుదరక, ఆమె భర్త ఆమెను, ఆపసికందును వెంటబెట్టుకుని ఆసుపత్రికి వెళ్తే అక్కడి డాక్టరుగారు లంచం యిస్తేగాని ఆమెను ఆసుపత్రిలో చేర్చుకునేది లేదని నిక్కచిగా చెప్పేశారట. దాంతో తన భార్యను, పసికందును వదలి ఆతను డాక్టరు అడిగిన డబ్బు తేడానికి వెళ్ళాడట. ఈలోగా ఆపసికందు చనిపోయిందట. ఆనక ఆ బాలింతరాలు కూడా చనిపోతే దయార్ద్ర హృదయుడైన ఆ డాక్టరుగారు ఆసుపత్రి ప్రహరీ అవతలకు బరబరలాగిపారేయించాడట. డాక్టరు అడిగిన డబ్బు సమకూర్చుకు వచ్చిన ఆవ్యక్తి తన భార్యా బిడ్డల ఘోరమరణాన్ని విన్నాడట— అట్టి డాక్టరు గారికి ఇహలోకంలో విధించదగు శిక్ష ఏద్ది?

బియ్యం దొంగరవాణా

కాళహస్తి ప్రాంతంలో 769 బియ్యం బస్తాలను మోసుకుని పోతున్న ఆరు లారీలను ఆంధ్రప్రదేశ్ అధికారులు పట్టుకున్నారట. ఈ దొంగ రవాణా బియ్యం ఖరీదు 2.6 లక్షలట.

దర్యాప్తు రహస్యం?

అద్దంకి తాలూకా దాయివాలరావూరు హరిజనవాడకు దర్యాప్తుకు వెళ్ళి ఆ వూరి మునసబు గారితో కలసి తిరిగొస్తున్న సబ్ ఇన్‌స్పెక్టరు సి. హెచ్. పున్నయ్య అనే ఆయనను ఆవూరి జనులు కొందరు కర్రలతోను, రోకలిబండలతోనూ, తన్నారట. అడ్డుకోబోయిన మునసబు గారికీ, ఇద్దరు కానిస్టేబుల్సుకూ కూడా దెబ్బలు తగిలాయట.

సర్పంచి హత్య

శ్రీకాకుళానికి చెందిన బోర్రుపాడు గ్రామ సర్పంచి బి. అప్పన్న గారింట్లో 19వ తేదీ రాత్రి 27 మంది నక్సలైటులని చెప్పబడేవారు జొరబడి యిల్లంతా దోచుకుని అప్పన్నగారిని అప్పలస్వామి అనే ఆయనింటికి తెచ్చి, వోస్తంభానికి కట్టేసి, గొడ్డళ్ళతో నరికి చంపేశారట.

*

ఖమ్మం జిల్లా అల్లిగూడా గ్రామంలో 15వ తేదీ రాత్రి ఉగ్రవాదుల గుంపు దాడిచేసి, దారా గోపయ్య అనే ఆయన యింట్లో జొరపడి ఆయన్ని స్తంభానికి కట్టేసి కత్తులతో యీటెలతో పొడిచి, చంపివేశారట. ఆక్రియకు అడ్డం వచ్చిన గోపయ్య గారి భార్య తీవ్రంగా గాయపడ్డదట!

రక్షణనిధికి ప్రధానిబరువుకి 20 రెట్లు వెండి

అస్సాం ప్రజలు దేశరక్షణనిధికి వో లక్షరూపాయలు యివ్వడమేగాక, భారతప్రధాని బరువుకు 20 రెట్లు—అనగా 1076 కిలోల వెండిని కూడా యిచ్చారట.

ప్రేమికుల హత్య

చిత్తూరు జిల్లా దానుంటిపురానికి చెందిన 50 ఏళ్ళ అహ్మద్ సాహెబ్ అనే ఆయనా ఆయన ప్రేయసి 32 ఏళ్ళ సుబేదా విషం త్రాగి మరణించారట. మాచావుకు ఎవరూ కారణం కారు. మాయిష్టం కొద్దీ యీపని చేశాము అని రాసి మరీ విషం త్రాగారట. అహ్మద్ సాహెబ్ గారికి భార్యా యిద్దరు పిల్లలూ కూడావున్నారట— సోవాట్!

భక్తిలో పార్టీలు!

ఆరణికి చెందిన ఆకారమ్ అనే గ్రామంలో మరియమ్మ వూరేగింపు సందర్భంలో వో చిన్న విషయం మీద భక్తులంతా రెండు పార్టీలుగా చీలిపోయి, తమతమ ఆయుధాలతో యుద్ధం ప్రారంభించారట. ధనపాక గవుండర్ అనే ఆయన తన, ముగ్గురు పిల్లలతోనూ కలిసి, తన యెదుటి కక్షకు చెందిన మునుస్వామి అనే ఆయన్ని కత్తులతోనూ, యీటెలతోనూ, పొడిచి, కంకర్రాళ్లతో కొట్టి చంపేశారట.

పందిపిల్లకి పాలబుడ్డీలు!

దక్షిణ కొరియాలో వో డచ్ పంది ఒకే కాన్పులో 22 పిల్లలను కన్నదట. ఇంతవరకూ జాతీయ రికార్డు 21 మాత్రమేనట. తల్లి పంది తన పిల్లలలో 12 పిల్లలకు మాత్రమే ఏకకాలాన్ని పాలివ్వగలదట. తస్మాత్..... మిగిలిన 10 పిల్లలకు బుడ్డిపాలు వాడుతున్నారట పందుల పెంపకంశాలవారు— ఆ మిగిలిన పదీ లక్కీపిగ్స్.




భక్తి పారవశ్యంతో గుండెఆగి మరణించిన భక్తులు

శబరి పర్వతం మీదనున్న అయ్యప్పస్వామిని సందర్శించుకోడానికి వెళ్ళిన భక్తులలో మద్రాసుకు చెందిన 55 ఏళ్ళ గోపాలన్, తిరువనంతపురానికి చెందిన 38 ఏళ్ళ కణ్ణన్ అనే యిద్దరూ 'స్వామియే శరణం అయ్యప్పా' అని భక్తిపారవశ్యంతో కేకపెట్టి అక్కడికక్కడే, గుండెఆగి, పడి, చనిపోయారట.

కల్తీసారా ప్రమాదాలు

కల్తీసారా త్రాగిన ఫలితంగా ఢిల్లీలో 22వతేదీ అర్ధరాత్రికి మొత్తం 76 చావులు తెలియవచ్చాయట. ఇర్విన్ ఆసుపత్రి, వెల్లింగ్టన్ ఆసుపత్రి తదితర ఆసుపత్రులలో చేరిన వాళ్ళు చాలామంది చనిపోయారట. ఇంకా చాలామంది ఆసుపత్రిలో చేరకముందే కూడా చనిపోయి వుంటారని అనధికార వార్త వెల్లడి అయినది.



చేతులు కాలినతర్వాత...

పాకిస్థాన్ అవిభక్తంగా వుండగలందులకు తాము మిక్కిలి యిష్టపడుతున్నట్లూ, అందుగ్గానూ ఎట్టి త్యాగన్నయినా తానుచేయ సంసిద్ధంగానూ వున్నట్లు పాకిస్థాన్ అధ్యక్షుడు భుట్టో వో ప్రకటన చేసి, అంతతో ఆగక కావాలంటే తాను పదవినుంచి దిగి, ప్రెసిడెంటు పదవికావాలంటే ముజిబుర్‌రహిమాను కే యిస్తానని కూడా అన్నారట. ఈ విషయం ఆయన కైట్లాలో అన్నారట—ఎటా !!

* *

ప్లాస్టిక్ యుద్ధనౌక

ప్రపంచ చరిత్రలో తొలిసారిగా ఇంగ్లండు ప్లాస్టిక్‌తో యుద్ధనౌకను చేసిందట. 450 టన్నుల బరువు, 51 మీటర్ల పొడవూ వున్న యీ ప్లాస్టిక్ యుద్ధనౌక నిర్మాణానికి చాలా డబ్బు ఖర్చయినా, ఆ తర్వాత ఖర్చులు చాలా స్వల్పమని అన్నారట ఆ నిర్మాతలు—మెట్రియా!

●



'మానవుడు—దానవుడు'లో శోభన్‌బాబు గురించి కృష్ణకుమారికి శారద చెప్పున్నది ఏమిటి?

సినిమా

ప్రతిస్త్రీ కోరుకునేదేమిటి?

డాక్టర్ వేణుని, రాధ ప్రేమించి, తండ్రిని ధిక్కరించి, పెండ్లిచేసుకుంది. వారిరువురి దాంపత్యజీవితం నిత్యనూతనంగా వుంటూ, నవవసంతాలను కురిపిస్తూ వుంది.

భర్త నిస్సహాయంగావుండి, తన చేత అన్నిపనులు చేయించుకుంటే, భార్యకు అంతకుమించిన ఆనందం వుండదట. భర్త ప్రతియిల్లాలికీ తొలి పాపాయట. భర్తను పాపాయిగా లాలించాలని, బుజ్జగించాలని, తన ఒడిలో నిద్రపుచ్చాలని ప్రతి వనిత కోరుకుంటుందట. ఇలాంటి అనురాగాను బంధాలను ప్రతిబింబించే చక్కటి కుటుంబ గాథాచిత్రమే ఉషశ్రీవారి 'మానవుడు — దానవుడు.'



'అన్నమాట'లో అత్యాచారం! సత్యనారాయణ వాణిశ్రీ.

విభిన్న దృక్పథాలు!

భార్యగా శారద, భర్తగా శోభన్ నిజ దంపతులా అనిపించేంత సహజంగా రాధ వేణు పాత్రలను పోషిస్తున్నారట. శోభన్



'అబ్బాయి గారు—అమ్మాయిగారు'లో, వాణిశ్రీ.

రెండు విభిన్నదృక్పథాలు కలిగిన పాత్రను పోషించే యీ చిత్రానికి ఉషశ్రీ కథకుడు. పి. చంద్రశేఖర రెడ్డి దర్శకత్వంలో సర్వాంగసుందరంగా తయారవుతున్న 'మానవుడు – దానవుడు' చిత్రానికి మోదుకూరి జాన్సన్ మాటలను, అశ్వద్ధామ సంగీతాన్ని, సుకదేవ్ ఛాయను నిర్వహిస్తున్నారు. ప్రధానపాత్రలను సత్యనారాయణ, రాజబాబు, ముక్కామల, అర్జా జనార్దనరావు, జయకుమారి, జ్యోతిలక్ష్మి, మీనకుమారి పోషిస్తున్నారు. పి. చిన్నప

రెడ్డి నిర్మించే యీ సంచలనాత్మక చిత్రానికి అనిల్ ప్రభాస్ పంపిణీదారులు. నవయుగ విడుదల.

జాతిపితకి

అంకితంచేస్తున్న చిత్రం


పత్రికా రచయిత వాశిరాజు ప్రకాశం, ఒంగోలు వ్యాపారస్తుడు బి. హనుమంతరావులు కలసి స్థాపించిన చిత్రనిర్మాణ సంస్థయే మమతా ప్రొడక్షన్స్. ఈ చిత్రానికి కె. విశ్వనాథ్ స్క్రీన్ ప్లే, దర్శకత్వాన్ని నిర్వహిస్తున్నారు.



'అత్తను దిద్దిన కోడలు'లో ఒకదృశ్యం. గుమ్మడి, ఎస్ వరలక్ష్మి.

మంచి, చెడ్డలే మతాలు

'భూమిపైవున్న జాతులు రెండే. ఆడ, మగ అంటారు వాటిని. మంచి, చెడ్డలను రెండు మతాలుగా పరిగణించవచ్చు. కుల మతభేదాలన్నవి మానవుడు తన అవకాశం, అవసరాల ననుసరించి యేర్పరచుకున్న నీలి తెరలు మాత్రమే. ఈ తెరలు మానవతకు మమతకు అడ్డుగోడలు కాకూడదు. ఈ విలక్షణసత్యాన్ని ప్రబోధించే ప్రయోగాత్మక



'నీతి నిజాయితీ' కోసం కృష్ణంరాజుని ప్రాధేయపడుతున్న కాంచన.

చిత్రమే మమతా ప్రొడక్షన్స్‌వారి మొదటి చిత్రం.

పై చిత్రంలో శోభన్‌బాబు, ఎస్వీ రంగారావు, చంద్రమోహన్, అల్లు రామలింగయ్య, సాక్షి రంగారావు, శారద, అంజలీదేవి. సూర్యకాంతం, గీతాంజలి ముఖ్యపాత్రధారులు. సంగీతాన్ని రాజేశ్వరరావు, కళను కళాధర్, సంభాషణలను బొల్లిముంత, ఛాయను అశోక్‌కుమార్ నిర్వహిస్తున్నారు. ఫిబ్రవరి 9న షూటింగు ప్రారంభమవుతుంది. ఈ చిత్రాన్ని పూజ్య బాపూజీ, జాతిపితగాంధీకి అంకితం చేస్తారట.

అశోక్‌కుమార్‌కి ఫిలిమ్ ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఇండియావారి బంగారు పతకం, 1970లో కేరళప్రభుత్వ ఉత్తమ ఛాయాగ్రాహక బహుమానం వచ్చివున్నాయి. ఈ ఛాయాగ్రాహకునికి మంచి భవిష్యత్తు వుంది.

విధి బలీయం

ఆజానుబాహుడు, గంభీరవదనుడు తారక శ్రీనివాసరావు, ముగ్ధమోహన రూపంతో భాసిల్లే గౌరిని ప్రేమించాడు. 'గౌరి'



చిత్రం—బీదలపాట్లు. నటీనటులు విజయలలిత, చంద్రమోహన్.

అన్నాడు. ఆమె మెల్లగా వచ్చి అతని ముందు నిలబడింది. (ఏమిటండీ? అని ప్రశ్నార్థకంగా చూసింది)

'విధి ఎంత బలవత్తరమైనదో, అనుభవించినవాడిని నేను. నాతోపాటు మిగిలిన వారు కూడా ఎందుకు యీ సుడిగుండంలో బలైపోవాలి?' అన్నాడు, శ్రీనివాసరావు. 'అవును గౌరీ. ఒక పవిత్రాశయం కోసం భగవంతుడు మనని కలిపాడేమో, అందులో నేను కేవలం పూజారిని. శాసించే యజమానిని కాదు. ఎవరికో చెందిన పూల చెట్టుకి కొన్నాళ్ళు నీళ్ళుపోసి పెంచాను దానిమీద హక్కున్న వ్యక్తి యీనాడు తిరిగి వచ్చాడు దానిని అతని కప్పచెప్పటం నా విధి గౌరీ' అన్నాడు శ్రీనివాసరావు

గౌరీ తన మాంగల్యం చూపించి 'యీ మంగళసూత్రం మీరు కట్టారు ఆ హక్కు మీది. నేను మీదాన్ని' అంది. జాలిగా నవ్వాడు శ్రీనివాసరావు.

'గౌరీ, అన్నింటినీ నడిపే సూత్రధారుడు ఆపైన వున్నాడు. ఆ సూత్రానికి నిన్ను శాశ్వతంగా బంధించి, ఆ సూత్రధారుడికి ఏమని సమాధానం చెప్పను. నువ్వు, అమర్ కలిసి సుఖంగా వుండండి.' అన్నాడు శ్రీనివాసరావు. గౌరి నిశ్చేష్టురాలైంది 'మీరేనా యీ మాటలు అంటున్నది ఈ కుంకుమను మీరు దిద్దారు నేను మీ భార్యను ఆ స్థానాన్ని నాకిచ్చి, మీ పాదాల దగ్గరే పోనివ్వండి' అంటూ చర చరా వెళ్ళిపోయింది గౌరి.

సినిమా

పై సన్నివేశం మాధవీ ఆర్ట్ ప్రొడక్షన్స్ వారి 'వంశోద్ధారకుడు'లో కనిపిస్తుంది అమర్‌గా శోభన్, శ్రీనివాసరావుగా ఎస్వీరంగారావు, గౌరిగా కాంచన నటిస్తున్న యీ చిత్రానికి పి. సాంబశివరావు దర్శకుడు మాటలను నంది, సంగీతాన్ని ఘంటసాల, ఛాయను స్వామి కూర్పును గోపాలరావు, సహదర్శకత్వాన్ని జి సి శేఖర్ నిర్వహిస్తున్నారు. ఎ ఎస్ ఆర్. ఆంజనేయులు నిర్మించే 'వంశోద్ధారకుడు' త్వరలో లక్ష్మీ ఫిలింస్ ద్వారా విడుదలవుతుంది. ఈ చిత్రంలో దర్శకుడు కె ఎస్. ప్రకాశరావు,



'సంపూర్ణరామాయణం'లో సీతగా చంద్రకళ

నటి అంజలీదేవి [illegible]గా నటించడం ఒక ప్రత్యేకత.

తల్లికి తీసిపోని విధంగా నటించిన తనయుడు!

విజయలక్ష్మి మూవీస్ నిర్మించిన 'అమ్మ మాట' ఫిబ్రవరిలో అనిల్ ప్రభాష్ ద్వారా విడుదలవుతుంది. భమిడిపాటి కథ, మాటలను వ్రాసిన యీ చిత్రానికి రమేష్ నాయుడు సంగీతం పెద్ద ఎస్సెట్ అనే చెప్పాలి మాతృత్వంయొక్క మహిమను శాంత స్వభావాన్ని, ఓర్పును చిత్రించిన చక్కటి కుటుంబగాథా చిత్రమే 'అమ్మ మాట'

మాతృమూర్తిగా సావిత్రి అద్భుతంగా నటించింది. ఆమె మాటకు కట్టుపడిన కుమారుడిగా శోభన్ బాబు తల్లికి తనేమీ తీసిపోని విధంగా నటించాడు. నాయికగా వాణిశ్రీ అందంగా, హుషారుగా కనిపించి ఆ పాత్రకు తనయితేనే న్యాయం చెయ్యగలదనే భావాన్ని కలిగిస్తుంది క్లిష్టమైన పాత్రలను నాగభూషణం, అల్లు రామలింగయ్య ప్రతిభావంతంగా నిర్వహించారు.

సినిమా డైరీ

- కౌముదీ ఆర్ట్ పిక్చర్స్ నిర్మించనున్న సాంఘికానికి కె ఎస్ ప్రకాశరావు దర్శకుడు
- సూర్యచిత్రవారి ప్రొడక్షన్ నెం 2లో జమున నాయికగా నటిస్తుంది శ్రీకాంత్ దర్శకుడు.
- రామవిజేత వారి నాల్గవ చిత్రానికి భమిడిపాటి రచయిత కె బాబురావు దర్శకుడు
- మహేశ్వరి పిక్చర్స్‌వారి క్రయిమ్ థ్రిల్లర్‌కి కృష్ణ నాయకుడు చంద్రకళ నాయిక విజయ్ దర్శకుడు.
- మమత ప్రొడక్షన్స్ వారి మొదటి చిత్రానికి కె. విశ్వనాథ్ దర్శకుడు. ఎస్ రాజేశ్వరరావు సంగీత దర్శకుడు
- చలనచిత్ర నిర్మించిన 'మహమ్మద్ బిన్ తుగ్లక్' ఫిబ్రవరి 11 న విజయా కంబైన్స్ ద్వారా విడుదలవుతుంది. బి వి ప్రసాద్ దర్శకుడు
- శ్రీ వెంకటేశ్వరా ఆర్ట్ పిక్చర్స్ వారి 'మంచివాళ్లకు మంచివాడు' అవుట్‌డోర్ షూటింగు ఫిబ్రవరి 5 నుండి 15 వరకు ఉదయపూర్‌లో జరుగుతుంది. కె ఎస్ ఆర్ దాస్ దర్శకుడు.
- విఠలాచార్య నిర్మించిన 'బీదలపాట్లు' మార్చి 24న అన్నపూర్ణా ద్వారా విడుదలవుతుంది బి. విఠలాచార్య, అక్కినేని కాంబినేషన్‌లో తయారయిన మొదటి చిత్రం యిదే
- శ్రీ లక్ష్మి ప్రొడక్షన్స్‌వారి 'పాపం పసివాడు' షూటింగు జనవరి 26 నుండి ఫిబ్రవరి 3 వరకు జరుగుతుంది నటవర్గం అంతా పాల్గొన్నారు వి రామచంద్రరావు దర్శకుడు.
- అన్నపూర్ణా ఆర్ట్ పిక్చర్స్ వారి 'ప్రొడక్షన్ నెం 2' షూటింగు జనవరి 22 నుండి 31 వరకు సారథిలో జరిగింది తారాగణమంతా పాల్గొన్నారు ఆదుర్తి సుబ్బారావు దర్శకుడు
- డి. బి. ఎన్ ప్రొడక్షన్స్ 'అబ్బాయిగారు—అమ్మాయిగారు' షూటింగు జనవరి 18 నుండి 25 వరకు వాహినీలో జరిగింది ముఖ్యనటులందరూ పాల్గొన్నారు. వి రామచంద్రరావు దర్శకుడు
- రవిశంకర్ పిక్చర్స్‌వారి మొదటిచిత్రానికి 'మేనకోడలు' అని పేరు పెట్టారు. బి. ఎస్. నారాయణ దర్శకుడు

ఎదగటానికి
టానిక్ నివ్వండి




ఆరోగ్యానికి
పోషక ఆహార
మివ్వండి



షార్కొఫెర్రాల్ నివ్వండి

అందులో రెండూ ఉన్నాయి ! విటమిన్లు, ఖనిజములు మరియు మాల్టుల పటిష్టమైన మిశ్రమం



షార్కొ-ఫెర్రాల్ టానిక్ మరియు పోషక ఆహారం కావటంచేత ఎదగటానికి మరియు ఆరోగ్యానికి చాలా శ్రేష్ఠమైనది ప్రతి స్పూన షార్కొ-ఫెర్రాల్, ఏ ఇతర టానిక్ లేక పోషక ఆహారానికన్నా కూడా ఎక్కువగా విటమిన్స్ ఎ, డి మరియు అత్యావశ్యక మైన బి కాంప్లెక్స్ పదార్థములను ఇస్తుంది ముఖ్యమైన-ఐరన్ మరియు కాల్షియమ్‌ల వంటి ఖనిజములను కూడా సమకూర్చు తుంది. 40 సంవత్సరాలుగా డాక్టర్లు షార్కొ-ఫెర్రాల్‌ను సిఫారసు చేయటంలో ఆశ్చర్యం లేదు. జలుబులు మరియు సూక్ష్మ జీవులద్వారా సాధారణంగా సక్రమించే అస్వస్థతల నుండి కూడా కాపాడుతుంది

1 కె జి. మరియు 450 గ్రాముల జార్‌లలో లభిస్తున్నది.

షార్కొ-ఫెర్రాల్
భారతదేశపు అత్యంత నమ్మక మైన అధికంగా అమ్మడయ్యే మాల్ట్ కలిగిన టానిక్ !

Alembic
అలెంబిక్ కెమికల్ వర్క్స్ కొ. లి.
నాణ్యమైన మందులకు నమ్మకమైన పేరు.

everest/206/ACW TL



'భార్యాబిడ్డలు'లో నాగేశ్వరరావు, జయలలిత.

విహారీయ భూమికలను సత్యనారాయణ, రాజబాబు, లీలారాణి, సుజాత ధరించారు. ఈ చిత్రానికి వి. రామచంద్రరావు దర్శకత్వాన్ని, కన్నప్ప ఛాయను, వాలి కళను, ప్రకాశం కూర్పును చేపట్టారు. వ్యాపారదక్షత, వ్యవహారదక్షత తెలిసిన జి.వి.ఎస్. రాజుకు 'అమ్మ మాట' ఆశించిన ఫలితాన్ని యిచ్చి తీరుతుంది.

శ్రీలక్ష్మీ కళామందిర్ వారి పద్మవ్యూహం

నటన చిత్ర పరిశ్రమలో సంచలనం

సినిమా

రేకెత్తించిన సంస్థ లక్ష్మీ కళా మందిర్. ఈ చిత్ర సంస్థ 'సినిమాకథ' పోటీని నిర్వహించింది. ఈ పోటీలో అనేక మంది పాల్గొన్నారు. కథను చదివి అనేక పేర్లను సూచించారు. అలా సూచించిన వారిలో ఆర్. విజయలక్ష్మి ఒకరు. ఈమె ఆ కథకి 'పద్మవ్యూహం' పేరు సరయినదని సూచించారు. మద్రాసులోని పెరంబూరు వాస్తవ్యురాలయిన విజయలక్ష్మికి వెయ్యినూటపదహార్లు యివ్వడానికి, కథకు వుత్తమ ముగింపు సూచించిన కె. సత్యానందం గారికి వెయ్యినూటపదహార్లు అందచెయ్యడానికి పై సంస్థ నిర్ణయించింది. బహుమతి ప్రదానం ఫిబ్రవరి 20న కాకినాడ స్థానిక పేలస్ థియేటరు ఆవరణలో జిల్లా కలెక్టర్ యల్. మాలకొండయ్య అధ్యక్షతన జరుగుతుంది. ప్రజాభిప్రాయాలతో సమీకరించబడిన సమస్యాత్మక సంచలన సాంఘిక చిత్రమే 'పద్మవ్యూహం.'



'పిల్లా ? పిడుగా'లో హెలెన్ నృత్యం



'శభాష్ వదినా'లో కె. ఆర్. విజయకి హరనాథ్ చెప్పిన మాట వినకూడనిదా?

మేలో ప్రారంభం అక్టోబరులో విడుదల

మే నెల చివరన షూటింగు ప్రారంభించబడి అక్టోబరులో చిత్రాన్ని విడుదల చెయ్యాలని యీ చిత్రం (పద్మవ్యూహం) యొక్క రచయిత, దర్శకుడు తోట రామమోహనరావు సంకల్పించారు. సినిమా రంగంతో రెండు దశాబ్దాల పరిచయం వుండి, పరిస్థితులు అనుకూలించక కొంత

కాలం అజ్ఞాతవాసం గడిపి, గుండెధైర్యంతో తలపెట్టిన యీ ప్రయత్నం తోట రామమోహనరావుకు సముచిత స్థానాన్ని ప్రసాదించగలదని ఆశిద్దాం. నటీనటుల ఎన్నిక ఫిబ్రవరికి పూర్తి అవుతుందట.

పద్మశ్రీ పిక్చర్స్

పద్మశ్రీ పిక్చర్స్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం యొక్క ఇన్‌డోర్ షూటింగు హైదరాబాదు సారథిలో ఫిబ్రవరి 1 నుండి 8 వరకు జరుగుతోంది. ఈ షెడ్యూలులో నాగేశ్వరరావు, రంగారావు, గుమ్మడి. లక్ష్మి పాల్గొంటారు. నాయిక వాణిశ్రీ పాల్గొనె పెట్టు మార్చిలో వేస్తారని నిర్మాత వి. వెంకటేశ్వర్లు చెప్పారు. ఈ చిత్రానికి

ఎవర్‌గ్రీన్ దర్శకుడు పి. పుల్లయ్య తమ శక్తిని, అనుభవాన్ని వినియోగిస్తున్నారట. శ్రీపిలింస్ విడుదల.

మంచివాళ్లకు మంచివాడు

'మోసగాళ్లకు మోసగాడు'గా దర్శన మిచ్చి, ప్రేక్షకులను మెప్పించి, పరిశ్రమలో సంచలనాన్ని రేకెత్తించిన హీరో కృష్ణ త్వరలోనే 'మంచివాళ్లకు మంచివాడు'గా సాక్షాత్కరించ బోతున్నారు. శ్రీ వెంకటేశ్వర ఆర్ట్ పిక్చర్స్ పతాకం కింద పూర్తి రంగుల చిత్రంగా తయారయ్యే యీ చిత్రం యొక్క ఇన్‌డోర్ షూటింగు పూర్తయింది. ఎస్. భావనారాయణ నిర్మించే యీ చిత్రానికి కె. ఎస్. ఆర్. దాస్ దర్శకుడు.

ఉదయపూర్‌లో అవుట్‌డోర్

ఉదయపూర్ లొకేషన్స్‌లో అవుట్‌డోర్ షూటింగు నిమిత్తం శ్రీ వెంకటేశ్వర పిక్చర్స్ యూనిట్ దాదాపు 110 మంది బయల్దేరుతున్నారు. ఫిబ్రవరి 5 నుండి పదిరోజులపాటు సాగే యీ షెడ్యూలుతో షూటింగు దాదాపు పూర్తయిపోతుంది. ఈ చిత్రంలో ప్రకృతి సిద్ధ రమణీయకతతో విలసిల్లే సుందర ప్రదేశాలను (అవుట్‌డోర్) చిత్రీకరిస్తారు.

టైటిల్‌పాత్రను కృష్ణ, అతగాడి జంటగా విజయనిర్మల నటిస్తున్న 'మంచివాళ్లకు మంచివాడు' చిత్రానికి వి. ఎస్. ఆర్. స్వామి ఛాయను, సత్యం సంగీతాన్ని, గోపాలరావు కూర్పును, రామలింగం కళను, వెంకన్నబాబు ప్రొడక్షన్ను నిర్వహిస్తున్నారు. ముఖ్యపాత్రలను నాగేష్, ప్రభాకరరెడ్డి, సత్యనారాయణ, జగ్గారావు, ఆనందమోహన్, సాక్షి రంగారావు, రావుగోపాలరావు, షబ్నమ్, హలం, విజయశ్రీ, యడవల్లి రమ, మాస్టర్ రాము ధరిస్తున్నారు. ఈ చిత్రం 'మోసగాళ్లకు మోసగాడు' వలె భారీఎత్తున నిర్మించబడుతూంది. హీరో కృష్ణ సమర్పించే మరొక సంచలనాత్మక చిత్రమే 'మంచివాళ్లకు మంచివాడు.'

మహమ్మద్ బిన్ తుగ్లక్!

సత్యాన్ని, నీతిని అణగద్రొక్కి, అసత్యం, అవినీతి స్వైరవిహారం చేస్తున్న కలియుగంలో 'మహమ్మద్ బిన్ తుగ్లక్' సరయిన గుణపాఠాన్ని నేర్పగలదని కథాంశాన్ని బట్టి



'కన్నతల్లి'లో ప్రభాకరరెడ్డి, సావిత్రి. 'అసలు సమస్య ఏమిటో?'



'కిలాడీ బుల్లోడు' శోభన్‌బాబు జ్యోతిలక్ష్మికి భయపడటమా!

చెప్పవచ్చు. చలనచిత్ర నిర్మించిన యీ చిత్రంలో క్యారెక్టరు నటుడు నాగభూషణం తుగ్లక్ పాత్రను పోషించారు. పదునైన సంభాషణలు, మధురాతి మధురమైన పాటలు, మనోహరమైన నృత్యాలు యీ చిత్రంలోని ప్రత్యేక ఆకర్షణలు.

ఫిబ్రవరి 11న విడుదల

ప్రముఖ తమిళ హాస్యనటుడు, రచయిత, జర్నలిస్టు అయిన చో రూపొందించిన యీ కథకు దాసరి నారాయణరావు మాటలను పొందుపరిచారు. 'మట్టిలో మాణిక్యం' ఫేమ్ బి. వి. ప్రసాద్ దర్శకత్వంలో సర్వజనరంజకంగా తయారవుతున్న యీ చిత్రానికి ఎస్. హనుమంతరావు సంగీతాన్ని, సంజీవిమోహన్ ఛాయను, కందస్వామి కూర్పును, ఏ. బి. ఎల్. ప్రసాద్ నిర్మాణ నిర్వహణ బాధ్యతను వహిస్తున్నారు. వి. జగన్నా



'రిక్షారాముడు'లో
ఎం. జి. రామచంద్రన్, మంజుల.

హనరావు నిర్మించే ఈ చిత్రం విజయ కంబైన్స్‌ద్వారా ఆంధ్రాలో. బలరాం పిక్చర్స్‌ద్వారా సీడెడ్‌లో, శ్రీ వెంకటేశ్వరా మూవీస్ ద్వారా నైజాంలో విడుదలవుతుంది. ఈ చిత్రంలోని ముఖ్యపాత్రలను కృష్ణంరాజు, నాగయ్య, అల్లురామలింగయ్య, రాజబాబు, రామ్మోహన్, ధూళికొండలరావు, కె. వి. చలం, రమేష్, కోళ్ళసత్యం, రామచంద్రరావు, పి. హెచ్. కృష్ణమూర్తి, బలరాం, రమాప్రభ, సంధ్యారాణి. ఛాయాదేవి, లీలారాణి, సుకుమారి, సచ్చు, జయకుమారి పోషించారు. ఈ చిత్రం ఫిబ్రవరి 11 న విడుదలవుతుంది. సేవధ్యగాయకుడు బాలసుబ్రమణ్యం ఒక దృశ్యంలో కనిపిస్తాడీ చిత్రంలో. నేటి కలుషిత వాతావరణంలో 'తుగ్లక్'లాంటి చిత్రం కనువిప్పు కలుగించవచ్చు.

సంపూర్ణ రామాయణము

బాపు దర్శకత్వంలో విడమర్తి పద్మాక్షి నిర్మిస్తున్న లక్ష్మీ ఎంటర్ ప్రైజెస్‌వారి ఈస్ట్‌మన్ కలర్ చిత్రం 'సంపూర్ణ రామాయణము'లో దృశ్యాలెన్నో రంపచోడవరం అడవిప్రాంతంలో శేళ్ళతో, సెలయేళ్ళతో, పచ్చికబీళ్ళతో సహజమైన వర్ణ దృశ్యాలతో కూడిన రమణీయమైన ప్రకృతిలో చిత్రీకరించారు. మహర్షి వాల్మీకి రామాయణంలో చిత్రించినట్లు ప్రత్యేకంగా ఆశ్రమాల్ని నిర్మించి సహజసుందరమైన ప్రశాంత వాతావరణాన్ని కల్పించటం జరిగింది. శబరి ఆశ్రమం, గుహుడిగూడెం, మారీచ ఆశ్రమం, వేదవతి ఆశ్రమం, పంచవటి పర్ణశాలలను వ్యయప్రయాసలతో నిర్మించి, వేదవతి కథ, మారీచుని వృత్తాంతం, సీత మాయలేడిని కోరటం లక్ష్మణరేఖ, సీతాపహరణం ఘట్టాలను చిత్రీకరించారు. దేవులపల్లి కలం చిలికిన శబరిపాట, కొసరాజు వ్రాసిన గుహుడిపాట, సి. నారాయణరెడ్డి రచించిన శూర్పణఖ పాటలుగూడా మనోహరంగా చిత్రీకరించబడ్డాయి. ఇంతటితో సంపూర్ణ రామాయణం చిత్రనిర్మాణం దాదాపు పూర్తయింది.

ఈ కార్యక్రమంలో శోభన్ బాబు, చంద్రకళ, ఎస్వీ రంగారావు, నాగరాజు, అర్జా జనార్దనరావు, పండరీబాయి, జయకుమారి పాల్గొన్నారు. పీఠుగారి గుమ్మడి, నాగయ్య, చంద్రమోహన్, ధూళిపాళ, మిక్కిలినేని, సత్యనారాయణ, ముక్కామల, మాధవపెద్ది సత్యం, పి. వెంకటేశ్వరరావు, పెమ్మసాని రామకృష్ణ, జగ్గారావు, జమున, కృష్ణకుమారి, హేమలత, జూనియర్ శ్రీరంజని, ఛాయాదేవి, బుష్పేంద్రమణి ఈ చిత్రంలో నటిస్తున్నారు.

ఆరుద్ర, ముళ్ళపూడి వెంకటరమణ రచన చేసిన ఈ చిత్రానికి డా. సి. నారాయణరెడ్డి, దేవులపల్లి, కొసరాజు, ఆరుద్ర, దాశరథి పాటలు వ్రాస్తున్నారు. పద్యాలు గబ్బిట వెంకటరావు రచించారు. కె. వి. మహదేవన్ సంగీతాన్ని సమకూర్చారు. అఖిలభారత స్థాయిలో అవార్డులు పొందిన కె. యస్. ప్రసాద్ కలర్ ఫొటోగ్రఫీని, రవికాంత్ నగాయిచ్ ట్రిక్ ఫొటోగ్రఫీని నిర్వహిస్తున్నారు.

తదితర సాంకేతికవర్గం: కూర్పు: శ్రీ సంజీవి, కళ: ఎ. కె. శేఖర్, అలంకరణ: వాలి, నృత్యాలు: వసుమర్తి, వెంపటి చిన సత్యం, స్టూడియో: ప్రసాద్, ఏ. వి. యం, విక్రమ్. విడుదల లక్ష్మీఫిలింస్.

—శ్రీనివాస్



'రైతుకుటుంబం'లో ప్రేమికులు: కాంచన, నాగేశ్వరరావు

పుస్తకాలు

చైతన్యజ్వాల

ఆంధ్ర సారస్వత సమితి. 27/259 పోర్టు రోడ్డు. మచిలీపట్టణం. వెల: 2—50.

అంతర్జ్వాల

అద్దేపల్లి రామమోహనరావు, ప్రభాకర్ పబ్లికేషన్స్, నందిగామ కృష్ణాజిల్లా, వెల:3—50.

ఇవి రెండు వచన కవితా సంపుటాలు. వీటిలో మొదటిది ఆయా కవుల వచన కవితల సంకలనము. దీనిలో అద్దేపల్లి రామమోహనరావు, కొత్తపల్లి రవిబాబు, ఉమ్మనేని పుల్లయ్య ఆదిగాగల 31 మంది యువకవుల వచన కవితలున్నాయి.

ఈ సంకలనానికి శ్రీ కుందుర్తి ఆంజనేయులు గారు 'ఆధునిక సాహిత్యము—ఈనాటి స్థితి' అన్న శీర్షికతో తలస్పర్శి అయిన ప్రవేశిక రచించారు. 'అరస' మని 'విరస' మని అభ్యుదయ రచయితల సంఘం రెండుగా చీలిపోయాక వెలువడిన గద్యకవితా సంకలనమిది అని శ్రీ కుందుర్తి తమ ప్రవేశికలో పేర్కొన్నారు. కవులు తమ వ్యక్తిత్వం పూర్తిగా విస్మరించి, కేవలము వేర్వేరు రాజకీయ పక్షాలకు పాదదాసులుగా, ప్రతిధ్వనులుగా మారిపోవడం తగనిపని అని ఈయన చేసిన హెచ్చరిక నేటి యువ రచయితలందరు ముఖ్యంగా గుర్తుంచుకోవలసినది.

సంఘంలో అన్యాయాలు, దురాచారాలు, దోపిడీలు మొదలయిన వాటినన్నిటినీ తూర్పారబట్టి తొలగించడమే ఈ సంపుటిలోని అభ్యుదయ రచయితల ధ్యేయం. వీరీలక్ష్యంలో, అంటే దురన్యాయాల ధిక్కారణలో చక్కగా కృతకృత్యులయినారు.

దీనికి ఉదాహరణగా 'ఇజంలో మనిషి' 'దోపిడీదారలు 'విడుదల' 'ఉదయించుసూర్యుడూ ఉదయించు' 'గాడిదలు కావాలి' మొదలయిన వచనకవితలు ఉదహరించవచ్చును.

ఈ సంపుటిలో రచయితలందరిది మార్క్సిస్టు దృక్పథం కాదు. సువిస్తృతమయిన సాంఘికాభ్యుదయమే వీరిలో కొందరి లక్ష్యం. ఇటువంటి రచయితల కృతులన్ని ఒకచోట చేర్చి మంచిసంకలనం రూపొందించిన సంపాదకులు అభినందనీయులు.

ఇక రెండవ సంపుటిలో అద్దేపల్లి రామమోహనరావు గారి 'మనిషి—సమాజం' అన్న ప్రవేశికలో వాక్యాలు కొన్ని పేర్కొనదగినవి.

'పెట్టుబడిదారి విధానాన్ని ద్వేషించే మనిషి అనుక్షణముఇనప్పెట్టె వంక చూచుకునే ఈరోజుల్లో'

'కర్షకకార్మికుల దోపిడీ రూపుమాపుతాననే మనిషి, తన బలంచేత తన డబ్బుచేత, తన పలుకుబడిచేత, పదవికోసం, స్వార్థంకోసం కర్షకకార్మికుల్ని భయపెట్టి దోపిడీచేసి, పిడికిళ్లు బిగించి నిలబడే ఈ రోజుల్లో.'

ఇలాగ సాగిపోతుంది ఈయన వచన కవిత ధోరణి.

ఈ కవి కవితలో సరళత, చక్కని కవితగా రూపొందిన భావావేశము ప్రత్యేకంగా పేర్కొనదగిన గుణాలు.

ఈ సంకలనంలో 'ఇంకా ఎక్కడి గాంధీ' 'ఉగాది దాతిబావు' 'ఎదురుతిరుగు! పోట్లాడు!' 'అంతు చూడు' 'నాకు మనిషికావాలి' మొదలయిన రచనలు ప్రత్యేకించి పేర్కొనదగినవి.

అయితే చైతన్య జ్వాలలోను, అంతర్జ్వాలలోను రచన చాలా చోట్ల మరీసువిస్తృతమై, భావావేశం బాగా పలచబడి కవిత పట్టె వచనంలా సాగిపోయిన ఘట్టాలు చాలా కన్పిస్తున్నాయి.

నిజానికి పద్యకవిత రచన కన్న గద్యకవిత రచన చాలా క్లిష్టమయినది. ఈ గద్యరచనల కవిత పట్టి వచనంలోకి దిగజారిపోకుండా జాగ్రత్త పడడం చాలా అవసరం.

ఈరెండూ ఆధునిక గద్య కవితాభిమానులు తప్పక చదవవలసిన సంపుటాలు.

—శాస్త్రి

శా ర ద

రచయిత్రి: సి. ఆనందారామం, ప్రకాశకులు: యం. శేషాచలం అండ్ కో, వెల: రు. 2—50.

పెళ్లికి ముందుగానే లోక సహజంగా శారద అనే అమ్మాయి రావు అనే ఓ అబ్బాయితో సంబంధం పెట్టుకుంటుంది. తత్ఫలితంగా గర్భవతి అవుతుంది. మనం పెళ్లి చేసుకుందాం. అని రావు సంబరపడినా, ముందు నీ చెల్లెలి పెళ్లి విషయం చూడు. నేను గర్భస్రావం చేసుకుంటాను, అంటుంది శారద. చదువరితోపాటు రావు కూడా యీ ముక్కకు ఆశ్చర్యపోతాడు. ఆనాటి నుంచీ పెళ్ళయి పిల్ల తండ్రి అయినా, ఆతను శారదను అర్థం చేసుకోలేకనే పోతాడు. రచయిత్రిగా స్థిరపడిన శారద తన భర్తను కనీసం ఒక్కసారి కూడా సరిగా అర్థం చేసుకోదు. రావు కూడా అందుకు తీసిపోడు. రావు చెల్లెలు పరిమళ సుద్దఅమాయకురాలు. అన్నా వదినల మనస్తాపానికి తాను కారణం కాకగాడదని గుడ్డి బావను పెళ్లి చేసుకుంటుంది. అప్పటికీ రచయిత్రికి సంతృప్తి లేకపోవడంవల్ల ఆ భర్త చనిపోతాడు. భార్యాభర్తలు విడి, మళ్లీ కలుసుకుంటారు.

కథ చాలా ఎత్తుకు వెళ్లి, ఆ పిమ్మట అవరోహణ చాలా పేలవంగా తయారయ్యింది. రావు మనస్తత్వం గాని, శారద మనస్తత్వంగాని అర్థం చేసుకోడానికి చదువరి తికమకపడే సమయంలో లతీఫ్ కథలోకి ప్రవేశిస్తాడు. అతను జూదరి, తాగుబోతు, వ్యభిచారి. అయినా వున్నతుడు, గంభీరుడు.

భార్యాభర్తల మధ్య చూపించిన మనస్పర్థల సంఘటనలు బలమైనవిగా లేవు. అయినా రావు తన భార్యకు దూరంగా వుంటాడు. ఆమెను చూస్తే అతనిలో ఒక ఇన్స్పిరియారిటీ ఏర్పడిందేమోనని అనుకోవాల్సి వస్తుంది— ఇదీకథ.

—పాలాతుడు

వైజయంతీవిలాసము

సారంగు తమ్మనప్రణీతం. ఎమెస్కో పాకెట్ సైజు 172పుటలు. వెల:సాధారణప్రతి రు.2.50. లైబ్రరీ ఎడిషన్ రు. 4—25. ప్రకాశకులు: యం. శేషాచలం అండ్ కో., మచిలీపట్నం, మదరాసు సికింద్రాబాదు.

ఇది ఎమెస్కో వారు ప్రకటిస్తున్న సంప్రదాయ సాహితిలో 13వ గ్రంథం. ఆంధ్రవాఙ్మయంలో పేరు పడిన ప్రబంధం. వైష్ణవ భక్తుడు పన్నిద్దరాళ్వార్లలో ఒకడు అయిన తొండరడిప్పొడిఆళ్వారు చరిత్ర యిందులోని కథాంశం. ఈయనకే విప్రనారాయణుడు అనే పేరు ప్రసిద్ధంగా ఉన్నది. దేవదేవి అనే వేశ్య బ్రహ్మచారి అయిన ఆ పరభక్తాగ్రేసరుణ్ణి దాసునిగా చేసుకోవడం, అపరాధి అయిన ఆ భక్తుణ్ణి భగవంతుడు రక్షించడం మున్నగునవి ఇందులో రసవంతంగా వర్ణించబడినవి.

దీన్ని యిదివరలో వావిళ్లవారు ప్రకటించారు. ఆ ముద్రితప్రతులను, ప్రాచ్యలిఖిత పుస్తక భాండాగారంలోని అముద్రిత ప్రతులను ఆధారం చేసుకొని గ్రంథం చక్కగా పరిష్కరించబడింది. పాఠ స్వీకరణంలో ఔచిత్యం వివరించబడింది. పరిష్కర్తలు కొన్ని సంప్రదాయిక తమిళపదాలనూ, వాటి అర్థాలనూ విలక్షణ ప్రయోగాలనూ కూడా ఇచ్చారు. అవి ఎంతో ఉపయోగకరమైనవి.

దీనికి శ్రీ స్వామి శివశంకరస్వామివారి అమూల్యమైన 'నివేదిక' మెరుగు పెడుతున్నది. అందులో గ్రంథాన్ని గురించీ, విప్రనారాయణునిగురించీ, కథా చమత్కారాలను గూర్చీ విశేషంగా వివరింపబడి ఉన్నది.

—ఆంగీరస

సా హి ణి

శ్రీమతి కె.ఎం. విసా సంపాదకత్వంలో వెలువడిన సాహిణి (ఆంధ్రుల కాస్మోపాలిటన్) పక్షపత్రిక ప్రారంభ సంచిక మా కార్యాలయం చేరింది. ఎనిమిది పేజీలు గల ఈ సంచిక వెల: 30 పైసలు. వివరములకు, ప్రతులకి మేనేజర్, సాహిణి కార్యాలయం కంబదూరు పోస్టు, అనంతపురం జిల్లాకి రాయాలి.

నవభారత నిర్మాణం ఆంధ్రప్రదేశ్

ఇండియా ఆర్థికాభివృద్ధి కృషికి అమెరికా సహాయం సచిత్ర వివరణ ఈ పుస్తకం. ఇరవై ఏళ్లుగా అమెరికా—భారతదేశాల మధ్య ఆర్థిక సహకారం వివరాలున్నాయి. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి అమెరికా సహాయం ఈ పుస్తకంలో సచిత్రంగా నిరూపించబడింది. అమెరికా సమాచార కార్యాలయం, మద్రాసు వారి ప్రచురణ.

దైవశాపం

నాటిక. రచయిత శ్రీ మద్దినేని రాధాకృష్ణమూర్తి. 48 పేజీలు. వెల: రు. 1—25 పైసల్సు. శ్రీ పద్మశ్రీ పబ్లికేషన్స్, చిలకలూరి పేట. ●

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, 6 & 7, Thambu Chetty Street, Madras-1; and at Andhra Patrika Press, Mallikarjuna Rao Street, Gandhinagar, Vijayawada 3.
Chief Editor: S. Sambhu Prasad.


Brooke Bond Tea
Brooke Bond
A-1 Dust Tea
ఓ కప్పు చిక్కటి టీతో మేలుకోండి A-1 డస్ట్ మరేమిటయి వుంటుంది!
బ్రూక్ బాండ్ A-1 డస్ట్
ప్రతి ప్యాకెట్టుకు
హెచ్చు కప్పుల మంచి టీ

BB 6597

Regd. No. 4479 ANDHRA SACHITRA VARA PATRIKA.